SIMULTANIOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. H. No, 506 FOUNDER DESODHARAKA K, NAGESWARA RAO సంపుటం 54, సంచిక 131

విజయవాడ, మంగళవారం 12-9-1967 THE ANDHRA PATRIKA MORNING ** 6 పుటలు: 12 పైసలు

త్రిముఖ మాసపత్రిక
భారతి
చదవండి

అందరూ ప్రశంసిస్తున్నారు!
నారసింహలేహ్యం — ఇది మేహమునకే కాక బలహీనతనుండి కలుగునట్టి దుష్ఫలితములను నివారించి, నాడీ పుష్టిని కలిగించును. డబ్బి 4.50
అదర్శము గర్భవాయువు, తలనొప్పికను, పరిణామ కాలతిరోగములకు సాటిగా కలిగించును డబ్బి 1.75 — రోజా పుష్పలేహ్యం
గంధకరసాయనం — సత్తువనిచ్చి తరుణవయసు నిలుపుటకు మరియు మరణిస్తుంటే కుటుంబాలకు కుటుంబాలు పోగొట్టుకుంటున్నట్లు కనబడుచుండు మలేరియా జ్వరమునకు డబ్బి 3.50
అన్నిటికి పోస్టేజి అదనము — పట్టణాలలో ఉచితము. పరిశుభ్రతా చిట్కాలు ఉచితముగా ఇవ్వబడును.
వి.శి.వి. అండుకో ఆయుర్వేద సమాజం
పెరిదేపి :: నెల్లూరుజిల్లా.

సిక్కిం సరిహద్దున భారత సైన్యంపై చైనా సైనికుల శతఘ్ని కాల్పులు

నాథులా వద్ద సోమవారం ఉదయం సంఘటన: భారత్ ఎదురు జవాబు

కాల్పులు ఇంకా కొనసాగుతున్న సూచన: భారత సైనికులలో కొందరికి గాయాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11:

నాథులా వద్ద సిక్కిం సరిహద్దును కాపలా కాస్తున్న భారతీయ సైనికులపై నేటి తెల్లవారుఝామున చైనా సైనికులు రైఫిల్స్, మరతుపాకులతో కాల్పులు జరిపారు. ఆ తర్వాతి మోర్టారులు, శతఘ్నులు కూడా ఉపయోగించారని యిక్కడికి అధికార పూర్వకమైన వార్తలు అందాయి.

భారతీయ సైనికులు తిరిగి కాల్పులు జరిపారు. కాల్పులలో భారతీయ సైనికపిల్లాడిలో కొందరికి గాయాలు తగిలాయి. వివరాలు తెలియరావలసి వున్నది.

గతివారంలో చైనా సైనికులు మూడు సార్లు సిక్కింభూభాగంలోకి చొచ్చుకువచ్చారు.

పొగమంచు దట్టంగా అల్లుకు పోయి గత్యంతరంలేక కాల్పులు నిలవలసి వచ్చినప్పుడుతప్ప, మిగతా సమయంలో చైనీయులు ఆగిఆగి కాల్పులు జరుపుతూనే వున్నారని' యిక్కడకు అందిన వార్తలు తెలియజేస్తున్నాయి.

చైనీయులు బుటీవల కాలంలో నాథులా వద్ద సిక్కిం భూభాగంలోకి అక్రమంగా ప్రవేశించటం మొదలైన కవ్వింపు చర్యలు పెరుగుతున్నారు. సెప్టెంబరు 7వ తేదీన 60 మంది చైనా సైనికులు సరిహద్దులను దాటి రావడం, దాని ఫలితంగా సంఘర్షణ జరగడం చదువరులకు విదితమే.

సెప్టెంబరు 9, 10 తేదీలలో కొందరు చైనీయులు నాథుల మీదుగా తిరిగి సిక్కింలోకి అక్రమంగా ప్రవేశించటం భారతీయ సైనికులు పెద్దరికపై కొద్ది నిముషాల తర్వాత వెనక్కివెళ్ళి పోవడం జరిగాయి.

నేడు మధ్యాహ్నం ఒంటిగంటవరకు కూడా నాథులవద్ద భారత దళాలపై చైనీస్ కాల్పులు జరుగుతూనే వున్నవని ఇక్కడకు అందిన తాజా వార్తలవల్ల తెలుస్తున్నది. మామూలు స్వల్పమాత్రపు సరిహద్దు సంఘర్షణ కంటే పెద్దగా దాడికి వాంచిస్తున్నారా? లేదా? అన్నవిషయంలో చైనీయుల ఉద్దేశం ఏమిటో ఈ సమయంలో రక్షణమంత్రిత్వశాఖ సరిగా అంచనా వేయగల స్థితిలో లేకపోయినప్పటికీ, 1962 తర్వాత చైనీయులు శతఘ్నులతో కాల్పులు జరపడం ఇదే ప్రథమ పర్యాయమని అభిజ్ఞవర్గాలవారు భావిస్తున్నారు.

సరిహద్దులో కాల్పుల తీవ్రతను బట్టి, ఈ కీలక ప్రాంతంలో చైనీస్ సంచలనాన్ని బట్టి, ఈవారం రాత్రి కాని, రేపు కాని చైనీయుల ఉద్దేశం ఏమిటో స్పష్టంగా తెలియగలదని ఈ వర్గాల వారన్నారు.

నేటిమధ్యాహ్నంవరకు చైనీయులు టిబెట్, సిక్కిం సరిహద్దులో తమ వైపున పున్నారని న్యూఢిల్లీకి అందిన వార్తలవల్ల తెలుస్తున్నది. అయినప్పటికీ అధికార వర్గాలవారు పరిస్థితిని జాగ్రత్తగా గమనిస్తున్నారు.

సాధారణంగా ఇటువంటి సంఘటనలను గురించి త్వరితంగా ప్రసారం చేసే పెకింగ్ రేడియో ఇంతవరకు నాథుల వద్ద జరిగిన కాల్పులను గురించి వారు ప్రస్తావించలేదు.

ఈ కాల్పులలో కొద్దిమంది భారతీయులు గాయపడినట్టు తెలుస్తున్నది కాని వాస్తవమైన సంఖ్య ఇంకా తెలియలేదు.

కలకత్తా, సెప్టెంబరు 11: పాకిస్తాన్ సైన్యాలు దూరంలో ఉన్న టకియా పార్కు రైల్వే కాబిన్ వద్ద నేడు ఉదయం కోపోద్రిక్తులైన ప్రయాణికుల గుంపుపై రైల్వే భద్రతా దళం జరిపిన కాల్పుల ఫలితంగా ఆరుగురు వ్యక్తులు గాయపడ్డారు.

సవానాలో పోలీసుకాల్పులు

ఒకరి మృతి: ముగ్గురికి గాయాలు

జైపూర్, సెప్టెంబరు 11: బార్మర్ జిల్లా జలోర్ తహసీల్‌లో సవానా పోలీసు స్టేషన్‌పై నిన్న రాళ్లు రువ్వుతున్న జన సమూహం మీద పోలీసులు కాల్పులు జరుపగా ఒక వ్యక్తి మరణించాడు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు.

గాయపడిన ముగ్గురిని జోద్పూర్ ఆస్పత్రిలో చేర్చారు.

ఈ 9వ తేదీ రాత్రి గస్తీ తిరుగుతున్న ఒక కానిస్టేబుల్ ప్రశ్నించడానికి ఒక దాదిని పోలీసు స్టేషన్‌కు తీసుకువెళ్లి, ఆ తరువాత వదిలివెట్టాడని, ఈ సంగతి తెలిసి జనం ఆగ్రహంతో వూరేగింపునా పోలీసు స్టేషన్‌కు వెళ్లి, దానిపై రాళ్లు రువ్వారని అధికార రీత్యా అందిన వార్తలు తెల్పుతున్నాయి.

డిసెంబర్‌లో రిపబ్లిక్ ఫోర్జ్ సంస్థ చేయి ఉత్పత్తి ప్రారంభం

శాసనసభలో ముఖ్యమంత్రి ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాదు, సెప్టెంబరు 11:

రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీ ఈ ఏడాది నవంబర్ - డిసెంబర్‌లో ఉత్పత్తి ప్రారంభించవచ్చునని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి నేడు శాసనసభలో ప్రకటించారు.

శ్రీయుతులు వై. వెంకటరావు, భద్రి విశాల్‌పిట్టీ, కె. బుచ్చిరాయుడు, బి. రత్నసభాపతి, అహ్మద్ హుస్సేన్ ప్రభృతుల ప్రశ్నకు సమాధానంగా ఆయనపై విధంగా తెలియజేశారు.

ప్రభుత్వం రిపబ్లిక్ ఫోర్జ్ సంస్థను స్వాధీనం చేసుకొని ప్రభుత్వ రంగం సంస్థగా నిర్వహిస్తుందా? అని, అలా అయిన పక్షంలో దీని నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం ఋణాల రూపంలో ఏమైనా అర్థికసహాయం అందజేయగలదని తెలిపిందా? అని అయితే ఆ మొత్తం ఎంత? అని రాష్ట్ర ప్రభుత్వం బాకాలు లేక హామీల రూపంలో ఈ సంస్థలో పెట్టిన పెట్టుబడి మొత్తం ఎంతఅని శ్రీ వై. వెంకటరావు ప్రభృతులు ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి తమ వ్రాత మూలక సమాధానంలో ఇలా తెలియజేశారు:

"రిపబ్లిక్ ఫోర్జ్ సంస్థ ప్రత్యేక ఉక్కు, పవర్లోయ్ ఫోర్జ్ ఉత్పత్తికి హైదరాబాద్‌లో ఆర్డర్లు పొందిన సంస్థ. హైదరాబాద్‌లో ఫోర్జ్ కర్మాగారానికి 1.69 కోట్ల రూపాయల ఎక్విప్‌మెంటు విలువతగ్గ యంత్రాలు ముందు దశ యంత్రాల పట్టుయికి ఈ సంస్థ పారిస్‌లోని రివాల్ట్ ఇంజినీరింగ్ సంస్థలో ఒప్పందం కుదుర్చుకున్నది. ఈ యంత్ర పరికరాలు పంపబడిన ఆరునెలలనుంచి 20 అర్థ సంవత్సర వాయిదాలలో ఈ యంత్రాల విలువ తిరిగి చెల్లించవలసివున్నది. ఈ ఒప్పందం 1962 మార్చి 31 వ తేదీన కుదిరింది. ఒప్పందం షరతుల ప్రకారం యంత్రాల విలువ ఆరు, వాయిదాలలో చెల్లించే విషయంలో ఒప్పందం 10వ సూత్రం ప్రకారం ఆంధ్ర ప్రదేశ్ పారిశ్రామిక సంస్థ రిపబ్లిక్ ఫోర్జ్ సంస్థ తరఫున రివాల్ట్ ఇంజినీరింగ్ కంపెనికి లోబడి ఇవ్వవలసివున్నది.

———:o:———

ఇండోర్, సెప్టెంబరు 10: మధ్యప్రదేశ్ విధాన సభలోనివారి ఇద్దరు కాంగ్రెసు సభ్యులు శ్రీ విజయ్‌సింగ్, శ్రీ బిరాలాల్ సంయుక్త నాయక్ దళంలో చేరినట్టు నిన్న రాత్రి ఇక్కడ ముఖ్యమంత్రి గోవింద నారాయణ్ సింగ్ ప్రకటించారు.

జంట నగరాల్లో సభలపై నిషేధం

అసెంబ్లీ చర్చించాలని వాగిరెడ్డి తీర్మానం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 11—అసెంబ్లీ సమావేశకాలంలో జంటనగరాలలో వూరేగింపులను, బహిరంగ సభలను నిషేధిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను చర్చించేందుకు వీలుగా సభా కార్యక్రమాన్ని వాయిదా వేయాలని అలివాద కమ్యూనిస్టు నాయకులు శ్రీ టి. నాగిరెడ్డి నేడు శాసన సభపతిని కోరారు.

భూమిశిస్తు బిల్లును చర్చించడానికి ఈ సమావేశాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేశారని, ఈ బిల్లుకు వ్యతిరేకంగా ప్రజలు ప్రదర్శన జరపదలిచారని, అందువల్ల ఇప్పుడు తమ తీర్మానాని ప్రాధాన్యత ఇవ్వాలని శ్రీ నాగిరెడ్డి కోరారు.

సభా కార్యక్రమాన్ని వాయిదా వేసే విషయాన్ని పరిశీలించేందుకు తమకు కొంత వ్యవధి కావాలని సభాపతి శ్రీ బి. వి. మద్దా రెడ్డి చెప్పారు.

———:o:———

21 వరకు అసెంబ్లీ సమావేశం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 11—నేటి సాయంత్రం ప్రారంభమైన రాష్ట్ర శాసన సభ ప్రత్యేక సమావేశం ఈ నెల 21 వ తేదీ వరకు జరుగుతుంది. దీనిలో ఒకరోజును అనధికార కార్యక్రమాలకు కేటాయించారు.

భూమిశిస్తు బిల్లును పరిశీలించడానికి రెండురోజులు కేటాయించారు. ప్రత్యేక సభా కార్యక్రమాన్ని వాయిదా వేయాలని అలివాద కమ్యూనిస్టు నాయకులు శ్రీ టి. నాగిరెడ్డి నేడు శాసన సభపతిని కోరారు.

భూమిశిస్తు బిల్లును చర్చించడానికి ఈ సమావేశాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేశారని, ఈ బిల్లుకు వ్యతిరేకంగా ప్రజలు ప్రదర్శన జరపదలిచారని, అందువల్ల ఇప్పుడు తమ తీర్మానాని ప్రాధాన్యత ఇవ్వాలని శ్రీ నాగిరెడ్డి కోరారు.

సభా కార్యక్రమాన్ని వాయిదా వేసే విషయాన్ని పరిశీలించేందుకు తమకు కొంత వ్యవధి కావాలని సభాపతి శ్రీ బి. వి. మద్దా రెడ్డి చెప్పారు.

———:o:———

తెలంగాణా ప్రాంతంలో భూమి శిస్తు అదనపు భారం తగ్గింపు

అదనపు భూమిశిస్తు బిల్లుపై పరిశీలక సంఘం నివేదిక

అసెంబ్లీలో వి. బి. రాజుచే సమర్పణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 11:

రాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీ వి. బి. రాజు నేడు శాసన సభలో ప్రశ్నోత్తరాల సమయం అంతరం, అదనపు భూమిశిస్తు బిల్లుపై పరిశీలక సంఘం నివేదికను ప్రవేశపెట్టారు.

బిల్లులో జరిగిన మార్పులలో చెప్పుకోదగిన వాటిలో తెలంగాణాలో శిస్తు రేట్ల పెంపుదలను 35 శాతం నుంచి 30 శాతానికి తగ్గించడం ఒకటి. ముఖ్యమైన మరొక మార్పు ఏమిటంటే, భూముల వర్గీకరణ, నీటిపారుదల మార్గం, నీటిపారుదల చాలినంతగా లేకపోవడం, తదితర కారణాల పరితంగా ఇట్టాదాన్యకుగాని, సత్యాదాన్ల బ్రదాన నకిగాని కమ్మం కలిగితే, వారికి శిస్తు మినహాయింపుమగాని, తగ్గింపుకు గాని యిచ్చే అధికారాన్ని ప్రభుత్వం చేపట్టడం.

వర్గ కాల్వల పంటి క్రమబద్ధం కాని ఎకరాల నుంచి నీటిని పొంచి భూములకు సంబంధించిన 15వ అధికరణాన్ని, నీటి పారుదల కొరకు ప్రభుత్వం డబ్బు భర్తుపెట్టని యితర భూములకు కూడా వర్తింప చేయడం జరిగింది.

మెట్ట భూముల శిస్తు విషయంలో పది రూపాయల వరకు యిచ్చిన మినహాయింపు ఎలాంటి మార్పు జరగలేదు.

పరిశీలక సంఘం నివేదిక మొత్తం 129 పుటలు ఉన్నది. ఇందులో 68 పుటలు తెలంగాణా కాంగ్రెసు సభ్యులు శ్రీయుతులు జి. చొల్లారావు, ఎస్. పి. నర్సారెడ్డి, ప్రజా పక్ష నాయకుడు శ్రీ బి. లక్ష్మన్న, శ్రీ బి. రత్న సభాపతి, వై. వెంకటరావు, అతివాద కమ్యూనిస్టు పక్షం నాయకుడు శ్రీ నాగిరెడ్డి, మితవాద కమ్యూనిస్టు పక్షం నాయకుడు శ్రీ సి. రాజేశ్వరరావుల అభ్యంతరాలకు సంబంధించిన

ప్రాథమిక భూమిశిస్తును పూర్తిగా రద్దు చేయాలని శ్రీ లచ్చన్న, ఆరుగు పార్టీకి చెందిన మిగతా సభ్యులు కోరగా, అర్థికంగా లాభసాటి కాని భూములకు మినహాయింపు లివ్వాలని, పదిరూపాయలలోపుని 1962కి ముందు పది రూపాయలు, అంతకు తక్కువ శిస్తు చెల్లించే వారికి కూడా వర్తింప చేయాలని శ్రీయుతులు నాగిరెడ్డి, సి. రాజేశ్వరరావు కోరారు. అర్థికంగా వెనుకబడిన ప్రాంతాలకు మినహాయింపు లివ్వాలని కూడా వారు కోరారు.

ఈ బిల్లు ప్రభావం పదుల తెలంగాణా, రాయలసీమలలో, చెరువుల కింద సాగయే భూములకు యిలోధిక మినహాయింపులివ్వాలని ప్రతిపక్ష సభ్యులందరూ కోరారు.

తెలంగాణా ప్రాంతంలో శిస్తు పెంపుదల 35 శాతం నుంచి 30 శాతానికి తగ్గించాలని పరిశీలక సంఘం సూచించింది.

కొన్ని మాగాణి భూములకు సెట్టు భూములుగా ప్రకటించి వాటిపై చెల్లించే పన్నును మినహాయిస్తూ తగ్గించడానికి సంబంధించిన నాలుగవ అధికరణ విషయంలో పరిశీలక

మిగతా 2 వ పేజీలో

ప్రభుత్వంపై అవిశ్వాసతీర్మానం నేడో, రేపో ప్రతిపాదన

శ్రీ లచ్చన్న ప్రకటన: కాంగ్రెస్‌లోని అసమ్మతి వర్గాన్ని కూడగట్టుకునేందుకు కృషి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 11:

ప్రతిపక్షాలు ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్ని రేపుగాని, ఎల్లుండిగాని శాసనసభకు అందజేయగలరని ప్రతిపక్ష నాయకుడు శ్రీ గొతు లచ్చన్న నేడు ప్రతిపక్ష నాయకుల సమావేశం అనంతరం తెలియజేశారు.

కాంగ్రెసులోని అసమ్మతి వర్గీయుల విశ్వాస రాహిత్య తీర్మానంలో ప్రతిపక్షాలను బలపరచడానికి సిద్ధంగా వున్నవారు కాంగ్రెసునుంచి బయటికి వచ్చి, విశ్వాస రాహిత్య తీర్మానంపై తమను బలపరచాలని అసమ్మతి వర్గం వారిపై ఒత్తిడి తెస్తున్నారు.

విశ్వాస రాహిత్య తీర్మానంపై ప్రతిపక్షంలో మేము చేరలేకపోయినా, అదనపు భూమిశిస్తు బిల్లు గూర్చి కాంగ్రెసు సభ్యులు శ్రీ జె. చొల్లారావు, శ్రీ పి. నరసారెడ్డి యిచ్చిన భిన్నాభిప్రాయంతో తాము పరిపూర్ణంగా ఏకీభవిస్తున్నామని, ఈ బిల్లు విషయమై తాము ఏ వైఖరి అనుసరించేదీ రేపు బెల్లుండులో తెల్పుకోగలమని అసమ్మతివర్గం నాయకుడు శ్రీ జె. వెంగళరావు తెలియజేశారు.

ప్రతిపక్ష నాయకులు ఒకరు తమ బలం గట్టిగా 75 ఉన్నదని, ఇంకా 70 మంది తమతో చేరితేనేగాని అవిశ్వాస తీర్మానం నెగ్గడం కష్టమని చెప్పారు. అసమ్మతివర్గం వారు 45 నుంచి 50 వరకు ఉంటారని తమ అంచనా అని అయితే వారు ఈ అవిశ్వాస తీర్మానంపై తమతో కలిసి వస్తారనే దీమా ఇంకా తమకు చిక్కలేదనీ వారన్నారు.

అవిశ్వాస తీర్మానం నెగ్గదని, దానిని ఎదుర్కొనడానికి ప్రభుత్వ పక్షం సిద్ధంగా ఉన్నదని ప్రభుత్వ పక్ష నాయకులు ఒకరు తెలియజేశారు.

అసమ్మతివర్గంవారి బలం ఎంతో తెలిసే అవకాశం ఒక్కసారి వస్తేగాని పూనికలేని సభ్యులు కొందరు ప్రతిపక్షంలోనికి రారనీ, ప్రతిపక్షాల విషయం అసమ్మతివర్గం వారిపై ఆధారపడి ఉన్నదనీ ప్రతిపక్ష నాయకులు ఒకరు చెప్పారు.

———:o:———

మద్రాసు, సెప్టెంబర్ 11—శివసేన గురించి పార్లమెంటులో ఒక్కమాట అయినా వ్యతిరేకంగా మాట్లాడితే, తీవ్ర పరిణామాలను ఎదుర్కొనవలసి వస్తుందని అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్, "జవాసేవ" అనే సంతకంతో అరడజనుకు పైగా లేఖలు అందినట్టు తెలుస్తోంది.

ప్రశాంతంగా 'అస్సాంబంద్'

కొండజిల్లాలు పాటించని స్థితి

షిల్లాంగ్, సెప్టెంబరు 11: వామపక్షాలు సూచించిన "అస్సాంబంద్" కార్యక్రమం అస్సాం లోయజిల్లాలలో మాత్రమే నేడు జరిగింది.

రాష్ట్రంలోని కొండ జిల్లాలవారు ఈ బంద్‌లో పాల్గొన్న సూచనలు కనిపించలేదు. అఖిలపక్ష గిరిజన నాయకుల మహాసభ "బంద్"పిలుపు ఇవ్వక పోవడమే ఇందుకు కారణం.

రాష్ట్రరాజధాని షిల్లాంగ్‌లో ప్రజాజీవితం మామూలు ప్రకారం కొనసాగింది. ప్రభుత్వ కార్యాలయాలు, వ్యాపార సంస్థలు విద్యా సంస్థలు, బజార్లు, సినిమాహాళ్లు మామూలు ప్రకారం పని చేశాయి.

మైదాన ప్రాంతంలోని ఏడు జిల్లాలలోనూ బంద్ ప్రశాంతంగా కొనసాగుతున్నట్లు వార్తలు అందాయి.

ధరలపెరుగుదలకు నిరసనగా వామపక్షాలు ఈ "బంద్"పిలుపును ఇచ్చాయి.

ప్రాంతీయ భాషలో ఉన్నత విద్యా బోధనకు ప్రభుత్వ కృతనిశ్చయం

నిర్ణీత గడువులోగా దీనిని సాధించాలని విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షుల సభలో ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11:

విశ్వవిద్యాలయాల స్థాయిలో బోధనాభాషగా ప్రాంతీయ భాషలను ప్రవేశపెట్టాలన్న ప్రభుత్వ దృఢసంకల్పాన్ని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ, కేంద్ర విద్యామంత్రి డాక్టర్ త్రిగుణసేన్‌లు నేడు విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షుల సమావేశంలో చేసిన ప్రసంగాలలో నొక్కి చెప్పారు.

అయితే విశ్వవిద్యాలయ స్థాయిలో బోధనాభాషగా ప్రాంతీయభాషలను ప్రవేశపెట్టడానికి కాలపరిమితి తప్పని సరిగా వుండాలని ప్రధాని స్పష్టంచేశారు.

ప్రమాద భరితంగా వున్న భాషా సమస్యలను స్వేచ్ఛగా, నిర్మొగమాటంగా పరిశీలించి, నిర్మాణాత్మకమైన, ఆచరణ సాధ్యమైన పరిష్కారాన్ని సాధించడంలో తోడ్పడవలసిందిగా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడు దేశంలోని విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులకు విజ్ఞప్తి చేశారు.

విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షుల అయిదవ మహాసభకు శ్రీమతిగాంధి ప్రారంభోత్సవం చేస్తూ, ప్రభుత్వ విధానాలవల్ల వివక్షత ఏర్పడగలదనిగానీ, లేదా జీవితం మరింత దుర్భరం కాగలదనిగాని లేదా తమకుపున్న అవకాశాలు హరించిపోగలవనిగాని దేశంలో ఏ ఒక్కరూ భయపడవలసిన అవసరం లేదన్నారు.

తమ ప్రయోజనాలు ఏవో ఒకవిధంగా దెబ్బతినగలమన్న భయం దేశంలో ఏ ప్రాంతం వారికి కూడా పుండరాదన్నారు.

భాషా సమస్యపై కేంద్ర మంత్రివర్గం నుంచి శ్రీ వాన్లా రాసినవాదనలు దృష్ట్యా ప్రధాని ఈ సభలో ఏదో ఒక ప్రకటన చేయగలరని అందరూ ఆసుకొన్నారు.

అయితే ఉన్నత విద్యాదశలో బోధనాభాష సమస్యపై ప్రభుత్వ విధానాన్ని గురించి ప్రధాని స్పష్టంగా వివరించలేదు.

అలాచెప్పేబాధ్యతను విద్యామంత్రి డాక్టర్ త్రిగుణసేన్‌కు ఆమె వదలి వేశారు.

ఎలాంటి పరిష్కారమైనా, అట్టి ఇబ్బందులను తొలగించే ఉద్దేశంతో మంచి కాలిక దృష్టితో చేయరాదని, ఏదో కొద్ది మంది ఐక్యతమాగక, మొత్తం దేశంలో ఉన్న అందరి ఐక్యతను పటిష్టంచేయడానికి తోడ్పడే విధంగా దీర్ఘకాలిక దృష్టితో సాధించాలని ఆమె సూచించారు.

అన్ని అంశాలను దృష్టిలో పెట్టుకు త్రిభాషా సూత్రాన్ని రూపొందించడం జరిగిందని, మన అవసరాలకు సరిపడే ప్రత్యామ్నాయమార్గం యింకో టిపుండగలదని తాము భావించడం లేదని ఆమె చెప్పారు.

మన మందరం అవసరమని తమకోసమే కాదు, వాంఛనీయమైనదిఅయిన కార్యక్రమాన్ని ఎలా జరుపజరపాలన్నదే మీముందున్న సమస్య అని ఆమె తెలిపారు. ఒక అడుగు లేకుండా ముందుకు సాగేదోరణి నిర్లక్ష్యం అంటే కాలపరిమితి నిర్ణయమెన్నుకోవడం కూడా అవసరమని ఆమె అన్నారు.

మూడు రోజులపాటు జరిగే ఉపన్యాసాలతో 70 విశ్వ విద్యాలయాల ఉపాధ్యక్షులు పాల్గొంటున్నారు. బోధనా భాష సమస్య విశ్వవిద్యాలయాల ప్రమాణాలను మెరుగుపరిచి సమస్య మొదలైనవాటిని గురించి ఈ సమావేశం చర్చిస్తుంది.

ఇంగ్లీషు భాషను గురించి ప్రస్తావిస్తూ ప్రధాన మంత్రి యిలా అన్నారు: "మనలో కూడా లోపంవుంది. ఒక ప్రత్యేక భావంలో మనం విద్యాభ్యాసం చేశాం. అది అద్భుతమైన దోపాదకారి అనుటలో సందేహంలేదు. ఇంగ్లీషు భాష ప్రాముఖ్యాన్ని త్రోసిపుచ్చలేము. కాని అదేసమయంలో అవతలి పక్షాన్ని గురించి కూడా మనం ఆలోచించాలి. సామాన్య ప్రజానీకానికి, ఈ అనుసంధానం వాస్తవికమైనదికాదు.

భాషాసమస్య రాజకీయ సమస్యకాకుండా నిరోధించ వలసిన అవసరంవున్నదని ఆమె చెప్పారు. విద్యకు సంబంధించిన వివిధ సమస్యల గురించి, ముఖ్యంగా భాషా సమస్య గురించి,

(మిగతా 6 వ పేజీలో)

రాష్ట్రపతి ఎన్నికపై పిటీషన్

సెప్టెంబరు 29 న విచారణకు సుప్రీంకోర్టు నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11—రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ ఎన్నికను సవాలుచేస్తూ పార్లమెంటు సభ్యుడు శ్రీ బాబూరావు పటేల్ దాఖలుచేసిన పిటీషన్‌ను సెప్టెంబర్ 29 వ తేదీన విచారణ జరుపుటకు సుప్రీంకోర్టు నేడు నిర్ణయించింది.

ఇతర ప్రతివాదులకు కూడా నోటీసులు ఇవ్వవలసిందిగా కోర్టు పిటీషనరుకి ఉత్తర్వు చేసింది.

రాష్ట్రపతి ఎన్నికలలో రిటర్నింగ్ ఆఫీసరు వోట్లను తప్పుగా లెక్కించారని పెట్టుకున్న మరొక దరఖాస్తును కోర్టు త్రోసిపుచ్చింది.

తప్పు లెక్క ఫలితంగా ఎన్నిక ఫలితంలో చెప్పుకోదగిన తేడా వుందని ఆరోపణ జరుగ లేదు కాబట్టి ఆ దరఖాస్తును పరిశీలించటం జరగదని కోర్టువారు ప్రకటించారు.

డాక్టర్ హుస్సేన్ భారతీయ పౌరుడు కారని పిటీషనరు చేసిన ఆరోపణను ఖండించటానికి రాష్ట్రపతి ఒక అఫిడవిట్ దాఖలు చేశారు.

———:o:———

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11—ఉన్నత విద్యా దశలో బోధనా భాష సమస్యపై ప్రభుత్వానికి, మేధావులకు మధ్య చర్చలు జరగాలని ఇద్దరు ప్రముఖ విద్యావేత్తలు నిన్న సూచించారు.

వారు ప్రధానాధ్యాపకులు డాక్టర్ రావాడ సత్యనారాయణ, విశ్వవిద్యాలయ ఎకనామిక్స్ ప్రధానాచార్యుడు డాక్టర్ గౌరవమధు, హైదరాబాదు సాయం కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ సి. వి. రాజగోపాల్, ఇంజనీరింగ్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ అబిడ్ ఆలీ ఉన్నారు.

ఈ సంఘం తమ నివేదికను ఈ వారం లోపలకు పూర్తి చేస్తుందనీ, అప్పటికి ఉపాధ్యక్షుడు డాక్టర్ డి. ఎస్. రెడ్డి ఢిల్లీనుంచి తిరిగి వస్తారనీ డాక్టర్ సత్యనారాయణ ఆంధ్రపత్రిక ప్రతినిధితో చెప్పారు.

కేంద్ర ప్రభుత్వ సిబ్బంది కరువుభత్యం పెంపు

ప్రభుత్వంచే అధికార ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11:

రాజేంద్ర గడ్కర్ సంఘం సిఫార్సు చేసిన విధంగా కేంద్ర ప్రభుత్వోద్యోగులకు పెంచిన కరువు భత్యాన్ని చెల్లించాలన్న తన నిర్ణయాన్ని కేంద్రం నేడు ప్రకటించింది.

ఈ పెంపుదల వల్ల 1967 ఫిబ్రవరి 1 నుంచి ఆగస్టు 31 వరకు చెల్లించవలసిన బకాయిలు 1968 మార్చి 31 వరకు ప్రావిడెంటు ఫండులో జమకడతారు.

1967 సెప్టెంబర్ 1 నుంచి సవరించిన రేట్లు ప్రకారం కరవు భత్యం చెల్లిస్తారు. వెనుక 110 రూపాయలు లోపు జీతం కలవారికి ప్రస్తుత కరువుభత్యం 47 రూపాయలు కాగా మరి 12 రూపాయలు పెంచారు. 400 నుంచి 449 వరకు జీతం కలవారికి ప్రస్తుత కరువుభత్యం 120 కాగా జూన్ 1 నుంచి మరి 20 రూపాయలు పెంచారు.

ప్రభుత్వానికి—ఉద్యోగులకార్యాచరణసంఘానికి మధ్య జరిగిన ఒప్పందాన్ని పురస్కరించుకొని ఈ ప్రకటన జరిగింది.

సైఫాబాద్ సైన్స్ కాలేజీలో పట్టభద్రత

హైదరాబాద్, సెప్టెంబర్ 11—సైఫాబాద్ సైన్స్ కళాశాలను నేడు తిరిగి తెరచిన అనంతరం ఈ కళాశాల ఆవరణలో మరల ఉద్రేక పరిస్థితి ఏర్పడింది. నేటి ఉదయం ఈ కళాశాల విద్యార్థులు నినాదాలు చేస్తూ కాలేజి గేట్‌వద్ద ప్రదర్శనలు జరిపారు. అందువల్ల కొద్ది సేపటి అనంతరం నేటికి కళాశాలను మూసివేశారు.

తిరిగి విద్యార్థుల పిల్లు ప్రిన్సిపాల్, కొంతమంది ఉపాధ్యాయులు ప్రవర్తనకు నిరసనగా ఈ కళాశాలలో వారంరోజుల క్రితం సమ్మెదోళన ప్రారంభమైంది.

కళాశాల సంఘటనలపై సమగ్ర విచారణ జరపడానికి ఉస్మానియా విశ్వవిద్యాలయ సిండికేట్ సభ్యులు సభ్యులతో ఒక సంఘాన్ని ఏర్పాటు చేసింది. ఈ సంఘంలో పిటిస్ శాఖ ప్రధానాధ్యాపకులు డాక్టర్ రావాడ సత్యనారాయణ, విశ్వవిద్యాలయ ఎకనామిక్స్ ప్రధానాచార్యుడు డాక్టర్ గౌరవమధు, హైదరాబాదు సాయం కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ సి. వి. రాజగోపాల్, ఇంజనీరింగ్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ అబిడ్ ఆలీ ఉన్నారు.

ఇంటికొక గ్రంథాలయము
మా ఆంగ్ల భాషా పాఠశాల
ఇంటిలోనుండియే...
ఆంగ్లభాషా ప్రావీణ్యమునుండి వ్యాకరణ పద్ధతులతో ఒక్క సంవత్సరములో
సేర్వవచ్చు
పూర్తి వివరములకు వెంటనే 10 పైసల తపాలాబిళ్లతో వ్రాయండి
THE ENGLISH EDUCATIONAL INSTITUTE
29, KRISHNAN KOVIL STREET, MADRAS-1.
ఆంగ్ల విద్యానిలయము
29, కృష్ణన్ కోవిల్ వీధి, మదరాసు-1.
SAIYAM

డా॥ జి. రాజారావు కళాసేవ

వర్ధంతి సభలో పలువురి ప్రశంస

విజయవాడ, సెప్టెంబర్ 8—తన జీవితంలో వైద్యము నాటక కళ కేవలం దేశం కోసం, ప్రజలకోసమే అని నిరూపించిన వ్యక్తి డాక్టర్ గరికిపాటి రాజారావు అని ఈ రోజు సాయంత్రం ఇక్కడ శ్రీ వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో జరిగిన శ్రీ రాజారావు చతుర్థ వర్ధంతి సభలో పలువురు తమ శ్రద్ధాంజలి సమర్పించారు. శ్రీ శ్రీనివాస చక్రవర్తి అధ్యక్షత వహించిన ఈ సభకు పలువురు నటులు, నాటక కళాభిమానులు విచ్చేసి శ్రీ రాజారావు చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించారు. ఆంధ్రఆర్టు థియేటర్సు లధ్వర్యాన జరిగిన ఈ సభలో కార్యదర్శి శ్రీ ధర్మాచారి స్వాగతం పలికారు.

శ్రీయుతులు సుంకర సత్యనారాయణ లేంబాల గోపాలకృష్ణ, ఎం. వి. గోపాలకృష్ణ, మైలేయ, ఇంటూరి నారాయణరావు ప్రసంగిస్తూ డాక్టర్ రాజారావు నాటక రంగంలో కొన్ని సిద్ధాంతాలు సాధించటంకోసం కృషిచేసి కొంత విజయం సాధించారు కాని, సినీ రంగంలో కూడా ఆ విజయం సాధించ దానికి కృషిచేసి విఫలుడైనారని వివరించారు.

అనంతరం శ్రీ ఎన్. ఆర్. నంది రచించిన 'పుణ్యస్త్రీల' నాటిక రసవంతంగా ప్రదర్శింపబడింది. శ్రీ ధర్మాచారి వందన సమర్పణ చేశారు.

వెల్లూరు, సెప్టెంబరు 10: ప్రాంతీయ దురభిమానాన్ని, సంకుచితధోరణిని అరికట్టనిపక్షంలో దేశస్వాతంత్ర్యం ప్రమాదస్థితిలో పడిపోగలదని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నాడార్ మొన్న ఇక్కడ జరిగిన విద్యార్థుల సభలో ప్రసంగిస్తూ హెచ్చరించారు.

ఏజెంట్లు కావలెను

35% కమిషన్‌పై ప్రఖ్యాత "స్టెర్లింగ్" ఆల్ పరల్డ్ పోర్టబుల్ ట్రాన్‌సిస్టర్లు విక్రయించుటకు ఏజెంట్లు కావలెను. షరతులకు స్టాంపిల్ ట్రాన్సిస్టర్‌కు వ్రాయండి:—
Sterling Television Co ; post Box 1009. APM) Delhi—6.

రు. 20 నెలవారీ చెల్లింపుపై
"ఎస్కో" పోర్టబుల్ ట్రాన్‌సిస్టర్‌పొందండి. ఆల్‌పరల్డ్, 3బ్యాండ్, 8 ట్రాన్సిస్టర్లు గలది. 3 వింధ్ల పూర్తి. వెడి మీ ఆర్డరు పంపండి. Manager, P. Box 1749 (M.5) Delhi-6.

బాయిదాల చెల్లింపు పద్ధతిమీద ట్రాన్ సిస్టర్లు

రు. 250 విలువగల "(బిస్టల్" 3 బ్యాండ్ ఆల్‌పరల్డ్ ట్రాన్‌సిస్టర్‌సు నెలకు రు. 25 చెల్లించి, కొను పద్ధతిపై పొందండి. వెడి మీ ఆర్డరును మాకు పంపండి. Britain Agencies (DAP) Post BOX No. 1232, DELHI-6.

ఉచితం ఉచితం ఉచితం
తెల్లమచ్చలు
మా అమోఘసిద్ధమైన అద్భుతౌషధం "దాగాశ్రీ" తలికిగా తెల్లమచ్చలను పోగొట్టుము. దాని శక్తిని ఒక వారంలోపునే చూపును. చర్మం స్వాభావిక రూపం పొందును. రోగిష్టితనమూర్తిగా తెలపండి. ప్రచారముకొరకు పై పూత మందు సీసా ఒకటి ఉచితంగా 1000 మందికి పంపెదము. ఒక దరా ప్రయత్నించండి. వ్రాయండి.
Manager.
RAM PHARMACY - 6
P. O. Katrisarai (Gaya)

ఆంధ్రాయూనివర్శిటీ హాస్టల్స్ ఆర్ట్స్, కామర్స్, లా, వా ర్తెరు పెండరు నోటీసు

తేది 1—10—1967 నుండి 30—9—1968 వరకు ఈక్రింద తెలిపిన బిటములు సరఫరా చేయుటకు కంట్రాక్టర్లనుండి సీలుపేసిన టెండర్లు కోరబడుచున్నవి. టెండరు ఫారములు, టెండరు షెడ్యూళ్లు రు.2/—లు చెల్లించి అన్ని పని రోజులలోనూ హాస్టళ్లు కార్యాలయమునుండి పొందవచ్చును. స్పెసిఫికేషను వివరములు టెండరు ఫారముతోపాటు యివ్వబడును. టెండర్లు ఈ కార్యాలయమునకు 20—9—67 తేదీన సా.4—00 గంటలకు లోగా చేరవలయును.

రు. 200—00 లను వాల్తేరులోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో జమచేసి బదిలీలో చలానాను టెండరు ఫారమునకు జతపర్చవలెను. బట్టకు బిటమునకు వేరు వేరు టెండర్లు దాఖలు చేయవలెను.

బిటములు

1. వంట చెరకు
2. పాలు (Supervision & Non Supervision)
3. వెయ్యి (పట్టి రేటు)
4. విస్తళ్లు
5. పప్పులు, మిర్చి, చింతపండు, ఉప్పు ఎండు ఆనియన్ వగైరా.
6. ఎ) మాంసము (ఎముకలతో కూడినది, ఎముకలు లేనిది)
   బి) చికెన్ (డ్రెస్డ్)
   సి) చేపలు (ఏ జరం, రొయ్యి)
7. కూరగాయలు
8. ఇంగ్లీషు కూరగాయలు.

(సం. బి. ఎస్ మూర్తి,

రాష్ట్ర ఖాదీబోర్డులో తీవ్ర ఆర్థిక సంక్షోభం

రు. 60 లక్షల వస్త్రాల నిల్వ: సంస్థ అధ్యక్షుడు భాట్టంవెల్లడి: రు. 10 లక్షల బుణానికి విజ్ఞప్తి

విజయవాడ, సెప్టెంబరు 11:

రాష్ట్రంలోని ఖాదీబోర్డు నేడు ఆర్థికంగా తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నదని, ప్రభుత్వం కనుక వెంటనే కనీసం పదిలక్షల రూపాయల ఋణసహాయాన్ని అందజేయకపోయినట్లయితే పరిస్థితి మరీ అధ్వాన్నం కాగలదని ఆంధ్రప్రదేశ్ ఖాదీ గ్రామోద్యోగసంస్థ అధ్యక్షుడు శ్రీ భాట్టం శ్రీరామమూర్తి నేడక్కడ ప్రకటించారు.

శ్రీ శ్రీరామమూర్తి ప్రభుత్వ అతిథి గృహంలో జరిగిన పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ యిలా అన్నారు: "కాంగ్రెస్ మహాసభ విజయవాడలో జరిగినప్పుడు ఖద్దరు గురించి, రాట్నాల గురించి గాంధిజీ ముందటిసారిగా తెలుసుకొన్నారని అంటారు. అప్పుడే యిక్కడ ఒక నిర్ణయాన్ని తీసుకొని కోటి రూపాయలు వసూలు చేసి రాట్నాలను దేశమంతా పంచాలనుకొన్నారు.

"గాంధిజీ కాలంలో కోటిన్నర రూపాయం ఖద్దరు ఉత్పత్తి అయ్యేది. ఈ నాడు అది 22 కోట్ల రూపాయల మేరకు పెరిగింది. కాని కొనుగోలు దామాషా ప్రకారం లేకపోవడంతో దేశంలో 6 కోట్ల రూపాయలవిలువ గల్గిన ఖద్దరు వస్త్రాలు నిల్వ ఉండిపోయాయి.

భారత ప్రభుత్వం యిచ్చే లర్జిన్ సహాయం ఖాదీకమిషన్ ద్వారా నేతగాండ్రు మొదలైన వారికి అందుతోంది. ఇప్పుడు అమ్మకపోయాన్ని ఉత్పత్తికి, వ్యాపారానికి ముడిపెట్టడంతో కొనుగోళ్లు లేక నిల్వలు పెరిగి పోతున్నాయి. దానికి సహాయం కూడా అందడంలేదు.

"ఈ సమస్య పరిష్కారం కావాలంటే ప్రభుత్వ సహాయం తప్పనిసరిగా ఉండాలి. ప్రభుత్వం లను శాఖల ద్వారా ఆ శాఖలలో పని చేసే వారికి వస్త్రాలను కొనుగోలు చేయాలి. ఆంధ్ర ప్రభుత్వం ఈ విషయంలో ఒక జీ.వో.ను జారీ చేసింది. నిజమే కాని అది సరిగా అమలు కావడంలేదు. దానిని నిక్కచ్చిగా అమలు చేసినట్లయితే నిజమైన సహాయం చేసినట్లవుతుంది.

"ఖాదీ పని తగ్గిపోతే ఘనత ఖాదీ సంస్థలో 20 వేల మందికి ఉపాధి ఉండదు. ఇదివరలో 50 వేల మంది ఖాదీ ఉత్పత్తి కార్యక్రమంలో పనిచేసేవారు: ఇప్పుడు వారి సంఖ్య అయిదు వేలకు తగ్గి పోయింది. ప్రభుత్వం సహాయం చేయకపోతే పని జరగడం సున్నా. ఉదాహరణకు చక్కెర ఫ్యాక్టరీలను తీసుకోండి. ప్రభుత్వం వాటికి ఎంతో సహాయం చేస్తోంది. జనరీలు యిస్తోంది. ప్రయివేట్ వ్యక్తులు, బ్యాంకులు సహాయం పడుతున్నారు. ప్రయివేట్‌గా నడిపేస్తున్న పెట్టుబడిదారులకి సహాయపడుతున్నప్పుడు ప్రజలకు సంబంధించిన ఈ ఖాదీ పరిశ్రమకు ప్రభుత్వం ఎందుకు సహాయపడకూడదు ? అని నేను అడుగుతున్నాను.

"ఖాదీ పరిశ్రమను అనేది ప్రయివేట్ రంగం పరిశ్రమకాదు. ఇది ప్రభుత్వ రంగంలోనిది. దీనికే ప్రభుత్వం సహాయం చేయకపోతే ప్రభుత్వరంగానికి సహాయం చేస్తాం అనే మాట్రాన్ని విస్మరించినట్లవుతుంది. మిగులు నూలును కేంద్ర ప్రభుత్వం విధిగా కొని మిల్లు నూలులో కలిపి నేయించి తగ అవసరాలకు ఉపయోగించుకోవాలని అఖిలభారత ఖాది గ్రామోద్యోగ మహాసభ సిఫారసుచేసింది. ఇలాచేయడంవల్ల నిల్వలు తగ్గిపోయి నేతగాండ్రకు నిరంతరం పని ఉంటుంది.

రు. 60 లక్షల వస్త్రాల నిల్వ

"రాష్ట్రంలో ఈ నాడు 60 లక్షల రూపాయం విలువ కల్గిన ఖద్దరు నూలు, వస్త్రాలు నిల్వ ఏడిపున్నాయి. ఉత్పత్తిని ఒకే మోస్తరుగా నిర్వహించడానికి అవసరమైన సామర్థ్య సంస్థక లేదు. ప్రభుత్వం ముందుకు వచ్చి పది లక్షల రూపాయలను ఋణంగానైనా యిస్తేగాని లాభంలేదు. కార్మికులకు ఉపాధి ఉండదు. మా దగ్గర 60 లక్షల రూపాయల వస్త్రాలు ఉన్నాయి. వాటినయినా తనఖా పెట్టుకుని 30 లక్షల రూపాయలు అప్పును యివ్వవచ్చును.

"అంతేకాదు. 15 లక్షల రూపాయల

(మిగతా 4 వ పేజీలో)

అసెంబ్లీ సమావేశం కాకపోతే ఆందోళన

శోషిత దళ నాయకుడు మండల్ హెచ్చరిక

పాట్నా, సెప్టెంబర్ 10 బీహారు శాసనసభను గవర్నర్ త్వరలో సమావేశ పర్చకపోతే ఆందోళనను నిర్వహించగలమని కాంగ్రెస్—శోషిత్‌దల్ మిశ్రమ పక్షం నాయకుడు శ్రీ బి. పి. మండల్ నేడు యిచ్చట ప్రకటించారు.

బీహారు శాసనసభలో తమకు మెజారిటీ పోయినట్లు ముఖ్యమంత్రి శ్రీ సిన్హా ప్రకటన వలన విదితమవుతున్నదని యు. ఎస్. బి. విలేకరితో ప్రసంగిస్తూ శ్రీ మండల్ అన్నారు.

శాసన సభను సమావేశ పర్చటంలో ఆలస్యం జరుగుతుండటంచేత తమ అనుచరులలో అసహనం కలుగుతున్నదని అయన అన్నారు. తాము మళ్ళు గవర్నర్‌కు ఒక టెలిగ్రాం పంపామనీ, అయితే ఇంతవరకు సమా[illegible] లేదనీ [illegible] అన్నారు.

పరిశీలక సంఘం నివేదిక

(1 వ పేజీ తరువాయి)

సంఘం ఈ క్రింది నిర్ణయం చేసింది: "బాపులు, వర్రేకాల్వ, నడ్డినోల్, వాగు వాలకేసం, సోనివిల, ఉప్పులపాడ్ బొండ, దొరువు, కోలు మొదలైన వాటి ద్వారా నీరు పొందే భూములుగా తిప్పు రెక్కర్లో నమోదయిన ప్రతి మాగాణి భూమిని, మెట్ట భూమిగా పరిగణించి, పట్టాదారు చెప్పుకో దలచినది చెప్పుకొనేందుకు అవకాశమిచ్చి, అదే వర్గానికి చెంది సరిహద్దుల్లో ఉన్న మెట్ట భూమి తిప్పును దృష్టిలో ఉంచుకుని, ఒక ఫసలీకి చెల్లించవలసిన తిప్పును తగ్గించి నిర్ణయించాలి.

అనుమతి నివేదిక

బిల్లుపై సెలెక్టు కమిటీ సమర్పించిన నివేదికకు కాంగ్రెసు శాసనసభ్యులు శ్రీ జె. చొక్కారావు, శ్రీ పి. నరసారెడ్డి తమ అభిప్రాయాలను వేరుగా జత చేశారు. నీటి పారుదల సౌకర్యాన్ని బట్టి పల్లపు భూముల పై వేసే తిప్పు వ్యవస్థీకరించబడాలనీ, అనంతపురం సర్కిలు పరిధిలో చేసినప్రకారం భూమి వర్గీకరణ పద్ధతి సెటిల్‌మెంటు పద్ధతి లేదు కనుక దీనిని వారు తమ అభిప్రాయ నివేదికలో పేర్కొన్నారు.

డెల్టా ప్రాంతంలో నీటి పారుదల భూములలో 20 శాతం చెరువుల కింద వున్నాయి. మిగిలినవి కాలువల కింద వున్నాయి. తెలంగాణాలోని మొత్తం నీటి పారుదల భూములలో 80 శాతం చెరువులు, బావుల్లు, లిఫ్టు నీటి వసతులు కింద వున్నాయి. నీటి లో వర్షాలనుబట్టి నీటి పారుదల సౌకర్యం ఆధారపడి ఉంటుంది. ఇటువంటి వాటికి ప్రత్యేకమైన మినహాయింపులు యివ్వవలసివస్తున్నది. ఆల్మాగేలాలు లేదా నీటి పారుదల భూములలో 75 శాతం చెరువుల క్రిందనూ, బావుల క్రిందనూ గలదు. ఇటువంటి భూములలో 5 నెలల పాటు కూడా నీటి పారుదలవుండదు కాబట్టి యీ రకం భూములకు తిప్పులో 25 శాతం అయినా మినహాయింపు వుండాలి.

నడ్డినాల, యాతం, గుడా, అప్పర్వేట్, బొండా, పొలేకాల్వా కింద గల నీటి పారుదల భూములను మొత్తం మెట్ట ప్రాంతాలుగా ప్రకటించి నీటి రేటును నిర్ధారించాలని వారు అభిప్రాయం వెలిబుచ్చారు.

ఈ అభిప్రాయం నివేదికలో పి. డి. ఎ. సభ్యుడు శ్రీ జిన్నదుల్లారెడ్డి క్రింది విధంగా తెలియజేశారు: మెట్ట భూములను ప్రభుత్వం, ఎస్టేట్‌మెంటునుండి మినహాయించటం ఒక విధానంగా ప్రభుత్వం అనుకోవాలి. రైతు స్వయంగా విద్యుచ్ఛక్తి యంత్రాల ద్వారా బావులనుండి నీరు తోడి వ్యవసాయం చేస్తే అటువంటి చోట్లలో కూడా మినహాయింపులు యివ్వాలి. ప్రభుత్వం నిర్మించిన పరులనుండి నీరు సరఫరా అయ్యే భూములకు వాటి ఆదాయాన్ని బట్టి తిప్పు హెచ్చింపును అమలు చేయాలి. అనివార్యంగా నీటి వసతుల క్రింద వున్న భూములను మెట్ట భూములుగా గుర్తించాలన్న సూచనకు సెలెక్టు కమిటీలో ప్రభుత్వం అంగీకరించిందుకు అయిన హర్షం వెలిబుచ్చారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ లచ్చన్న, ఉప నాయకుడు శ్రీ రత్న సభాపతి సంయుక్తంగా సమర్పించిన అనుమతి పత్రంలో భూమి తిప్పును పూర్తిగా రద్దుచేయాలని కోరారు. రాజ్యాంగంలోని ఏడవ విభాగంలో రెండవ జాబితాలోని 45 వ సూత్రాన్ని పాటించకుండా భూమిశిస్తు విధించే అధికారం ప్రభుత్వానికి గలదా అని వారు అభిప్రాయపడ్డారు. భూమిశిస్తు విధింపు వసూలు చేసే అధికారం శాసనసభ ద్వారా ప్రభుత్వానికి సంక్రమించినప్పటికీ, అటు అధికారం పొందే ముందు ప్రభుత్వం భూమి సర్వే జరిపి రేటు నిర్ణయించాలని వారు పేర్కొన్నారు.

రాయలసీమలోని నాలుగు జిల్లాలనూ ఒక ప్రత్యేక ప్రాంతంగా గుర్తించి భూమిశిస్తు విధించాలని వారు అభిప్రాయం వెలిబుచ్చారు.

ప్రస్తుతం బిల్లును ఉపసంహరించి శిస్తు విధింపు విషయమై సమగ్ర సంస్థాణం జరిపి కొత్త జిల్లా రూపొందించే ప్రయత్నం చేయాలని వారు అన్నారు.

సంగీత్.

రా. 8.30 శాస్త్రీయసంగీత9.00 ఫుజల్ 10.00 జనగణమన.

విజయవాడ

(357.1 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 7.15 హైదరాబాదు వార్తలు 7.30 పాపాలై 8.15 ఎమ్. సుబ్బరాయుడు 8.45 చిత్రగానం 9.15 పద్యాలు 10.00 గాత్రం 10.30 మధురగీతం

మ. 12.30 పాటశాలకు 1.00 స్త్రీలకు 1.30 వాద్యగోష్ఠి 1.45 చిత్రగానం.

సా. 5.45 విదుషి సెలయేరు 6.15 చిత్రగానం 6.45 పద్యాలు 7.00 నాటిక 8.30 గాత్రం 9.30 జానపదగేయాలు 9.45 వాద్యసంగీతం 10.30 చిత్రగానం 11.00 గాత్రం 12.00 జనగణమన.

'కేరళ బంద్'లో దౌర్జన్యకాండ: పోలీస్ కాల్పులలో ఒకనిమృతి

బంద్ అనుకూల ప్రతికూల వర్గాల మధ్య రాష్ట్రంలో పెక్కుచోట్ల సంఘర్షణలు

తిరువేంద్రం, సెప్టెంబరు 11:

కేరళలో ఈ కేళ రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన 'బంద్' దౌర్జన్య సంఘటనలకు దారితీయగా, పోలీసులు కాల్పులు జరపడంతో ఒకరు మరణించడం, మరొకరు గాయపడటం సంభవించింది.

కేరళకు తగినంత ప్రమాణంలో కేంద్ర ప్రభుత్వం బియ్యం సరఫరా చేయకపోతున్నందుకు నిరసనగా, ప్రస్తుతం అధికారంలో ఉన్న సమైక్య సంఘటన తాలూకు సమన్వయ సంఘం ఇచ్చిన పిలుపునందించి నేడు "కేరళ బంద్" కార్యక్రమం అమలులోకి వచ్చింది.

కాసర్‌గోడ్ కాల్పులు: ఒకని మృతి

బంద్ సందర్భంగా కాసర్‌గోడ్‌లో సంఘటనకు పాల్పడ్డ రెండు వర్గాలవారిని చెదరగొట్టడానికి పోలీసులు కాల్పులు జరపగా ఒక వ్యక్తి మరణించడం, మరొకవ్యక్తి గాయపడటం సంభవించింది.

జనసమూహం పోలీసులపై దాడిచేయడానికి పాల్పడి, పోలీసులపైన రాళ్ళదాడి, కాల్పులు జరిగినట్లు వార్తలు అందాయి. ఈ సంఘటన సంభవించిన దరిమిలా కాసర్‌గోడ్‌లో 144వ సెక్షన్ అమలు చేయబడింది.

బంద్‌కు బలపరుస్తున్నవారు, వ్యతిరేకిస్తున్నవారు సంఘర్షణకు తలపడటంలో గొడవ ప్రారంభమైందని ఉన్నతపోలీసు అధికారి ఒకరు సి. టి. ఐ. విలేకరికి ట్రంక్ టెలిఫోన్‌లో తెలియ జేశారు.

పోలీసులు హడావుడిగా అక్కడకు వెళ్ళి ప్రశాంతంగా ఉరికి పోవలసిందని జనాన్ని కోరారని, వారు అందుకు నిరాకరించగా పోలీసులు లాఠీఛార్జి చేసి, పెక్కుసార్లు బాష్పవాయువు ప్రయోగించారనీ అయిన వివరించారు.

అప్పటికి జనం చెదరిపోక, దుర్జన్యానికి పాల్పడి పోలీసులపై రాళ్ళను రువ్వారనీ, పలువురు పోలీసు అధికారులు, మితవాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎల్.బిఎ, సమైక్య సంఘటన ప్రముఖ కార్యకర్తలలో ఒకరైన శ్రీ కె. ఎస్. భాస్కరన్ రాళ్ల దెబ్బలు తగిలి గాయపడ్డారనీ కూడా అయిన తెల్పారు.

రాజధానిలో నిషేధాజ్ఞలు

వెంటనే ఉపసంహరించాలని ప్రతిపక్షాల విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 11: నగరంలో పోలీసులు విధించిన నిషేధపు ఉత్తర్వులు తక్షణమే ఉపసంహరించుకోవాలని ప్రతిపక్ష పార్టీలన్నీ డేడిక్కడగట్టగా కోరినవి.

శాసనసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న అధ్యక్షతన క్రింది స్వతంత్ర పార్టీ, లతివాద, మితవాద కమ్యూనిస్టు పార్టీలు జనసంఘం, ప్రజాసోషలిస్టు పార్టీ, సంయుక్త సోషలిస్టుపార్టీ, రిపబ్లికన్ పార్టీల ప్రతినిధులు, శ్రీయుతులు వావిలాల గోపాల కృష్ణయ్య, శ్రీ వి. పి. రాఘవాచారి, వందే మాతరం రామచంద్రరావు కొత్త తెలంగాణా స్టేట్‌కర్ల పార్టీలో సమావేశం అయారు.

జంట నగరాల్లో సభలు, పూర్వరంగపు లపై అసెంబ్లీ సమావేశ కాలంలో నిషేధం విధించటం ద్వారా, ప్రభుత్వం, ప్రజాభిప్రాయం గట్టిగా వ్యక్తం కావటానికి వీలు లేకుండా నిరోధిస్తున్నది అని సమావేశం ఒక తీర్మానంలో విమర్శించింది.

"ఈ విధంగా నిరోధించటం ప్రజాస్వామ్యం పేరిట పోలీసు రాజ్యాన్ని ఏర్పాటు చేయటమే అవుతుంది.

సభలు జరిపి 15వ తేదీన ప్రదర్శనలు జరపాలని ప్రతిపక్ష పార్టీలు ప్రకటించిన అనంతరం, ఈ విధంగా నిషేధం విధించటం మరీ జగుప్సాకరంగా ఉన్నదనివిమర్శించారు.

శ్రీనగర్, సెప్టెంబరు 11: జమ్మూకాశ్మీర్‌లోని ప్రముఖ కాంగ్రెస్ నాయకులలో ఒకరైన శ్రీ త్రిలోచన్‌దాస్, జమ్మూకాశ్మీర్ ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి పదవికి రాజీనామా యివ్వడం జరిగినట్లు నిర్ధారణగా తెలియ వచ్చింది.

కోర్టు వ్యవహారాలకు ప్రాంతీయ భాషలు

రాష్ట్రాలు నిర్ణయించుకుంటే కేంద్రం చేయూత సహాయం : కేంద్ర మంత్రి ప్రకటన

ఎర్నాకులం, సెప్టెంబరు 10 : కేంద్ర ప్రభుత్వ శాసనాలన్నింటిని, హిందీలో సహా అన్ని ప్రాంతీయభాషలలోకి అనువదించే కార్యక్రమంలో కేంద్ర న్యాయ మంత్రిత్వశాఖ నిమగ్నమై వున్నదని న్యాయశాఖ మంత్రి శ్రీ వసంతపల్లి గోవిందమీనన్ నిన్న ఇక్కడ తెలియజేశారు.

ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా, తమ రాష్ట్రంలో కోర్టు వ్యవహారాలకు ప్రాంతీయ భాషనే వినియోగించాలని నిర్ణయించుకుంటే అందుకు కేంద్రం తగు విధంగా సహాయపడగలదని, అయితే కోర్టు వ్యవహారాలు ఏ భాష వినియోగించుకోవాలో నిర్ణయించుకోవలసింది ఆయా రాష్ట్రాలేనని ఆయన చెప్పారు.

బీహారు, మధ్యప్రదేశ్‌వంటి రాష్ట్రాలలో హైకోర్టుల స్థాయి వరకు హిందీ భాషే వినియోగించ బడుతున్నదని శ్రీ మీనన్ పేర్కొన్నారు.

తమ తమ రాష్ట్రాలలో కోర్టు భాషగా ప్రాంతీయ భాషే వుండాలని ఇటీవల ఢిల్లీలో జరిగిన న్యాయశాఖామంత్రుల సమావేశంలో పాల్గొన్న మంత్రులందరూ ఏకగ్రీవంగా అభిప్రాయపడినారని ఆయన తెలిపారు.

అయితే సుప్రీం కోర్టులో పుండరీకుడు సంధానభాష విషయంలోనే భిన్నాభిప్రాయాలు వెల్లడైనవని, కొంతమంది ఇంగ్లీషుకొనసాగాలని కోరితే మరికొందరు హిందీ వినియోగించాలని చెప్పారని కేంద్రమంత్రి పేర్కొన్నారు.

చాలాకాలం వరకు హిందీ, ఇంగ్లీషులు రెండూ సంధాన భాషలుగా కొనసాగాలని రాష్ట్రపతి గత రంగా అభిప్రాయపడుతున్నారని, సంధాన భాషకు సంబంధించినంతవరకైతే ఒక విధమైన ద్విభాషా విధానాన్ని అనుసరించవలసి, ఇంగ్లీషు నుంచి హిందీకి మార్పు జరిగేవరకు ఎవరికి వారు పిడివాదాలు చేయడం సముచితం కాదని ఆయన చెప్పారు.

మాస్కో, సెప్టెంబరు 9 : కనిస్టాంటిన్ రాజనా అవమాన పరచినందుకు జైలులో ఉంచబడిన మిఖేల్ థియోడో రాకిస్ ప్రాణాలను కాపాడవలసిందిగా గ్రీకు సోవియెట్ ప్రభుత్వం కోరింది.

దేశంలోని మీటర్ గేజి రైలుమార్గాలు

దశలవారీగా బ్రాడ్‌గేజిగా మార్పు: పూనాచాళ్ళపల్లడి

గుల్బర్గా, సెప్టెంబరు 10: దేశమంతటా ఉన్న మీటర్‌గేజిరైలు మార్గాలను దశలవారీగా బ్రాడ్‌గేజిలోకి మార్చడానికి ప్రభుత్వం చర్యలు తైకొంటున్నదని, ఈ పథకానికి దాదాపు పదహారువందలకోట్ల రూపాయలు అవసరమైనందున దానిని ఒకేసారి చేపట్టడం సాధ్యం కాదని రైల్వేమంత్రి శ్రీ పూనాచాళ్ళ మొన్న యిక్కడ చెప్పారు.

గుల్బర్గా ధాన్యాలు, విత్తనాల పర్తకుల సంఘం మొన్న ఇక్కడ ఏర్పాటు చేసిన యీ వర్తకుల సమావేశంలో ప్రసంగిస్తూ, అన్ని రాష్ట్రాలలోను అభివృద్ధి చెందుతున్న రోడ్డు రవాణా వ్యవస్థవల్ల రైల్వేలు గట్టి పోటీకి గురి అవుతున్నందున, రైల్వేల వాణిజ్య విభాగాన్ని పటిష్టం చేయడం జరుగుతున్నదని ఆయన అన్నారు.

ప్రయాణికులువల్లకన్నా, [illegible] వల్ల రైల్వేలకు అధిక ఆదాయం వస్తుందని, అభివృద్ధి చెందుతున్న రోడ్డురవాణా వ్యవస్థవల్ల రైల్వేల ఆదాయం దెబ్బతినే అవకాశం కలదని ఆయన పేర్కొన్నారు.

సంగరకేరి—బెంగళూరు, సెప్టెంబర్ 7 [illegible] సర్వేపని పూర్తవుతోంది. [illegible] రిపోర్టు ప్రాతిపదికగా ఈ [illegible] గేజిగా మార్చే విషయం [illegible] జరుగు తున్నదని ఆయన [illegible] హైదరాబాద్‌నుంచి మైసూర్ తదితర ప్రాంతాల మధ్య ప్రయాణప్రయత్నాలను తొలగించడానికి ఈ మార్గాన్ని బ్రాడ్‌గేజి చెయ్యడం అవసరమని, తాము భావిస్తున్నామన్నారు.

---:o:---

ప్రణాళికల అమలులో సహకార సంస్థల ప్రాధాన్యం

ఉప రాష్ట్రపతి వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబర్ 10

"రాజ్యాంగంలో సాంఘిక ఫలితాల సాధనలో కొన్ని ప్రాథమిక హక్కులున్నాయి. అయితే స్వాతంత్ర్యం సిద్ధించిన 20 సంవత్సరాల తరువాత కూడా యీ సమస్యనుగురించి పరిశీలన జరుగలేదు" అని నేటి సాయంత్రం ఆంధ్రప్రదేశ్ సహకార సంస్థలు చేసిన సన్మానానికి సమాధానం చెబుతూ ఉపరాష్ట్రపతి శ్రీ గిరి అన్నారు.

భారతదేశంలో ప్రణాళికలు ఆయా ప్రదేశంగా అమలు జరుగుతుంటే సహకార సంస్థల మనుగడ శాశ్వతం కావాలని శ్రీ గిరి తమ ప్రసంగంలో అన్నారు. ప్రణాళికలు సహకార సంస్థలు కలిసి మెలిసి పయనించాలి. ప్రణాళికలను స్థూలంగా ప్రణాళిక సంఘమే నిర్ణయించి వాటిని అమలు చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలకు ఖచ్చితంగా వదిలివేయాలి. వీటిలో కేంద్రం జోక్యం చేసుకోనరాదు. ఇటీవల జరిగిన ప్రణాళిక సంఘం పునర్వ్యవస్థీకరణ ఫలితంగా సహకార సంఘాలకు ప్రాధాన్యత లభించగలదని శ్రీ గిరి ఆశాభావం వ్యక్తం చేశారు.

దివి సీమ బ్రహ్మత్తర సహకార వ్యవసాయ పథకానికి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేయటం గురించి ఉపరాష్ట్రపతి ప్రస్తావించి సహకార సమిష్టి వ్యవసాయ పథకం ఒక్కటే గ్రామీణ వ్యవస్థకు బలం చేకూర్చగలదని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ సహకార సంఘం తరఫున సంస్థ అధ్యక్షుడు శ్రీ జి. చంద్రశేఖరం ఉపరాష్ట్రపతికి సన్మాన పత్రం సమర్పించారు.

కార్మిక సహకార సంఘాల సమాఖ్య ఉపాధ్యక్షుడు శ్రీ జి. వెంకటస్వామి (ఎం. పి.) రాష్ట్ర సహకార బ్యాంకు అధ్యక్షుడు శ్రీ సత్యనారాయణరాజు సహకార మార్కెటింగ్ సంఘం అధ్యక్షుడు శ్రీ నరసారెడ్డి, చేనేత కార్మికుల సంఘం అధ్యక్షుడు శ్రీ శ్రీరాములు సహకార పంచదార సిబ్బందికి చెందిన శ్రీ రమణ, తెలంగాణ భూమిహక్కుల బ్యాంకు మేనేజింగ్ డైరెక్టరు శ్రీ దత్తాత్రేయులు ప్రసంగించారు.

శ్రీ జి. హెచ్. సి. శర్మ వందన సమర్పణ చేశారు.

---:o:---

భారత్ పప్పుల మధ్య వాణిజ్యం

మాస్కో, సెప్టెంబరు 9 : విజయవాడలో ఒకటైన భారత్ 1966లో సోవియట్ యూనియన్ వాణిజ్య ఒప్పందం ప్రకారమైనది. ఉభయదేశాల మధ్య వాణిజ్యస్థాయి 285 కోట్ల రూపాయలకు పెరుగుతుందని సోవియెట్ విదేశీ వాణిజ్య వ్యవహారాల మంత్రిత్వశాఖ సంచికలో తెలియజేయబడింది. సోవియట్ దేశాలలో తూర్పు జర్మనీలో గరిష్ట వాణిజ్య అధికంగా ఉన్నది.

బడ్జెట్ లోటు భర్తీకి కష్టగష్టి

రైతులపై పన్నులు: శ్రీరంగా విమర్శ

మదనపల్లి, సెప్టెంబర్ 10—స్వాతంత్ర్య పోరాటంనుండి బ్రిటిష్ పరిపాలనలో రైతాంగముపై పెట్టబడ్డ శిస్తులను తొలగించాలని పోరాడుతూనే వున్నామని, ఆంధ్ర ప్రభుత్వం వేసిన అదనపు శిస్తులు అన్యాయమని రాజ్యాంగబద్ధమైన న్యాయ స్థానము హైకోర్టులు, సుప్రీంకోర్టులు తీర్పు చెప్పినా వినలేనిపరిస్థితులలో పాలుగారాష్ట్రాలు తిప్పేస్తున్న సమయంలో రైతాంగముపై కక్షకూనిని తమ లోటు బడ్జెటులను పూడ్చుకోడానికి వేస్తున్న ఎన్నులను ప్రతిఘటించడానికి రైతాంగం సిద్ధపడడాన్ని నేడిక్కడ జరిగిన బహిరంగసభలో హెచ్చరించారు, అఖిలభారత స్వతంత్రపార్టీ అధ్యక్షులు ఆచార్య రంగారావు విజ్ఞప్తి చేశారు.

సభకు జిల్లా స్వతంత్ర పార్టీ నాయకులు శ్రీ యస్. జయరామ్‌రెడ్డి (అడ్వకేటు) గారు అధ్యక్షత వహించగా ఆచార్యరంగారావు ప్రజాసీకానికి చేస్తున్న సేవను ప్రశంసిస్తూ మాట్లాడారు.

శ్రీ ప్రభాకరగుప్తాగారు స్వాగతం చెప్పారు. ఆచార్య రంగారావు తన ఉపన్యాసములో, దేశములో జరుగుతున్న అల్లరులు, అసంతృప్తికి కారణము విదేశ విధానములో మనకు నిజమైన మిత్రులు

కాంగ్రెసేతర ప్రభుత్వాల పిచ్చిన్నకర వైఖరి

కాంగ్రెస్ అధ్యక్షుని నిశిత విమర్శ

మధురై, సెప్టెంబరు 10:

వివిధ రాష్ట్రాలలో అతివాద కమ్యూనిస్టు పార్టీ మద్దతుతో ఏర్పడిన కాంగ్రెసేతర ప్రభుత్వాలు దేశంలో కల్లోల స్థితిని సృష్టించటానికి ప్రయత్నాలు చేస్తున్నాయని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేడు విమర్శించారు.

దేశంలో కల్లోల పరిస్థితిని సృష్టించటానికై ఈ ప్రభుత్వాలు మతోద్రేకాన్ని రెచ్చగొట్టడం మొదలైన విశృంఖల చర్యలు సాగిస్తున్నాయని నేడిచ్చట జరిగిన బ్రహ్మాండమైన కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ కామరాజ్ అన్నారు.

కాంగ్రెసేతర ప్రభుత్వాలు సృష్టిస్తున్న ఈ విషమ పరిస్థితి పట్ల ప్రజలు అప్రమత్తులుగా వుండాలి. బందేలు, సమ్మెలు జరిగేటటువంటి ద్వారా కాంగ్రెసేతర ప్రభుత్వాలు ప్రజలకు కీడు చేస్తున్నాయి. తమ బాధ్యతలను కప్పిపుచ్చుకొనుటానికై అవి కేంద్రాన్ని నిందిస్తున్నాయి అని కాంగ్రెసు అధ్యక్షుడు విమర్శించారు.

కాంగ్రెసేతర ప్రభుత్వాలు రెండు వాల్కలలో వ్యవహరిస్తున్నాయి. ఆ ప్రభుత్వాలు లోనివారు ఢిల్లీలో ఒకమాటచెప్పి, స్వరాష్ట్రం చేరుకొనగానే వేరొకమాట చెబుతున్నారు. ఇటువంటి రెండు నాలుకల వ్యవహారంవలన ప్రజలకు హాని జరుగుతుంది అని ఆయన అన్నారు.

కేంద్ర ప్రభుత్వంలో సహకరించి పనిచేస్తూ రాష్ట్రాలు ఎదుర్కొంటున్న సమస్యలను కాంగ్రెసేతర ప్రభుత్వాలు పరిష్కరించుకొనాలని ఆయన సలహా యిచ్చారు. కేంద్రంలో మిశ్రమ ప్రభుత్వం ఏర్పడటం ఆయన త్రోసివేశారు. ఇప్పుడు రాష్ట్రాలలో మిశ్రమ ప్రభుత్వాలు ఏర్పడిన పక్షాన కేంద్రంలో మిశ్రమ ప్రభుత్వం ఏర్పడితే అల్లకల్లోలం తప్పదు అని కాంగ్రెసు అధ్యక్షుడు ప్రకటించారు.

గత ఇరవై సంవత్సరాలలో కాంగ్రెసు ప్రభుత్వాలు సాధించిన విజయాలను ఖండించే ప్రచారాన్ని నమ్మి చేయూనాని కాంగ్రెసు కార్యకర్తలు ఖండించవలసిన ఆయన విజ్ఞప్తి చేశారు. కాంగ్రెసు కార్యకర్తలు గ్రామాలకు వెళ్లి ప్రచారం సాగించాలి అని ఆయన అన్నారు.

వృద్ధులు వైదొలగాలి

కాంగ్రెసు పార్టీలోని వృద్ధులు తమ పదవులనుండి వైదొలగి యువకులకు స్థానం ఖాళీ అని కాంగ్రెసు అధ్యక్షుడు విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెసువంటి సంస్థను నడిపించే బాధ్యత 25,30 సంవత్సరాల మధ్య వయస్సుగల యువతరం భుజస్కంధాలపై బడాలి. అంతే కాని ఈ బాధ్యత పెద్దవారిపై పడరాదు. పెద్దవారు సంస్థ నిర్వహణలో తోడ్పడాలి అని ఆయన సలహా యిచ్చారు.

కాంగ్రెసు నాశనమైతే దేశం కష్టాల పాలౌతుందని కూడా కాంగ్రెసు అధ్యక్షుడు ప్రజలను హెచ్చరించారు.

—:o:—

పండిట్ పంత్ 80వ జయంతి

చవాన్ ప్రభృతుల జోహార్లు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10: పండిత గోవింద వల్లభపంత్ 80 వ జయంత్యుత్సవాన్ని నేడిక్కడ జరిపారు.

నేటి సాయంకాలం మాక్స్‌లంకర్ ఆడిటోరియంలో జరిగిన స్మారక సభలో దేశీయాంగ మంత్రిగా పంత్ దేశానికి చేసిన సేవలను గుర్తించి వ్రస్తుతించారు.

కేంద్ర కమ్యూనికేషన్స్, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి డాక్టర్ రామ్‌మనోహర్ లోహియా మాట్లాడుతూ దేశంలో భాషా రాష్ట్రాలను ఏర్పాటు చేయడం పండితపంత్ సాధించిన ప్రధాన ఫలితాలలో ఒకటి అన్నారు.

దేశీయాంగ మంత్రి శ్రీ చవాన్ మాట్లాడుతూ వివాదాలకు పరిష్కార కర్తగా శ్రీ పంత్‌ను అభివర్ణించారు.

లోక్‌సభ సభాపతి శ్రీ సంజీవరెడ్డి మాట్లాడుతూ నెహ్రూకు పంత్ మంచి మద్దతు యిచ్చేవారన్నారు.

—:o:—

భారత, పాక్ అధికార్ల సమావేశం

సరిహద్దులలో దోపిడి దార్లపై చర్యకు నిర్ణయం

జల్పాయ్‌గురి, సెప్టెంబరు 10: భారత పాకిస్తాన్ దేశాల సరిహద్దులకు సంబంధించిన సీనియర్ అధికారులు పాకిస్తాన్‌లోని ఐంగ్లారండ వద్ద శుక్రవారం నాడు సమావేశమై తరచు జరుగుతున్న సరిహద్దు సంఘటనల వివరాలను గురించి పరిశీలించారని తెలుస్తోంది.

ఈ ప్రాంతంలోని దొంగవ్యాపారస్థుల పైన దోపిడిదార్లపైన గట్టి చర్యతీసుకోవాలని యీ సమావేశంలో నిశ్చయించారు. సరిహద్దు భద్రతా దళానికి చెందిన ఆ ప్రాంత కమాండర్ శ్రీ ఎన్. సి. పాల్, ఉత్తర విభాగం డిప్యూటీ కమాండర్ శ్రీ ఎన్. బి. సేన్ భారతదేశం తరపున యీ సమావేశంలో పాల్గొన్నారు.

చైనా నుండి ముంగ్గురు జపాన్ విలేఖరుల బహిష్కరణ

టోక్యో, సెప్టెంబర్ 10—పెకింగ్‌లో వున్న ముగ్గురు జపాన్ పత్రికా విలేఖరులను దేశం వదలి వెళ్ళవలసిందిగా చైనా ప్రభుత్వం ఆజ్ఞాపించిందని క్యోడో వార్తా సంస్థ నేడు పేర్కొన్నది.

చైనా వ్యతిరేక వార్తలు ఎందుకున్నారనే ఆరోపణపై వీరిని బహిష్కరించినట్లు తమ విలేఖరి వార్తను పంపినట్లు ఆ సంస్థ పేర్కొన్నది.

విలేఖరులలో ఒకరు పెట్రోలిషింబున్, రెండవవారు సంకయోషింబున్, మూడవవారు ట్యోక్యో షింబున్‌లకు చెందిన విలేఖరులని తెలుస్తున్నది.

వీరిలో ఇద్దరిని ఇప్పటి వీసా పరిమితి ముగియగానే దేశం వదలి వెళ్లవలసిందిగానూ, మూడవ వారిని అయిదు రోజులుగానూ దేశంవదలి వెళ్ళవలసిందిగాను పెకింగ్ ప్రభుత్వం ఆదేశం యిచ్చింది.

పెకింగ్‌లో 9 మంది జపాన్ పత్రికా విలేఖరులు వున్నారు. చైనాలో జరుగుతున్న లంకర్యుద్ధం గురించి వార్తలు పంపరాదని జపాన్ వార్తా సంస్థల విలేఖరులను పెకింగ్ ప్రభుత్వం హెచ్చరించింది.

అయితే ప్రస్తుతం విలేఖరులకు బహిష్కరణకు సైతం హెచ్చరికతో సంబంధం వున్నదో లేదో తెలియదు. చైనాలో జపాన్ ప్రధాని సాటో పర్యటనను చైనావారితంగా విమర్శించిన దృష్ట్యా, దీనికి విలేఖరుల బహిష్కరణను సంబంధం వుండవచ్చునని కొందరు భావిస్తున్నారు.

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10: భారత్ ఆడిటర్ జనరల్ శ్రీ ఎన్. రంగనాథన్ పదిరోజులపాటు జరిగే కామన్వెల్త్ ఆడిటర్ జనరల్స్ సమావేశంలో పాల్గొనేందుకు ఈ నెల 15న లండన్ వెడుతున్నారు.

యు.పి.లో వరదలవల్ల 100 మంది మృతి

నానక్‌సాగర్ డాంకు గండి ఫలితం: అనధికార అంచనా

లక్నో, సెప్టెంబరు 10: నానక్‌సాగర్ డాంకు గత శుక్రవారం నాడు గండి పడడం వల్ల యీ సాగర్ ప్రాంతంలోని 27 గ్రామాలకు చెందిన వారు కనీసం ఏభైమంది వరదలలో మునిగి పోయారని, కొట్టుకొనిపోయారని ఉంగారని నేడిక్కడకు అందిన అధికార సమాచారాన్నిబట్టి తెలుస్తోంది.

ఈ వరదలవల్ల సందమంతికి సైగా మరణించి ఉంటారని అనధికార అంచనా.

భారత్‌పూర్

ఖాళీ చేయించడానికి సైనిక పడవలు ఏర్పాటు

జైపూర్, సెప్టెంబర్ 10—రాజస్థాన్‌లో భరత్‌పూర్, కామాముగ్గురు వరద దెబ్బతిన్న ప్రాంతలలో సహాయ కార్యక్రమాలలో సైనికులు పోలీసులు, అధికారులు, అనధికారులు వేయిమంది పాల్గొని పనిచేస్తున్నారు.

భరత్‌పూర్‌కు ఇంకా ప్రమాదం తొలగిపోలేదు. అవసర మైతే ఈ పట్టణాన్ని ఖాళీ చేయించడానికి వీలుగా కొన్ని సైనిక పడవలను సిద్ధంగా ఉంచారు. బాగా వరద దెబ్బతిన్న ప్రాంతం రామా, ఇక్కడి పల్లపు ప్రాంతాలలోని ప్రజలను ఎత్తయిన ప్రదేశాలకు తరలించారు.

బీహార్ వరదలు

పాట్నా: పాట్నా జిల్లాలోని దినవూర్, షాపూబాద్ జిల్లాలోని బక్సర్ మధ్య గంగా నది వరదవల్ల 60 వేల ఎకరాల పంట భూమి జలమయమై పోయింది.

నేడిక్కడ గంగానది ప్రమాద స్థాయిని దాటి రెండు అడుగులు ఉంది.

గంగానది వరదలు తగ్గుముఖం

వారణాశి వద్ద గంగానది నీటిమట్టం నేటి మధ్యాహ్నానందుంచి తగ్గుముఖం పట్టింది. ఇక్కడి ఈ నది నీటి మట్టం 246.22 అడుగులు చేరింది. అంటే ఇది ప్రమాద స్థాయికి 12.42 అడుగులు హెచ్చు.

ఈ రోజు ఉదయంనుంచి నీటి మట్టం హెచ్చుతగ్గులు లేకుండా ఉంది. మధ్యాహ్నం మూడు గంటలకు ఈ నీటిమట్టం 1.7 అడుగులు తగ్గింది.

జులై ఆగస్టుల్లో దక్షిణ వియత్నాం సైనిక నష్టాలు

హాంగ్‌కాంగ్, సెప్టెంబర్ 10—జులై 25 నుండి ఆగస్టు 30 వ తేదీలోగా దక్షిణ వియత్నాం విమోచన సైన్యాలు 3000 మంది శత్రు సైనికులను వధించటం గాని గాయపర్చటంగాని, బందించటంగాను చేసినవని ఉత్తర వియత్నాం వార్తా సంస్థ నేడు ప్రకటించింది. వీరిలో 2200 మందికి పైగా అమెరికన్లేనని సూచాయ సంస్థ పేర్కొన్నది.

38 శత్రు విమానాలను పడగొట్టినట్లు వియత్నాంలో వార్తా సంస్థ ప్రకటించినట్లు గూడా ఈ వార్త సంస్థ పేర్కొన్నది.

నెహ్రూ హామీలు అమలు చేయడమే ఏకైక మార్గం

భాషా సమస్యపై కామరాజ్ ప్రకటన

మదురై, సెప్టెంబర్ 10:

నెహ్రూ యిచ్చిన హామీలను అమలుపరచడం ఒక్కటే భాషా సమస్య పరిష్కారానికి మార్గమనీ. యీ హామీలను అమలు పరచగలరనే తాము విశ్వసిస్తున్నామనీ కాంగ్రెస అధ్యక్షుడు శ్రీ కామరాజ్ ప్రకటించారు

నెహ్రూ హామీలను ఆమోదించిన వారే ఇప్పుడు వాటిని వ్యతిరేకించడం సమంజసమేనా అని ఆయన ప్రశ్నించారు.

శ్రీ కామరాజ్ నిన్న రాత్రి ఇక్కడ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ, ఈ విషయంలో నెలకొన్న దురదృష్టకరమైన పరిస్థితి ఏమంటే అసలే గందరగోళంగా ఉన్న పరిస్థితిని ఉభయ పక్షాలవారూ హింసిని త్వరగా ప్రవేశపెట్టాలని కోరేవారు, హింసిని వ్యతిరేకించేవారు కూడా మరింత గజిబిజి చేస్తున్నారన్నారు.

ఉభయ పార్టీలు ఇచ్చి పుచ్చుకునేధోరణిని అవలంబించవలసి ఉన్నదన్నారు. హిందీభాషా నాయకులు రాతి రోలింపని అవలంబించాలనీ, హిందీ భాషేతర ప్రజలు కనీసం రాతి మార్గాన్ని కనుగొనడానికి ప్రయత్నించాలనీ అన్నారు.

అధికారభాషగా ఇంగ్లీషు నాగాలాండ్ ప్రభుత్వనిర్ణయం

గౌహతి: తమ రాష్ట్రంలో అధికార భాషగాను, పాఠశాలలోను, కాలేజీలోను బోధనా భాషగాను ఇంగ్లీషునే కొనసాగించాలని నాగాలాండ్ ప్రభుత్వం తీర్మానించినట్లు కేంద్ర ప్రభుత్వానికి నాగాలాండ్ ప్రభుత్వం తెలియజేసిందని నేడిక్కడ అధికార పూర్వకంగా తెలిసింది.

ఇంగ్లీషును శాశ్వత అధికార భాషగా అంగీకరించిన మొదటి రాష్ట్రం నాగాలాండ్. నాగాలాండ్ జనాభా 3,69,000 నిరు ప్రాథమిక విద్యకు, గ్రామీణ స్థాయిలో పరిపాలనకు 14 గిరిజన భాషలను, నాగామీస్ అనే అస్సామీ భాషను వినియోగిస్తున్నారు.

అస్సాం, నాగాలాండ్, మణిపూర్‌ల విద్యా సంస్థలు గౌహతి విశ్వవిద్యాలయాలకు అనుబంధంగా ఉన్నాయి. ఈ విశ్వవిద్యాలయం ఆర్ట్స్, సైన్స్, కామర్స్ విభాగాల సమావేశం విశ్వవిద్యాలయ, కళాశాల స్థాయిలో ఇంగ్లీషును బోధనా భాషగా కొనసాగించాలనీ, ప్రాంతీయ భాషను త్వరగా అభివృద్ధిచేసి, ఆ భాషలో వీలయినంత శీఘ్రంగా బోధన జరిగేటట్లు చూడాలనీ సిఫార్సు చేసింది.

—:o:—

మెరారీ దేశాయ్

లండన్ నుంచి అమెరికాకు ప్రయాణం

లండన్, సెప్టెంబర్ 10—ఉప ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు ఇక్కడినుంచి అమెరికాకు బయలుదేరి వెళ్లారు. ఆయన అక్కడి ప్రముఖ నాయకులను కలసికొంటారు.

శ్రీ దేశాయ్ ఇక్కడికి భారతదేశంనుంచి గత బుధవారం వచ్చారు. ఆయన ప్రధాని విల్సన్‌తోను ఆర్థిక మంత్రి జేమ్స్ జేమ్స్ కాలీఘన్‌తోను చర్చలు జరిపారు.

వాషింగ్టన్‌లో శ్రీ దేశాయ్ అమెరికా అధ్యక్షుడు జాన్సన్‌ను కలిసికొంటారు.

భారత ఆర్థిక రంగంలో రష్యా ప్రాబల్యం: చైనా విమర్శ

టోక్యో, సెప్టెంబర్ 10—భారత దేశంలోని సిద్ధాంత విద్రోహులను తమ వైపుకు తప్పుకొని, భారతీయులకు ద్రోహం తలపెట్టటానికై భారతీయ యూనియన్ ఏకపక్షంగా ఆర్థిక సైనిక సహాయం చేయనని నేడు న్యూచైనా వార్తా సంస్థ ఆరోపించింది.

భారత దేశంపై అదుపు సహించి, సిద్ధాంత విద్రోహులను చైనా వ్యతిరేకులుగా తయారు చెయ్యాలనే ఏకైక లక్ష్యంతో అమెరికా, రష్యాలు కృషి చేస్తున్నాయి. సహాయం పేరుమీద సోవియట్ రివిజనిస్టులు భారత దేశంలోని కీలక ఆర్థిక స్థానాలను ఆక్రమించుకొన్నారు అని ఆ వార్తా సంస్థ విమర్శించింది.

తమ సహాయంలో నిర్మితమైన ప్రాజెక్టు పిజిఐఎంసి, వాటికి అవసరమైన పరికరాల సరఫరాలో సోవియట్ యూనియన్ పూర్తి అజమాయిషీ నిర్వహించుకొన్నది. కొన్ని ప్రాజెక్టుల నిర్వహణలో గూడా రష్యా పాత్ర పనిచేస్తున్నది. ఈ విధంగా భారతదేశంలోని భారీ పరిశ్రమలు, ఉక్కు పరిశ్రమ, నూనె పరిశ్రమ, విద్యుచ్ఛక్తి పరిశ్రమల్లో సోవియట్ యూనియన్ ప్రాబల్యం నెలకొనేటట్లు ఆర్థిక రంగంలో కీలక పాత్ర వహిస్తున్నది. అని ఆ వార్తా సంస్థ నివేదించింది.

—:o:—

రాష్ట్రపతితో ప్రధాని సమావేశం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10—ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేటి సాయంత్రం వెళ్లి రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్‌తో కలుసుకొన్నారు.

దేశీయ, అంతర్జాతీయ సమస్యలగురించి ప్రధానిఆయనకు వివరించినట్లు తెలుస్తున్నది.

జంటనగరాలలో విద్యుచ్ఛక్తి సంస్థచే సంస్థల తనిఖీ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 9—విద్యుచ్ఛక్తి బోర్డు, ఆదేశాల మేరకు అధికారులు నగరంలోని పారిశ్రామిక సంస్థలు, హోటళ్లు మున్నగు నాటి విద్యుచ్ఛక్తి వాడకాన్ని తనిఖీ చేస్తున్నారు. వారు ఈ సంస్థలు ఎంత వినియోగం పుచ్చుకుంటున్నారు? వీరు ఆక్రమ పద్ధతుల ద్వారా విద్యుచ్ఛక్తిని వాడుతున్నారా? అని తనిఖీ చేస్తున్నారు.

అహమ్మదాబాద్, సూరత్ పట్టణాలలో కొన్ని పారిశ్రామిక సంస్థలకు విద్యుచ్ఛక్తి సరఫరా లేదని, జంట నగరాలలోని పక్కుపరిశ్రమ హోటళ్లకు విద్యుచ్ఛక్తి అవసరం ఎక్కువగలదని వీటిపనులు జరుపడం జరిగింది.

కొన్ని ప్రాంతాలలో మీటర్లు చూసి అధికారులు దురుసుగా ప్రవర్తించారన్న ఫిర్యాదులు కూడా వున్నాయి. ఇటీవల విద్యుచ్ఛక్తి చార్జీలు, అనిశీ చేసిన హోటళ్లు కొన్నిటికి 15 వేల రూపాయల నుంచి 30 వేల రూపాయల దాకా పెనాల్టీలు విధించడం జరిగిందని, వాటిని పట్టుకోవలసి విద్యుచ్ఛక్తి నిలిపివేయడం జరుగుతుందని హెచ్చరించినట్లు తెలుస్తోంది.

విద్యుచ్ఛక్తి బోర్డు ఇచ్చిన వివరణలోగా ప్రవర్తిస్తూ చర్యలు తీసుకుంటుందని ముఖ్య మంత్రికి కొన్ని ఫిర్యాదులు చేయబడ్డాయని తెలుస్తోంది.

భరణాలరద్దుఅవసరం

అతుల్యఘోష్ ప్రకటన

కలకత్తా, సెప్టెంబర్ 10—మాజీ సంస్థానాధీశుల భరణాల రద్దు విషయం అఖిల భారత కాంగ్రెసు సంఘం పరిశీలించి పునః పరిశీలించవలసి వచ్చినట్లయితే సభ్యులలో 80 శాతం భరణాల రద్దునే బలపర్చగలరని కాంగ్రెసు నాయకుడు శ్రీ అతుల్యఘోష్ నేడిచ్చట కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రకటించారు.

భరణాల రద్దు విషయమై అఖిల భారత కాంగ్రెసు సంఘం చేసిన సిఫార్సును ఇటీవల కాలం చేయవలసిన అవసరం ఒక ప్రభుత్వం ఇవాలు చెబుతూ ఆయన ఖండించారు.

అఖిలభారత కాంగ్రెసు సంఘం ప్రభుత్వానికి, ఒక సిఫార్సు చేసింది. ప్రభుత్వస్థాయిలో అన్ని విషయాలు, విషయాలను పరిశీలించిన అనంతరం ఒక నిర్ణయం కైకొనబడుతుందని ఆయన అన్నారు.

అధికారంలో వున్న పక్షాలు, రాష్ట్ర ప్రభుత్వాల సమావేశంలో బందేలు కొనసాగించటంలో ఇప్పుడు దేశంలో ఒక కొత్త పరిణామం ఏర్పడుతున్నదని విలేఖరులతో ప్రసంగిస్తూ శ్రీ ఘోష్ అన్నారు. పశ్చిమ బెంగాల్‌లో ఇటువంటి బంద్ ఇదివరకే జరిగింది. ఇప్పుడు కేరళలో జరుగబోతున్నది.

ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు బందేలు పుడ్డమాలు నడిపేవి. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలే కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈ ఉద్యమాలు నడుపుతున్నాయి. ఇదేదో కొత్తగా పుట్టింది అని శ్రీ ఘోష్ విమర్శించారు.

ఉద్యోగుల జీతాల పెంపు సాధ్యంకాదు

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి వివరణ

ఇండోర్, సెప్టెంబరు, 10: ఆర్థిక సంబంధాలవల్ల మధ్యప్రదేశ్ ప్రభుత్వం తనసిబ్బంది జీతాలు పెంచే స్థితిలోలేదని ముఖ్య మంత్రి శ్రీ గోవిందనారాయణ్‌సింగ్ నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

ఆయన రాష్ట్ర ప్రభుత్వ తృతీయ శ్రేణి సిబ్బంది ప్రదర్శన వార్షిక సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ, సిబ్బందిని పెంచినందుకు పాత ప్రభుత్వాన్ని విమర్శిస్తూ రాష్ట్రంలో ఉద్యోగులకు పని తక్కువగావున్నదన్నారు.

వృత్తి విద్యాబోధకులకు భద్రత లేని పరిస్థితి

విద్యాశాఖ కొత్త జీ.వో. వల్ల ఏర్పడిన చిక్కులనివారణకు వాగ్దానం

విజయవాడ, సెప్టెంబరు 10: రాష్ట్రంలో 75 సెకండరీ, హయ్యర్ సెకండరీ, మల్టీపర్పస్ హైస్కూళ్ళలోని సుమారు 500 మంది వృత్తి ఫర్‌కేటెడ్ కోర్సులు (వృత్తి శిక్షణ పాఠాలు) బోధించు ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం కొత్త జీ.వో.వలన వృత్తి భద్రత లేకుండా పోయింది. సుమారు కోటి రూపాయలు విలువగల సాధన సామగ్రి ఉపయోగం లేకుండా వుండి పోతున్నది.

ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ యూనియన్ రాయబార వర్గంవారు రాష్ట్ర విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

ఈ నెల 6, 7 తారీఖులలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ యూనియన్ కార్యదర్శి శ్రీ పి. శ్రీరామమూర్తి, ఎం. ఎల్. సి. నాయకత్వాన శ్రీ డి. యస్. సుబ్రహ్మణ్యం, ఎం. ఎల్. సి. శ్రీ పి. రామచంద్రరావు, శ్రీ ఎన్. శ్రీకృష్ణమూర్తి, శ్రీ యం. కోటేశ్వరరావులతో కూడిన రాయబార వర్గం, డి. పి. ఐ., ఇన్స్పెక్టర్ విద్యాశాఖ వైస్ డైరక్టరును, విద్యాశాఖ కార్యదర్శిని యితర విద్యాధికారులను కలుసుకున్నారు.

13—6—67 తేదీగల జి. వో. నం 1311 ప్రకారం సూతన పాఠ్యప్రణాళికలో 8వ తరగతి నుంచి వృత్తి ఫర్‌కేటెడ్ కోర్సులు బోధించుటకు అవకాశం లేకుండా పోతున్నది. అందుమూలంగా 10 నుండి 20 సంవత్సరాల పరికరాలు అనుభవంగల ఇట్టి ఉపాధ్యాయులకు ఉద్యోగావకాశాలు లేకుండా పోతున్నవని, ఇట్టి ఉపాధ్యాయులలో ఎక్కువ మంది 40 సంవత్సరాలకు పైబడినవారు కావటంవల్ల యితర ఉద్యోగాలలో ప్రవేశించుటకు అవకాశము లేకుండా పోయినదనీ, దాదాపు ఒక కోటి రూపాయలు విలువగల సాధన సామగ్రి ఉపయోగం లేకుండా పోతున్నదని, ఈ రాయబార వర్గం అధికార్లదృష్టికి తీసుకొని వచ్చింది. బోధన కమిషన్ సిఫార్సుల ప్రకారం విద్యార్థులకువలె అనుభవంలేనివారు కేవలం 8వ తరగతి నుంచి వృత్తి విద్యా విభాగపు తరగతులకూడా ప్రారంభించవలసిన తెలియు పరచుచూ, వైస్ ఫర్‌కేటెడ్ కోర్సులు ప్రవేశపెట్టవలసిన ఈ రాయబార వర్గం కోరింది.

ఈ సమస్యను ఉమ్మడి పూర్వకంగా పరిశీలించి తగు నిర్ణయం త్వరలో చేస్తామని, విద్యామంత్రులతోను, పెన్షనర్ విద్యాశాఖాధికారి క్వార్టర్‌తోను, విద్యాశాఖ కార్యదర్శితోను, ఈ విషయంపై సంప్రదింపులు ప్రారంభించామని పి. పి. ఎ. ఈ రాయబార వర్గానికి హామీ యిచ్చారు.

ఈ సమస్య సమగ్ర పరిశీలనకు ఆంధ్రప్రదేశ్ టీచర్స్ యూనియన్ ఆధ్వర్యాన అక్టోబరు మొదటి వారంలో గుంటూరు లోని హిందూ కాలేజి మల్టిపర్పస్ హైస్కూల్‌లో ఒక సదస్సు ఏర్పాటు చేయుటకు, డి. ఇ. ఎస్, సాంకేతిక విద్యాశాఖ డైరెక్టరును ఈ సదస్సులో పాల్గొన వలసిందిగా ఆహ్వానించుటకు ఈ రాయబార వర్గం నిర్ణయించినది.

—:o:—

భారత్‌కు చైనా నిరసన

హాంగ్‌కాంగ్, సెప్టెంబర్ 10—చైనా—సిక్కిం సరిహద్దులో గత గురువారంనాడు భారత దళాలు చైనా భూభాగంలోనికి ప్రవేశించాయని ఆరోపిస్తూ పెకింగ్ ప్రభుత్వం నేడు భారత దేశానికి నిరసన పత్రం అందజేసింది.

పెకింగ్‌లో నేడు చైనా విదేశాంగ శాఖ భారత రాయబార కార్యాలయానికి అందజేసిన పత్రంలో గత గురువారంనాడు వాస్తవాలకనుగుణంగా అన్యాయంగా భారత సైనికులు చైనా భూభాగంలోకి ప్రవేశించి ఉక్కు తీగలకంచె వేయడానికి ప్రయత్నించినట్లు ఆరోపించారు.

సిక్కిం భూభాగంలో భారత సైనికులు కంచె నిర్మిస్తుండగా సెప్టెంబరు 7 వతేదీన 60 మంది చైనీయులు వీరి పనిని విఘ్నం చేయబూనికి ప్రయత్నించారని గత శుక్రవారం భారత రక్షణ శాఖ ప్రతినిధి ఒకరు ప్రకటించారు.

ఆ తరువాత జరిగిన ఘర్షణలో చైనా సైనికు డొకరు ఒక రివాల్వరు సేల్చారు. అయితే ఎవరికీ గాయాలు తగలలేదు. భారతీయ సైనికులు హెచ్చరించగా చైనా సైనికులు తమ భూభాగంలోకి వెళ్లి పొయ్యారని ఆ ప్రతినిధి వివరించారు.

—:o:—

ఢిల్లీలో అబ్దుల్లా నివాసం మార్పు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10—షేక్ అబ్దుల్లాను అతిథిగా భారత ప్రభుత్వం ఢిల్లీలోని ఒక ఇంటికి మార్చగలరని తెలుస్తోంది. విడిత్కోసం అబ్దుల్లాను కొత్త కెనాల్‌నుంచి ఇక్కడికి తీసుకువచ్చారు. మరల ఆయనను కొత్త కెనాల్ పంపరని అనుకుంటున్నారు.

ప్రాచీన, ఆధునిక సమస్యా పద్ధతులు

ఆంధ్ర విజ్ఞానసమితి పండిత సన్మానసభలో శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ వివరణ

మద్రాసు, సెప్టెంబర్ 10—మదరాసు ట్యాగరాయ కళాశాల ఆంధ్రవిజ్ఞాన సమితి ఆధ్వర్యంలో నిన్న సాయంత్రం శ్రీ మాన్ రాళ్లపల్లి అనంత కృష్ణశర్మగారికి పండిత సన్మానము, శ్రీ సి. వి. సుబ్బన్న శతావధాని గారి అష్టావధాన కార్యక్రమము జరిగాయి. మదరాసు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ టి. రామప్రసాద్‌రావు సమావేశానికి అధ్యక్షత వహించారు.

మదరాసు హైకోర్టుకు చెందిన ఇంకొక న్యాయమూర్తి, శ్రీ అలగిరిస్వామితో సహ నగరంలోని పలుపురు కవులు, పండితులు, సాహిత్యాభిమానులు ఈ విద్వత్సమావేశానికి హాజరైనారు. వీరిలో చాలా మంది స్త్రీలు గూడా ఉన్నారు. కళాశాల విద్యార్థులు అనేకమంది అమితోత్సాహంతో కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆంధ్ర విజ్ఞాన సమితి అధ్యక్షులు, కళాశాల ప్రధాన అధ్యాపకులు శ్రీ కె. రాజగోపాల నాయుడు తరపున ఉపాధ్యక్షులు శ్రీ బిట్రా ఆదినారాయణ సమ్యులకు స్వాగతం చెప్పారు.

శ్రీ అనంతకృష్ణ శర్మగారిని సభికులకు పరిచయం చేశారు.

పభాధ్యక్షులు శ్రీ రామప్రసాదరావు తెలుగులో మాట్లాడుతూ దేశభాషలందు తెప్ప అనిపిస్తుందట్రాన్ని తెలుగుభాష మాట్లాడితే చాలా సంతోషిస్తాయిందన్నారు. తెలుగుభాషలో పుట్టి, తెలుగు భాషలో పెరిగి పాడిపి అయినా పండిత త్వమునకు అలంకరించిన ఉన్న ఈ సభలో మాట్లాడుటానికి బాగుగా ఉన్నదని అయన పేర్కొనారు. తెలుగుభాష పట్ల గల అభిలాష మూలంగా తొమ్మిదవ సమస్యాయమూర్తులైన జస్టిస్ అలగిరిస్వామి సభకు రావటం జరిగిందన్నారు. 32 సంవత్సరాల తరువాత ఆదరాన్ని తిరిగి నిలుప అవకాశం కల్పించినందుకు ఆంధ్ర విజ్ఞాన సమితికి కృతజ్ఞత తెలుపుకొంటూ తన శ్రీ రామప్రసాదరావు పేర్కొన్నారు.

సమితి విద్యార్థి అధ్యక్షుడు శ్రీ బి. జానకిరామ్ శ్రీ అనంతకృష్ణ శర్మగారిని పుష్పమాలలతో సత్కరించి సన్మానపత్రం సమర్పించారు. కార్యదర్శి శ్రీ అయితా సత్యనారాయణ, శ్రీ సుబ్బన్న శతావధానిగారిని పూలమాలలతో సన్మానపత్రం సమర్పించారు.

ఈ ఉత్సవం జయప్రదం కావాలని కోరుతూ, మాజీరాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణ ప్రభృతులు పంపిన సందేశాలను శ్రీ భానునారాయణ చదివారు. శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులు, శ్రీ వేదం వెంకటరాయశాస్త్రి, శ్రీ కాశీ కృష్ణాచార్యుల చిత్రపటాలకు శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ అలంకరించారు.

శ్రీ అనంతకృష్ణశర్మ మాట్లాడుతూ, ఏమిసాధించాలో ఏమిసాధించలేకపోయామోతాము సరుగుడుమని చెప్పుతూ, సాహిత్య విమర్శకులు ప్రస్తావించి 'కాలు ఒక పంథా ఏరిలేదు. ఎవరి పద్ధతిని అక్రమించవలసిన్నట్లేకాదు, ఒక ప్రణాళికను ఏర్పరచుకొని చేసేవారికాదు. తెలుగులో ఇప్పుడు కొందరు విమర్శకులు స్వేచ్ఛ వహిస్తున్నారు. కొన్ని లక్షణాలను, నియమాలను పాటిస్తున్నారు. నేను వాటిని పాటించలేదు' అన్నారు.

సంగీతంలో గూడా తాను చేసిన కృషిని శ్రీ శర్మగారు ఈ సందర్భంలో క్లుప్తంగా సూచించారు.

సాహిత్య పీఠిలో కొన్ని లక్షణాలు, శాస్త్రాలు కర్మ. కాబట్టి ప్రాచీన సంప్రదాయానికి వెంకటబద్ధమే అని చెప్పటానికి వీల్లేదు. ఆధునిక సంప్రదాయానికి వెంకటబద్ధమే అని చెప్పటానికి వీల్లేదు అని శ్రీ మాన్ అనంతకృష్ణ శర్మగారు చెప్పారు.

తరువాత శ్రీ రామప్రసాదరావు శ్రీమాన్ అనంతకృష్ణ శర్మను పండిత శాలువలతో సత్కరించారు.

అనంతరం శ్రీ సి. వి. సుబ్బన్న శతావధాని గారి అష్టావధాన కార్యక్రమం జరిగింది.

శ్రీయుతులు ఉప్పుల వెంకటరంగాచార్యులు (సమస్య), వేదం వెంకటకృష్ణశర్మ, (ఆశుకవిత్వము) జజాల సుబ్రహ్మణ్యనాయుడు (అవస్తుత ప్రశంస), ఆరుద్ర (సమస్యాపూరణ), రాయలేనాడిన్ ప్రభృతులు పృచ్ఛకులుగా వ్యవహరించారు.

అవధానం అ

గంటల పంచాంగం

శ్రీప్లవనామసం. భాద్రపద శు: పంచమి: 1967 సం. సెప్టెంబరు 12 మంగళవారం మంగళ: పంచమి: సా. 6.52, మూల: సా. 6.13, వర్జ్యం: సా. 4.38 మొదలు 6.13, దు. 3.53 మొదలు 5.30 వరకు.

1967 సం. సెప్టెంబరు 13 బుధవారం: బుధ: దశమి: సా. 6.19. పూ. షా. సా. 6.22, వర్జ్యం: రా. 2.34 మొదలు 4.12 వరకు.

ఆంధ్రపత్రిక

ఒకలేయని యొసలించు
సరవర యత్రియము లన మనంబునకును దా
నొరులకు నవి సేయకుండి
పరాయణము సరవ ధర్మ పథములకెల్లన్
(మహాభారతము)

శ్రీప్లవనామసం. భాద్రపద శు: పంచమి:
మంగళవారం

వరదలు

నిన్న మొన్నటివరకు అనావృష్టితో బాధపడిన రాష్ట్రాలు ఇప్పుడు వరదలతో బాధపడుతున్నాయి. ఈ వరదలకు ఆ ప్రాంతంలోనే వర్షాలు పడాలని లేదు. ఎక్కడో కొండల్లో నదులు పుట్టి, ప్రవహిస్తూ వచ్చే ప్రాంతంలో ఎక్కడ అధికంగా వర్షాలు పడినా నదులు పొంగుతాయి. ప్రవహించి అంతమేరా విలయాన్ని తెచ్చిపెడతాయి.

ఈ వరదలు దాదాపుగా పొలాల మీద పంటలు ఉన్న కాలంలో వచ్చే పద్ధతి ఉన్నందున వీని వలన నాశనం బహుముఖంగా ఉంటుంది. పంటలతో పాటు, ఆ పంటలకోసం రైతు శాలిం తర్వాత ఆకుల కోసం పెట్టిన పెట్టుబడి, పడిన కష్టము కూడా నష్టం అయిపోతాయి. ఇవి ఏ ఒక్క రాష్ట్రమేరలోనో గాక, ఆ నదులు ప్రవహిస్తున్నంతమేరా తగులుతాయి వానివల్ల కలిగే నష్టం అతితింగా ఉంటుంది. గ్రామాలు దెబ్బతింటాయి. రవాణా సౌకర్యాలు అస్తవ్యస్తం అయిపోయి రోడ్లు పాడైపోతాయి. ఇళ్ళు కూలుతాయి. ఇన్నిరకాలుగా ఈ వరదలు అపరిమితమైన నష్టాన్ని తెచ్చిపెడుతూ ఉంటాయి. జన నష్టంకూడా జరుగుతూఉంటుంది

ఇప్పుడు ఇటువంటి వరదలు దేశంలో యు. పి., బీహార్, రాజస్థాన్, ఒరిస్సాలలో వచ్చాయి. అస్సాం, బెంగాల్‌ల నుంచి కూడా నదులు పొంగుతూవున్న వార్తలు వస్తున్నాయి. ఉత్తర ప్రదేశ్‌లో నానక్ సాగర్ డామ్ గండి పడింది. ఉత్తరహిందూస్థానంలో ప్రసిద్ధమైన నదులు గంగా, యమున, గాగ్రా, గండక్ నదులు వరదలతో ఉరులై ప్రవహిస్తున్నాయి. గంగ కొంత తీస్తున్నదంటున్నారు. ఏమైనా నష్టం జరిగిపోయింది. 100 పైగా జనం ఉత్తరప్రదేశ్‌లోనే నష్టమైపోయారు. వేలకొలది జనం వరదనీటిలో చిక్కుకుపోయారు వంటలకు వాటిల్లిన నష్టం సంగతి చెప్పనే అక్కరలేదు. తక్కిన రాష్ట్రాలలో పరిస్థితి గూడా ఇంతకన్నా బాగున్నదనడానికి లేదు. ఈ వరదల వల్ల వచ్చిన నష్టాన్ని మదింపుజేసి చూసుకొన్నప్పుడు, రాష్ట్ర ప్రభుత్వాలేమి, కేంద్ర ప్రభుత్వం ఏమి ఈ వరదల విషయమై ఎంతగా ప్రాలుమాలుతున్నదీ విశేషం అవుతుంది. అనావృష్టి వల్ల ఒక్క పంటలకే నష్టం వాటిలుతుంది ఆహారధాన్యాలు లేక జనం బాధపడుతారు. ఇప్పుడు ఈ వరదలవల్ల వచ్చే నష్టం కైన చెప్పినట్లు ఇసుక ముకాలుగా ఉంటుంది బహు సందర్భాలలో నష్టం నుదింపుగూడా సరిగ్గా జరగదు. పంటలు, మామూలురోడ్లు, రైలురోడ్లు ఇటువంటి వన్నీ ఈ వరదలలో దెబ్బతినిపోతాయి పాత పెట్టుబడి నష్టమై; కొత్త పెట్టుబడికి అవుతుంగా వాంఛించే ఒక సరి స్థితి ఇప్పుడు ఏర్పడుతుంది. వరద వచ్చినప్పుడు కలిగినట్లే వరదతిసి నప్పుడుకూడా నష్టం సంప్రాప్తం అవుతుంది. కొన్నిచోట్ల నేలలు "మెట్ట" వేయడింగూడా జరుగుతుంది. అందువల్ల నే ప్రభుత్వాలు ఈ వరదల వ్యవహారంలో తగు కార్యక్రమాలను వేసుకొని వ్యవహరించవలసి ఉంటుంది. కాని రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్‌లలో గాని, ప్రణాళికలలో గాని ఈ వరదల నిరోధానికి కేటాయింపులు మొత్తం అల్పము. అల్పమైనా ఉంటూ వస్తున్నది. అనావృష్టి వచ్చినన్ని కాలంలో జరిపించే అభివృద్ధి పనులను, ఈ వరద నిరోధక కార్యక్రమాలను సంయోజం చేసి నడిపించే పద్ధతి ఉంటే ఒక్కసారిగా రెండు పనులూ జరిగి, కలిసివచ్చే పద్ధతి ఉంటుంది కాని అదిఏమి కారణమో, ఈ దేశంలో ఏ పని జరిగినా అది తీర్థానికి తీర్థము, ప్రసాదానికి ప్రసాదముగా జరుగుతూ ఉంటుంది. ముఖ్యంగా వరదలు, అనావృష్టి మొదలైన వానిని నెమ్మదిగా అరిష్టాలక్రింద గణిస్తూ ఉన్న పద్ధతి నోదరిస్తున్నది. అందుచేతనే చేతులు శాలిం తర్వాత ఆకుల కోసం ఎరుగెత్తిన విధంగా మంత్రులు, అధికారులు, ఈ బాధితప్రాంతాలకు సర్వటనలకుగాను బయలుదేరి, జరిగే పనులను గురించి కన్నా జరగని పనులను గురించి అధికంగా ప్రసంగాన్ని కురిపిస్తూ ఉంటారు. ఇది కూడా ఒక వరదే. ప్రజలకు నిజంగా బాధాకరంగానే ఉంటుంది.

ఇప్పుడు పొంగిన ఈ నదులు పొంగడం ఇదే మొదలా? పూర్వం కూడా పొంగుతూనే ఉన్నాయి నష్టాన్ని తెచ్చిపెడుతూ ఉన్నాయి అభివృద్ధి నిమిత్తం ప్రతిశీర్షంగా ప్రభుత్వం పెడుతున్న ఖర్చునీన్నా, సరిగ్గా మదింపు జేస్తే, ఈ వరదలు ముందులైన బాధలు తెచ్చే నష్టాలు అధికంగా ఉంటాయి అందుచేతనే వరదల నివారణకు శాశ్వతి పథకాలు అవసరం. అనిగూడా వ్యవసాయ కార్యక్రమాలలో భాగంగా అమలు జరగవలసి ఉంటుంది. పెద్ద, చిన్న నదులకు డామ్‌లు కిట్టడము వానిమీద ప్రాజెక్టులు నిర్మించడము కూడా వరద నిరోధపు కృషిగానే మందిందవచ్చు నిజమే; కాని వానిని వరద నిరోధ కార్యక్రమాలుగా నిపుణులు చెప్పడంలేదు. ఇందుకు ఇతరమైన పనులు గూడా అవసరం.

డామలు కట్టినప్పుడు, అవి గండ్లు పడటం ఏమిటో కూడా పరిశీలించాలి ఇటువంటి అవాంతరాలు ఇప్పుడు ఒక్క నానక్ సాగర్‌దగ్గర మాత్రమే జరగలేదు. ఇతరత్రా కూడా కొన్నిచోట్ల జరిగి ఉన్నాయి. ఇప్పుడు నానక్ సాగర్ వ్యవహారాన్ని పరిశీలించేందుకు విచారణ సంఘాన్ని వేశారు. వారి నివేదిక వచ్చిన తర్వాత. తిక్కిన అన్ని విషయాలను చూసుకొవచ్చు. అయితే ఈ లోగా కొందరు ఈ నానక్ సాగర్ వద్ద పాతవో కొత్తవో పునాదులు గట్టివిగాకపోవడంచేత ఈ ప్రమాదం ఏర్పడిందంటున్నారు. మన దేశానికి వచ్చిన సమస్య కూడా ఇదే పునాదుల గట్టివి గాకపోవడమే ముందు దీని నిని సరిదిద్దుకొవలసి ఉంది.

ఖాదీబోర్డు ఆర్థిక దుస్థితి

(వెనుక పేజీ తరువాయి)

యివి గల్గిన నాణ్యంలేని ఖద్దరు వస్త్రాలు నిల్వఉన్నవి. వీనిని వెంటనే తగ్గింపు రేటు కయినా అమ్మకపోతే బట్టపూర్తిగా పాడయి పోతుంది."

"నిల్వ వున్న వస్త్రాల పరిమాణాన్ని తగ్గించడం కోసం ఈ ముఖ్య విక్రయ కాలాల్లో వాలు జరిపాము. ఎక్కువ అమ్మిన భాండారులకు బహుమతిని యిస్తామన్నాము. గుంటూరు జిల్లావారు 67 వేల రూపాయల సరుకును అమ్మి మొదటి బహుమతిని గెలుచుకొన్నారు. జిల్లాలో అయిదు భాండారులకు కూడా బహుమతులువచ్చాయి. అయితేవాటిలో మూడింటిని గడో, లేపో మూసివేయబోతున్నాము.

141 భాండారులమూసివేత

"రాష్ట్రంలో పెక్కు భాండారులు నష్టం మీద నడుస్తున్నాయి. వాటిలో 141 భాండారులను మూసివేసి 68 భాండారులనుమాత్రమే పని చేయించాలని ప్రత్యేక సంఘం ఒకటి సిఫారసు చేసింది. ఇప్పటికి 72 కేంద్రాలను మూసివేశాము. మిగిలిన 69లో 22 కేంద్రాల మూసివేతకు ఉత్తరువులు చేస్తున్నాము. మిగతాని కూడా వెంటనే మూసివేయాలని ఖాది కమిషన్ నూచించింది. దీనివల్ల సంస్థలోని యోయుంది ఉద్యోగులలో 500 మందిని తీసివేయాల్సి వస్తుంది. సంస్థ ఒకసారి దెబ్బ తిన్నదంటే దానిని బాగు చేయడానికి ఎన్నో సంవత్సరాలు పడుతుంది.

"ఖద్దరుకు నాంది పలికిన చోటనే ఖద్దరు భాండారులను మూసివేతను గురించి ప్రకటించడానికి నాకెంతో విచారంగా ఉంది. నాకు 10 లక్షల రూపాయులను యివ్వమనండి. సంవత్సరం కాలంలో అన్ని భాండారులను లాభంతో నడిపేసేటట్టు చూస్తాను.

అక్టోబర్ రెండువరకు అమ్మకం ఉద్యమాన్ని జరపాలనుకొంటున్నాము.

ఖద్దరుకు జరిగిన నష్టం అర్థరహితం

ఖద్దరు వల్ల 70 వేల మందికి ఉపాధి కలుగుతోంది. అది ఒక గ్రామీణ పరిశ్రమ మాత్రమే. దానికి రాజకీయమైన పరంగుర్తు రావడం అర్థంలేనిది. దానిని ధరించడం వెనుక ఉన్న ఆదర్శాన్ని అర్థం చేసుకోవాలి" అని శ్రీరామమూర్తి చెప్పారు.

ఖద్దరును ఇతోధికంగా నిర్మయించేటట్టు చూడాలని ఆయన ఈ క్రింది సూచనలు చేశారు. (1) గ్రామాలలో స్వావలంబనం దానిని వినియోగించాలి. గ్రామీణ ప్రాంతాలలో ఇంటింటికూ వెళ్లి కార్డులు యిచ్చి సంవత్సరానికి ఎంత వస్త్రం కావాలో తెలుసుకోవాలని నిర్ణయించాము. (2) ప్రతి ఖాది భాండారంలో నిత్యం కొనేవారి జాబితాను తయారుచేసి ఫలానా రకం వస్త్రం వచ్చినప్పుడు దానిని గురించి కొనుగోలుదారులకు తెలియ పర్చే ఏర్పాటు చేయాలనుకుంటున్నాము. (3) పాటశాలలకు కళాశాలకు, కార్యాలయాలకు అప్పుప్రాతిపదికపై పెద్ద మొత్తంగా ఖద్దరు వస్త్రాలు నమ్మాయి చేయాలనే ఉద్దేశంవున్నది. (4) మునసిపాలిటీలు పంటి వాటి నుంచి ఇండెంట్లను సేకరించాలనుకుంటున్నాము (5) పిల్లలు మొదలైన వాటిలోని కార్మికులకు యూనిఫారం దుస్తులను తయారు చేయించి యాజమాన్యం వారి ద్వారా నమ్మాయి చేద్దామనుకుంటున్నాము.

గ్రామీణ పరిశ్రమలు

గ్రామీణ పరిశ్రమల గురించి శ్రీ శ్రీరామమూర్తి ప్రస్తావిస్తూ రాష్ట్రంలో 1300 గ్రామీణ పరిశ్రమలు ఉన్నాయని అందులో 300 మాత్రమే సంతృప్తికరంగా పని చెస్తున్నాయని చెప్పడించారు. సహకార బ్యాంకుల వారు గ్రామీణ పరిశ్రమకు ఆర్థిక సహాయం చేయాలని, ఈ విషయంలో అవసరమైతే ప్రభుత్వం పూచి యివ్వాలని ఆయన సూచించారు.

గ్రామీణ పరిశ్రమలకు ఖాది కమిషన్ సహాయాన్ని స్టేట్ బ్యాంకి ద్వారా వాయిదాల మీద యిప్పిస్తే బాపుంటుంది. అలాగే ఖాది బోర్డు ప్రధాన కార్య నిర్వహణాధికారికి కొన్ని అధికారాలు (ఖాలు పరచాలి. ఖాది కమిషన్ వారు గ్రామీణ పరిశ్రమలకు సహాయం చేసే విషయంలో ప్రాంతీయ సమానత్వం ప్రాతిపదిక మీద యివ్వడం లేదన్నారు. మద్రాసుకు నాలుగువ్వర కోట్ల రూపాయలు యిస్తే మనకు 70 లక్షల రూపాయలు ఇచ్చే వారని, ఇప్పుడు ఆ మొత్తం 40లక్షల రూపాయలకు తగ్గి పోయిందని ఆయన తెలిపారు. అందుచేత మనకు కూడా ఎక్కువ సొమ్మును యిచ్చి సమానత్వాన్ని లాటించాలని ఆయన కోరారు.

రాష్ట్రంలోని గ్రామీణ పరిశ్రమలు పని చేసే తీరును గురించి పరిశీలించడానికి ఒక లిపిత్య సంఘాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

ప్రభుత్వ ఋణాలు

భారతదేశపు ఆర్థిక విధానం— దానితో పాటు ద్రవ్యస్థితి తీవ్ర పరిణామంలోపడింది. ఇంతవరకు మూడు ప్రణాళికలు అమలు జరిగినవి. వాల్గవ ప్రణాళిక రెండవ సంవత్సరములో నడుస్తున్నాం. భారతదేశపు జాతీయాదాయం 1965--66 లో ఈ నాటి ధరల మనుసరించి 20250 కోట్లుగా వుంటే 1966—67 లో 22900 కోట్లుగా తాత్కాలికంగా అంచనా వేశారు.

ఇంతవరకు జరిగిన ప్లానులకు ఈ క్రింది విధంగా పెట్టుబడులు పెట్టడం జరిగింది.

ప్లాను	ప్రభుత్వరంగం	ప్రయివేటురంగం	మొత్తం
మొదటి ప్లాను	1560	1800	3360
రెండవప్లాను	3650	3100	6750
మూడవ ప్లాను	6300	4100	14407
నాల్గవ ప్లాను	13500	7750	21350

ఈ ప్లానులలో నాల్గవది రెండవ సంవత్సరం నడుస్తున్నది. ఈ ప్రణాళికల వ్యయంకై ద్రవ్యవనరులు అనేక రకాలుగా సేకరింపబడినవి. దేశంలో పన్నులభారం పెరిగింది. ఆ ద్రవ్యంలోనూ పెట్టుబడులు కూడా దేశంలోనూ: విదేశాలలోనూ తెచ్చుకోవడం జరిగింది. ఆ విధంగా తెచ్చిన వివరాలు యివి:

ద్రవ్యాధారాలు — కోట్ల రూ.

ప్లాను	దేశంలో	విదేశాలలో
1 వ ప్లాను	1771	189
2 వ ప్లాను	3623	1049
3 వ ప్లాను	6175	2455
4 వ ప్లాను	11300	4700

అమెరికానుండి వచ్చిన పి. యల్. 480 క్రింద 1967 మార్చి చివరవరకు 1691 కోట్ల రూపాయలు చెల్లించడంవల్ల అది మన అనుదినోపయోగానికి లభించకుండా అమెరికన్ ప్రభుత్వవశంలో మన రూపాయలు నుండిపోయినవి.

దేశపు ద్రవ్య మార్కెటులో అటు కేంద్ర ప్రభుత్వం, యిటు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలనుండి ఋణాలు ప్రకటించి తీసుకుంటున్నవి. ఇవి రిజర్వు బ్యాంకు ఆమోదంతో ప్రకటించడం జరుగుతుంది. ఈ ఋణాలు నిధులు పుంచకుండా తెచ్చిన ఋణాలు 1967 మార్చి 51 నాటికి 13.88 కోట్లున్నవి. ఈ ఋణాలకు వడ్డీ, క్రింద ప్రతి సంవత్సరం 28 కోట్ల 78 లక్షలు చెల్లిస్తున్నాం.

మనం చెల్లించవలసిన ఋణాలు ఈ క్రింది బట్టీకలో విధంగా వున్నవి:

ఈ సంవత్సరం కేంద్రప్రభుత్వం రెండురిస్తున్నా మనం తెచ్చుకున్ని (బోనస్ (డాప్పు) 54.48 కోట్లు రిజర్వు బ్యాంకునుండి చేబదులు తెచ్చుకున్నాం. ఈ నాడు 10

4 ప్లానులు (కోట్ల రూపాయలలో)

ప్లాను	ప్రభుత్వరంగం	ప్రయివేటురంగం	మొత్తం
మొదటి ప్లాను	1560	1800	3360
రెండవప్లాను	3650	3100	6750
మూడవ ప్లాను	6300	4100	14407
నాల్గవ ప్లాను	13500	7750	21350

కోట్ల ఋణం ప్రభుత్వం ప్రకటించింది. మన గణాంక శాఖవారి అంచనా ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జాతీయాదాయం నేటి ధరలు ప్రకారం 1965--66 సంవత్సరానికి 1329 కోట్ల 49 లక్షలు వుంది. అంటే ఇలకు 343 రూపాయలు అన్న మాట.

ఆంధ్ర అవతరణనాటినుండి మనరాష్ట్రములో ఎన్నిన రిసిన్యా ఆదాయం రిసిన్యా వ్యయం, పెట్టుబడి వ్యయం ఈ విధంగా వుంది.

ఆంధ్రప్రదేశ్ ఆదాయ వ్యయాలు (కోట్ల రూపాయలలో)

సంవత్సరం	రెవిన్యూఆదా	రెవిన్యూవ్యయం	పెట్టుబడివ్యయం
1953—54 (62)	11.29	12.43	2.17
1954—55	21.38	24.89	12.03
1955—56	—	—	—
1956—57	47.25	51.94	24.16
1957—58	62.33	55.11	25.28
1958—59	67.52	63.42	24.71
1959—60	81.94	74.63	26.13
1960—61	85.29	84.98	31.10
1961—62	85.77	90.64	33.20
1962—63	112.88	108.34	34.15
1963—64	133.36	125.71	33.78
1964—65	142.69	138.25	43.42
1965—66	151.79	159.57	68.67
1966—67	171.43	185.84	49.21
1967—68	171.66	184.42	40.15

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక ద్రవ్య స్థితి నేటి ఆర్థిక—ద్రవ్య శాస్త్రాల మనుసరించి చాలా పొష్టవంగానే వున్నదనే పై లంకెలు రుజువు చేస్తున్నవి. ఈ పై వ్యయంలో దేశంలో నడిచిన సంవత్సర ప్రణాళికలకు ఇతర రాష్ట్రాలలోఏలానే మూడు ప్రణాళికలు సాగినవి. ఈ మూడు ప్రణాళికలలోనూ దేశంలో ప్లానుదు విధంగా నడిచినవో ఆ పద్ధతిపై కార్యక్రమాలు సాగించింది. ఈ ప్రణాళికలకు నమ్మలు వేసింది. కేంద్రంనుండి నిధులు సాధించింది. ఆ నమ్మలు తెచ్చింది. నేటి వరకే అమ్మలు ప్రకటించి ప్రజలనుండి తెచ్చింది. ఆ విధంగా ఈ మూడు ప్రణాళికలకు ఈ విధంగా వ్యయం చేసింది.

ఆంధ్రప్రదేశ్

ప్లాను	కోట్ల రూ.
1 వ ప్లాను	
2 వ ప్లాను.	
3. వ ప్లాను	347.00
4 వ ప్లాను	522.00
1966—67 ప్లాను	69.27
1967—68 ప్లాను.	74.84
" కేంద్ర నిర్మాణం	68.98

ఆంధ్రప్రదేశ్ నాల్గవ ప్రణాళిక 1000 కోట్లకు వుండాలని మొదటగా అనుకొన్నాం. చివరకు 750 కోట్లకు ప్రభుత్వం తయారు చేసింది. అందులో నాగార్జునసాగర్, శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టుల వ్యయం ప్రణాళిక మొత్తానికి లతితంగా వుండవలెనని సూచించింది. చివరకు యిప్పుడు 522కోట్లకు దిగింది. ఈ నాల్గవ ప్రణాళిక రూపం పంచవర్ష ప్రణాళిక కాకుండా వార్షిక పంచప్రణాళిక లాగా తయారయింది. 1966—67వార్షిక ప్రణాళికలో 79.25కోట్లు అంచనాఉంచాం. దీనిని 94.38 కోట్లకు నాగార్జునసాగర్ శ్రీశైలం, పోచంపాడు, కొత్తగూడెం ప్రాజెక్టుల దృష్ట్యా పెంచడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం సహాయం 61.25 కోట్లకు మాత్రమే లభించింది. స్వరాష్ట్రమే నిధులు భరించవలసి వచ్చింది. ఈ సంవత్సర ప్రణాళిక 94 కోట్లుగా అంచనాం. తాత్కాలిక బడ్జెటులో 70.23 కోట్లకు దిగింది. జూన్ బడ్జెటులో 74.87గా పెంచారు. తిరా కేంద్రప్రభుత్వపు 1967--68 వార్షిక ప్రణాళికలో అది 68.78 కోట్లు కుదించివేశారు. ఇందులో కేంద్ర సహాయం 57.50 కోట్లు వుంటుందని అంచనా వేశారు. అది అంతా వచ్చేటట్లు కనిపించడం లేదు. పోనీ బ్రాప్టుగా తీసుకున్న 54.49 కోట్లు యిస్తేనే గాని తామేమీ యివ్వ బోమని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయి బెదిరిస్తున్నారు. రాష్ట్రపరంగా వున్న అన్ని ద్రవ్యవనరులు కేంద్రం కైవశం చేసుకుంది. రోజురోజుకు పెరిగిపోతున్న జాన్పోలేషను లాభాలు రాష్ట్రానికు నాటా లేకుండా రాజ్యాంగం ద్వారా నిషేధించివేశారు. ఇక రాజీనామాలో 75 శాతం యిస్తారు కదా అంటే 580 కోట్ల రాజీనామా నగదేతరకు గురి అయింది. నిజంగా 580 కోట్ల రాజీనామా నగదేతరకు పెట్టుకొని, 1600 కోట్ల పి. ఎల్. 480 క్రింద అమెరికా వారి హస్తగతం చేసి, ఆహార ధాన్యాలకు ఏటా 300కోట్ల రూపాయలు విదేశాలకు వంపుతూంటే దేశ ద్రవ్యస్థితి యేమి బాగా పడగలదు? అర్థం ప్రాణం ఆచార్య వారి స్వదేశం అప్పట్టు కేంద్ర ప్రభుత్వపరం అయివున్న రాష్ట్రాలు రూపు చేలగుంటలేవు ఎంత సేపటికి భూమి కొద్దు, అప్పులు పన్నులలో సామాన్యజనం నలజాలుపుతున్నారు

ఈ ఋణాల విషయంలో ఉన్నవారు ముందుకు రావడం అవసరం. ప్రభుత్వం లోనలకు విరాళాలంటే అన్ని డిపార్టుమెంటు అనగా ఇనుప బోరి వృద్ధ పెట్టి చివరకు మధ్య దళారీలకు తాడలు అప్పచెప్పి, కాకులను కొట్టి గద్దలకు వేసే, పనుళ్ళు విధానం ఆపివేయాలి. లేకపోతే ఈ విరాళాల వసూళ్ళు, అంతగొండితనానికి, అశ్రితపక్షపాతానికి, నైతిక పతనానికి, అధికార దుర్వినియోగానికి దారి యేయవచ్చునవి. పట్టణ ముగ్గురం మూలంగా ధరల పెరుగుదలయినట్లుగా, ప్రణాళిక విరాళాలు మూలంగా బ్లాక్‌మార్కెటు వ్యాపారులు, భూస్వాములు దొంగ ధనాన్ని ఆటట్టివేశారు. ఈ సందర్భంలో అది బయటికి రావాలి. అది జరిగితే ఈ నాటి ధరల పెరుగుదల కొంత అరికట్టబడుతుంది. వారుక పన్నులు సమానుడికి లభిస్తవి. అధికారులు. సంఘములు, ప్రజలు అందరూ పాలుకోవాలి. ఆ విధంగా ధనం పేరి వున్నవారు ప్రణాళిక అభివృద్ధికి సహాయపడి తగు దేశభక్తిని ఋజువు చేసుకోవాలి. వడ్డీ కూడా బాగానే పెంచారు. 3/4 శాతం నుంచిచే. నాగార్జునసాగర్ పని ఇప్పటికే కావాలి. 20 లక్షల ఎకరాల పరిధిలో పచ్చే రెండు సంవత్సరాలలో సాధించగల అవకాశం వుంది. విశాఖ పిత్త లవుతుంది. పోచంపాడు ప్రాజెక్టులో తెలంగాణ సస్యశ్యామలం కావాలి. శ్రీశైలం, పాలమూరు సీరలు, పిల్ల చిక్కి ప్రాజెక్టులు పూర్తి చేసి పారిశ్రామిక, వ్యవసాయాలకు అభివృద్ధికి తోడుగ కలిగి వాలి. అందరూ ఆంధ్రప్రదేశ్‌లోని సామాన్యులు, ప్లాను వల్ల ప్రయోజనం పొందిన రైతులు, అధిక ధరలతో లాభాలు పొందిన వ్యాపారస్తులు ముందుకు రావాలి. అందుకు ప్రభుత్వం చక్కని, సిరుద్ధాన్ని, అధికార దర్పాన్ని వినియోగించి దాగిన, పోగుల్గుతున్న ధనలక్ష్మిని దేశ సంపదగా మార్చాలి. ఇదే నేటి ప్రభుత్వ కర్తవ్యం.

— — ఆంధ్ర — —

ద్రావిడభాషా సదస్సు

డిసెంబరులో అన్నామలై విశ్వవిద్యాలయం నిర్వహణ

అన్నామలైనగర్, సెప్టెంబరు 9 : ద్రావిడ భాషలపై పద్నా డిసెంబరు ఆఖరు వారంలో అన్నామలై విశ్వవిద్యాలయంలో చెందిన భాషల ప్రత్యేక అధ్యయన కేంద్రం వారు ఒక గోష్ఠిని నిర్వహిస్తున్నారు. ఇటువంటి గోష్ఠి జరగడం యిదే ప్రథమం.

మూడు రోజులపాటు జరిగే ఈ ద్రావిడ భాషలపై గోష్ఠికి పదిమందికి పైగా భారతీయ పండితులు, 12 మంది దాక విదేశీ భాషా వేత్తలు హాజరవుతారు.

డాక్టర్ వి. సు. బహ్మణ్యన్, (కేరళ యూనివర్సిటీ), డాక్టర్ ఎస్. భట్టాచార్య, (భారత ప్రభుత్వ ఆదిమానవ శాస్త్రం— అంతరాజ్యశాఖ), కాలిఫోర్నియాకు చెందిన ప్రొఫెసర్ ఎం.బి.ఎమెనో, జెకోస్లావేకియాకు చెందిన డాక్టర్ కామిల్ జెవెలెబిల్, ఆక్సుఫర్డుకు చెందిన థామస్‌బరో మున్నగు వారు యీ గోష్ఠిలో పాల్గొనే సమూహంలో ఉన్నారు.

ద్రావిడ భాషలను శాస్త్రీయమైన క్రమ పద్ధతిలో అభ్యసించుటమును ప్రోత్సహించుటం ప్రధాన లక్ష్యంగా యీ గోష్ఠి నిర్వహిస్తున్నారు.

— — ఆంధ్ర — —

పాక్ చైనాలపై వైఖరి మారాలి

బలరాజ మధోక్ విజ్ఞప్తి

లూధియానా, సెప్టెంబరు 11 : చైనా, పాకిస్తాన్‌లకు సంబంధించినంత వరకు మన విదేశాంగ విధానంలో తీవ్రమైన మార్పులు చేయవలసిందని, భారతీయ జనసంఘం అధ్యక్షులు శ్రీ బలరాజ మధోక్ మొన్న రాత్రి యిక్కడ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

పక్కూనిస్తాన్ ఉద్యమాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగాను బలపర్చాలని, ఫార్మోజాలో చాంగ్‌కైషేక్‌ను బలపర్చాలని ఆయన సూచించారు.

లేఖలు

ఏడు కొండలవాడి దర్శనం : ఒక అనుభవం

అల్మా!

తిరుపతిదేవుని చూద్దామని ఒకసారి వెళ్ళాను. ఆ రోజున వాన చినుకులు పడినాయి. నాలో పాటు ఇద్దరు మిత్రులున్నారు. ధర్మస్థితం దొరకలేదు. తలొక రు 1—50 యిచ్చి ఒక హోటలు మిద్దె మీద పడుకున్నాము. పత్తిడి ఎలాటిది. తెల్లవారి బస్సుస్టాండు క్యూకు పోయినాము. పందలుపైగా జనం అప్పటికే వున్నారు. రట్టా, పెట్టె లేని ఒంటరివాళ్ళు ప్రత్యేకంగా పుస్కాగొట్టి ముందుకు నేలుతున్నారు. కొందరు లంచమిచ్చి, మరికొందరు డాబుమీద ఉద్యోగుల సిఫార్సు మీద చేరుతారు. మేము పైకి చేరేటప్పుటికి మధ్యాహ్నం 2 గం.లు అక్కడ మళ్లీ సత్రం కోసంటా. నాతోటి మిత్రులు వైద్య సత్రానికి చేరారు. నేను ఆకులం వాళ్ళారు. పూ అనమన్నారు. ఎలాగో అవస్థ నుండి బయట పడదామని అక్కడదాకా పోయాగ. సత్రం మనిషి మూడు ఇద్దరన్నారే ఈ మనిషి ఎవరు అని ప్రశ్నిస్తే నేను బయటే ఉండిపోవాల్సి వచ్చింది. ఆ తెల్లవారి గుడికి పోయాము. ఆ రోజు దర్శనభాగ్యం లేదట. రుసుం 1—00 దిగంబర దర్శనమట ఇదా పెద్దుపుంది పస్తారట. ఆ రోజు శ్రీ సింహవరెడ్డి జన్మదినమని ఏతెంచారు. ఆయన దేవుణ్ణి దర్శించటానికి 10—30 గంటలైంది. అంతవరకు కూర్చుని, నిలుచుని యమయాతనలను భవించారు జనం. తర్వాత 2 గం.కే క్యూ పూర్తి అంది. మధ్యలో విడుగు చెందినవాళ్లు గోవిందా అంటూ ముందు వరసలో దూకుతూ ఉంటారు. కనక కాలమంతా నాయకులు, సినిమాలవాళ్ళు, పెద్దమొత్తాలు యిచ్చేవాళ్లకు విడిగా పడుకుండా అందరిని ఒకేసమయాన పంపితే బాగుపడుతుంది.

(గుంటూరు) పి. సాంబయ్య

x

హిందీ టీచర్స్ ట్రేనింగ్ పరీక్షఫలితాలు

అల్మా!

హిందీ పండితుల ప్రభుత్వపు ట్రయినింగు పరీక్షలు మే మాసములో జరిగినవి. దాదాపు నాలుగు మాసములయినను ఫలితాలు ప్రకటింపబడలేదు. అర్హత పొందిన హిందీ పండితుల నిరాశ, నిరుత్సాహములు వర్ణనాతీతం సంచుకొన్నవి. అన్ని జిల్లా పరీక్షలలో ఇంటర్‌వ్యూలు ముగిసి పోయినవి. ట్రయినింగ్ పరీక్ష ప్యాసుకానిదే ఉద్యోగము లభ్యమయినదేమో. ట్రయినింగ్ పొంది కూడ మీరు నిరుద్యోగ ప్రపంచమున సంచరించుచున్నారు. కాబట్టి యిప్పటికైన సత్వరముగా పరీక్ష ఫలితాలు ప్రకటించి హిందీ పండితుల నిరాశ, నిరుత్సాహములను తొలగించి ప్రోత్సహించవలయునని ప్రార్థించుచున్నాను.

(నెల్లూరు) షేకు జాఫర్.

టెక్స్టైల్ టీచర్స్ సర్టిఫికెట్ కోర్సు

అల్మా!

టెక్స్టైల్, నీవింగ్, డ్రాయింగ్, టి.టి.సి. (టెక్స్టైల్ టీచర్స్ సర్టిఫికెట్) పరీక్షలు వంద ఏళ్ళరాకి రెండు పార్టులయినా నిర్వహించాలి. పార్టులు సంవత్సరానికి ఒకేమారు నిర్వహించుచున్నారు. దీనివలన అభ్యర్థులకు నిరాశజనకంగా ఉంటున్నది. ఒకసారి తప్పిన అభ్యర్థి సం.రాలు నిరుద్యోగియై సతమతమవుతూ ఉండవలసివస్తున్నది. వీరికి అప్పాయింట్ మెంట్ ఆర్డర్లు దుర్లభము. టెక్స్టైల్ సబ్జెక్టు ప్రాముఖ్యతను పరిగణించి మార్గం లేక అభ్యర్థులు నిరాశచెందుచున్నారు. టెక్స్టైల్ శాఖాధికారులు యోచించి అభ్యర్థులకు తగిన మార్గదర్శకము చూపవలసిందిగా కోరుచున్నాను.

(కేస్లా) ... పారిబాబు
(టెక్స్టైల్ ఆంధ్ర ... అకాడమీ)

ఈ జిఫ్ లో వివిధ దాడుల నుంచి రక్షణ

కెనడా, సెప్టెంబరు 10: వివిధ దాడుల నుంచి రక్షణకు ఉపయోగపడే కందకాలను త్రవ్వడానికి, తదితర రక్షణం ఏర్పాట్లకు ఎక్యులర్ లిబ్రిక్ ప్రభుత్వం 1 కోటి డాలర్ల కొత్త ప్రణాళిక ఒకదానిని నేడు ప్రారంభించింది. ఈ విషయం అధికారయుతంగా ప్రకటించబడింది.

** దినఫలం **

నూతన వ్యవహారాలకు: సెప్టెంబరు 12 మంగళవారం—సాయంత్రం గం 6—52 వరకు తిథి పంచదికాలు. సాయంత్రం గం 6—13 వరకు నక్షత్రం పంచదికాలు. తరువాత పంచది కాదు. 13 బుధవారం—తిథి పంచది. సాయంత్రం గం 6—22 వరకు నక్షత్

★ మార్కెట్ ధరలు ★

హైదరాబాదు మార్కెట్

హైదరాబాద్, సెప్టెంబరు 11 కె. ఎయ్. వీరాకోరాం అండ్ కంపెనీ, ఉస్మాన్‌గంజ్ హైదరాబాద్.

1. తెల్ల జొన్నలు	
2. పసుపు జొన్నలు	
3. పచ్చ జొన్నలు	
4. పసుపు	240—257
5. కందులు	130—136
6. ఎర్రకందులు (చివుడు)	120—125
7. పెసలు	119 — 120.
8. మినుములు	167—172
9. అలసలు	—
10. శనగలు	170—172
11. ఉలవలు	68—72
12. బెల్లము	170—200
13. మిర్చి	190-240
14. చింతపండు	300-390
15. ఉల్లిగడ్డ	29-32
16. గోధుమలు	135 140
17. ఎర్ర గోధుమలు	—
18. పక్క గోధుమలు	—
19. తుమములు	80—85
20. నువ్వులు	180—190
21. ఆలనీ పలుకు నివ్వది.	123—130
22. ఆలనీలకు పెద్దది	180—195
23. ఆముదాలు	116—117
24. ఎలక్ట్రి నూనెలు	60—00
25. పుల్లమోపు	32.00 — 32.50
26. పెద్ద కందిపప్పు	180—184
27. చిన్న కంది పప్పు	170—173
28. మినప్పప్పు	270—275
29. పెసరపప్పు	160-163
30. శనగపప్పు	210—215
31. పిరిశనగపప్పు	210—212
32. బంకపప్పు	—
33. ధనియాలు	90—120
34. ఎలకాయ	75—85

హైదరాబాదు పెండి మార్కెట్

హైదరాబాద్, సెప్టెంబరు 11: ముత్యాల పుట్టుగారి చంద్రయ్య, వెండి బంగారం, వర్తకులు, సిద్ధియా చంచల్ బజార్, హైదరాబాద్, ఫోన్ నెంబరు 43080.

1. వెండి 1 కిలో గ్రాము రు.	368.00
2. వెండి 10 గ్రాములు రు.	3.75

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ, సెప్టెంబరు 11 విజయవాడ రీజినల్ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టర్ వేడు ఉత్పత్తిదారుల వద్ద కొనుగోలు చేసిన 8.9.67 నాటి లోకు ధరలు (ఒక్కొక్కటాల్ 100 కిలో గ్రాములు లేక 220 పౌండ్లకు)

ధాన్యం

రకములు	క్రొత్తవి	75 కి.	100 కి.
విజయవాడ	రు.	37.13	49.50
కృష్ణా కాకినాడ		37.13	49.50
బి.ఇ.టి. 24	చిత్తూరు	37.13	49.50
తుక్కులు :			
విజయవాడ		31.13	41.50
తాడేపల్లిగూడెం		31.13	41.50
కాకినాడ		31.13	41.50
ఆముదాలవలస		—	—
పప్పుకు కాటుకలు			
తాడేపల్లిగూడెం		34.13	45.50
కాకినాడ		—	—
పప్పులు :			
ఆముదాలవలస		—	—
మొలకొలుకులు			
నెల్లూరు		37 13	49.50
బి. ఇ. టి. 24			—

మిల్లు బియ్యం

రకములు	క్రొత్తవి	100 కి.
బి. ఇ. టి, 24		78.02
విజయవాడ		78.02
కృష్ణా కాకినాడ		78.02
తుక్కులు		
విజయవాడ	క్రొత్తవి	66.50
తాడేపల్లిగూడెం		66.50
కాకినాడ		66.50
ఆముదాలవలస		—
పప్పు కృష్ణా కాటుకలు		
తాడేపల్లిగూడెం		71.93
నంబర్లు : చిత్తూరు		—
పప్పులు : ఆముదాలవలస		—
మొలకొలుకులు (నెల్లూరు)		78.02

వేరుశనగ

కాయలు (విజయవాడ		108 69
గుంటూరు		—
కదిరి		—
విజయనగరం		107.50
పప్పు (విజయవాడ		162 50
గుంటూరు		—
కదిరి		—
విజయనగరం		165 33
మూడు (విజయవాడ)		312.8
గుంటూరు		—
కదిరి		—
విజయనగరం		333.33

ఆముదాలు

కందులు (విజయవాడ		125.00
గుంటూరు		—
ఆముదాలవలస		—
నువ్వులు (విజయవాడ		177.50
గుంటూరు		—
ఆముదాలవలస		—
పప్పు (విజయవాడ)		109 0
గుంటూరు		—
ఆముదాలవలస		—
తాటిపత్తి (విజయవాడ)		170 0
గుంటూరు		

జాన్సన్‌తో వెళ్లిన సమావేశం

12వ తేదీన జరిగే సూచన

న్యూయార్క్, సెప్టెంబరు 10: భారత ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ వచ్చే వారంలో ఇక్కడకు వచ్చినప్పుడు అమెరికా అధ్యక్షుడు జాన్సన్‌తో సహా వివిధ వాయకులతో విస్తృతంగా చర్చలు జరుపుతారు.

శ్రీ దేశాయ్ సెప్టెంబరు 12న జాన్సన్‌తో సమావేశం జరుపుతారు. ఆయన కామన్వెల్త్ వ్యవహార మంత్రులు సమావేశంలో పాల్గొనేందుకు ట్రినిడాడ్, బ్రిటిష్ గయానాకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ సమావేశాలలో పాల్గొనేందుకు రియోడిజనీరియో వెళ్లడానికి ముందు వాషింగ్టన్, న్యూయార్క్, హార్ట్ ఫోర్డ్, అట్లాంటాలను సందర్శిస్తారు. ఆయన వెనుజులా కూడా వెళతారు.

భారత్—అమెరికా సంబంధాలను గురించి ముఖ్యంగా భారత్‌కు ఆర్థిక సహాయం అవసరాలను గురించి వాషింగ్టన్‌లో శ్రీ దేశాయ్ చర్చలు జరుపుతారు. అలాగే మధ్యప్రాచ్యం, వియత్నాం, ఆఫ్రో ఆసియా వ్యాప్తి విరోధం సమస్యలపై కూడా చర్చలు జరగవచ్చు. అమెరికా ఉపాధ్యక్షుడు హంఫ్రే, విదేశాంగ మంత్రి రస్క్, రక్షణ మంత్రి మక్‌నమారా ప్రభృతులతో కూడా శ్రీ దేశాయ్ చర్చలు జరుపుతారు. ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు వాల్టర్ ఫిస్క్‌తో కూడా ఆయన సమాలోచనలు జరుపుతారు.

—:o:—

గాంధీజీ మార్గంలో కుటుంబ నియంత్రణ

డాక్టర్ వి. కె. ఆర్ వి రావు సూచన

లక్నో, సెప్టెంబరు 10: ఆత్మ సంయమనం ద్వారా కుటుంబ నియంత్రణను సాధించి పరిమిత కుటుంబాలను అభివృద్ధి చేయాలన్న గాంధీజీ మార్గాన్ని అనుసరించాలని, యువత చేసినట్లయితే భారతీయ సమాజంలో నైతిక వ్యవస్థ పరిరక్షణ సంభవమని కేంద్ర రవాణా, నౌకా వాణిజ్య శాఖ మంత్రి డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు నిన్న ఇక్కడ చెప్పారు.

లక్నో విశ్వవిద్యాలయంలోని జనాభా సమస్యల పరిశోధన కేంద్రం తొలి సంస్థాపక వార్షికోత్సవాలకు డాక్టర్ రావు ప్రారంభోత్సవం చేస్తూ, జనాభా నియంత్రణను ఆర్థిక, వస్తు లాభాల దృష్టిలోనే చూడకూడదన్నారు.

పెద్ద కుటుంబం సాంఘికంగా, నైతికంగా పరిణామాన్ని అభివృద్ధిని ప్రజలలో కలుగజేయాలని ఆయన చెప్పారు.

బాల బాలికల వివాహ వయస్సును పెంచడం కోసం శాసనం చేయాలన్న ప్రతిపాదన గురించి డాక్టర్ రావు ప్రస్తావిస్తూ, దీనివల్ల, కొంత పరిణామం ఉన్నా ఆశించినంతగా ప్రయోజనం పుండదని నిర్వచించి, శిక్షలు, జరిమానాలు మొదలైనవి ఏ మాత్రం సహాయకారులు కావని అన్నారు.

లెనిన్‌గ్రాడ్‌లో లంచగొండితనం

లెనిన్‌గ్రాడ్, సెప్టెంబరు 11: లెనిన్‌గ్రాడ్‌లోని రవాణా సంస్థలలో లంచగొండితనం విపరీతంగా వ్యాపించి వున్నదని, డ్రైవర్లు, కండక్టర్లు, పౌకానికులు, తుదకు కమ్యూనిస్టు పార్టీ సభ్యులు కూడా లంచగొండితనానికి దిగారని "లెనిన్‌గ్రాడ్‌స్కాయా ప్రవ్దా" పత్రిక వెల్లడించింది.

అనుభవశాలి అయిన ఒక డ్రైవరు ఈ పరిస్థితి చూసి విసుగుపుట్టి పత్రిక కార్యాలయానికి వచ్చి, జరుగుతున్న ఉదంతాన్ని తెలియ చేశారు.

ప్రభుత్వ సీటులో ఉద్యోగం సంపాదించడం కోసం లారీ గారాజ్ అధికారికి మూడు రూబుళ్లను (రూ. 25) ముట్టజెప్పిన లారీని పొందడానికి 30 రూబుళ్లను (రు. 250) ముడుపు చెల్లించవలసి ఉంటుందని డ్రైవరు తెలిపాడు.

అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో క్షామపరిస్థితులు

ప్రభుత్వానికి శాసనసభ్యుల విజ్ఞప్తి

అనంతపురం, సెప్టెంబరు 10: అనంతపురం, చిత్తూరు జిల్లాలలోని కొన్ని తాలూకాలలో వర్షాలు లేక క్షామ పరిస్థితులు ఏర్పడినవి. తిండిగింజలు దొరకక ప్రజలు తడబడుతున్నారు.

అనంతపురం జిల్లాలో మెట్టలో సరళరాకు ఉత్పత్తి చేయవలసినదిగాను, శింగనమల నియోజకవర్గం, గుత్తి తాలూకా గ్రామాలకు దొరకుణాలను పంజూరు చేయవలసినదిగాను రాష్ట్ర పౌర సరఫరాల మంత్రికి శాసన సభ్యుడు శ్రీ కె. సి. రంగయ్య సెట్టి విజ్ఞప్తి చేశారు.

ఆయన తమ విజ్ఞాపనలో యిలా తెలియ చేశారు: "శింగనమల నియోజక వర్గంలోను, గుత్తి తాలూకాలోను వర్షాలు లేక రెండు నెలల క్రితం వేసిన పైర్లు ఎండిపోయినవి. వ్యవసాయ కార్యక్రమాలు ఏవీ జరగడంలేదు. ఆహార ధాన్యాల కొరతవల్ల ప్రజలు చాల బాధ పడుతున్నారు. వర్షం ఏడేసి మూడు నాలుగు నెలల తరువాత 4 అణాల పంట మాత్రం పండుతుంది. అంతే గాకుండ అల్లాలో మెట్టలో సరళరా చేయడం లేదు. కనుక పేదల బాధలను నివారించేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను".

చిత్తూరు జిల్లా, కుప్పం నియోజకవర్గం శాసన సభ్యుడు శ్రీ డి. వెంకటేశం యిలా వ్రాస్తున్నారు:

"కుప్పం తాలూకాలో గత రెండు మాసముల నుండి అనావృష్టి వలన పంటలు పూర్తిగా దెబ్బతిన్నవి. మెట్ట పైరులు పూర్తిగ దెబ్బతినుటచే రైతులందరు నిస్సహాయ స్థితిలో నున్నారు. చుట్టుప్రక్కల గల చెరువులన్నియు యింకి పోవుటచే పశువులకు త్రాగుటకు పైతము నీరు కరవైనది. బావుల విషయమిక చెప్పనవసరములేదు. క్షామదేవత యీ ప్రాంతమంతయు తాండవించుచున్నది. ఇటీవల యీ నియోజక వర్గ మంతయు పర్యటించగా వాస్తవిక పరిస్థితులు కండ్లకు గట్టినట్టు గోచరించినవి. రైతులంతా మంచియు తమ పరిస్థితి చాల శోచనీయముగ నున్నది. చౌక డిపోలయందు అమ్మబడుచున్న సరకులు మాసపులు తినుట కర్హమైనవిగా లేవు. అట్టి సరకులు 1 కిలో రూ. 1—00 చొప్పున అమ్మబడుచున్నవి. విధిలేక ప్రజానీకము వాటిని తీసుకొని పోవుచున్నారు. కుప్పం ఆంధ్రరాష్ట్రమున హగరు మహా ప్రాంత మగుటచే బిల్లా అధికారులు గాని, మంత్రులు గాని యీ ప్రాంతమును పర్యటించి, యిచ్చటి పరిస్థితులు పరిశీలించక పోవుట చాల చింతించదగిన విషయము. బీద ప్రజానీకము క్షామ దేవతకు గురియై పోరును రాష్ట్రమునకు వలస పోవుచుండుట చాల బాధ కలిగించు విషయము. ప్రభుత్వము వెంటనే ఈ ప్రాంతమునకు క్షామప్రాంతముగా ప్రకటించి, క్షామ నివారణ కార్యక్రమములు ప్రారంభించి, యిచ్చట రాష్ట్రమునకు వలసపోవుట తప్పించ కోరుచున్నాను. ముఖ్య కేంద్రములలో గంజి కేంద్రములను స్థాపించి, బీద ప్రజానీకమునకు తోడ్పడవలెనని కోరుచున్నాను. భూమి శిస్తు, బుణములు వసూళ్లను వాయిదా వేయవలెను. చౌక డిపోలందు సరకులు, బియ్యము సరిగమ్మిన ధరలకు అభించునట్లు ప్రభుత్వము చర్య తీసుకొనవలెను. ప్రభుత్వము క్షామ నివారణకు తీసుకోవలసిన చర్యలు వెంటనే తీసుకొని బీద ప్రజానీకమునకు తోడ్పడ గలదని విశ్వసించుచున్నాను."

'దేశంలో సాంకేతిక పరిజ్ఞాన లోపం లేదు'

కేంద్ర ఉక్కుమంత్రి డా॥ చెన్నారెడ్డి ఉద్ఘాటన

హైదరాబాదు సెప్టెంబరు 10:

దేశీయమైన పరిజ్ఞానంపై ఆధారపడి యంత్రాలతో ఉక్కు కర్మాగారం నిర్మించుకుంటాము అన్న ప్రభుత్వ విభాగంపై కృతనిశ్చయంతో నిలబడి వుండటం జరిగింది అని కేంద్ర ఉక్కు మంత్రి డా॥ చెన్నారెడ్డి యిక్కడ వివరించారు.

పశ్చిమ జర్మనీ యీ రూర్కెలా కర్మాగారం విస్తరణకై పెట్టిన షరతులను ఎదుర్కొని కర్మాగార విస్తరణకు అధికాంశం స్థానిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుటానికే నిశ్చయించుకున్నారని కేంద్రమంత్రి తెలిపారు.

డాక్టర్ చెన్నారెడ్డి "దేశంలో సాంకేతిక పరిజ్ఞానానికి లోటు ఏమీ లేదు" అని కూడా స్పష్టం చేశారు.

అందుకనే ఆంధ్రప్రదేశ్ పూర్‌లోని హెవాల్ యూనిట్‌కు కనీసం దేశీయ సాంకేతిక సైన్సు ఇంజనీర్లను వాడుమని ప్రభుత్వం కోరిందని మంత్రి వివరించారు. దేశంలో ప్రాథమిక నిర్మాణ సంస్థలు తమంత తాము చేయగల దమ్మూర్ సంస్థలాంటి సంస్థలున్నాయని సాంకేతిక నిపుణులంటే సేంద్రియ అన్నారు.

కేంద్రమంత్రి నేడిక్కడ హైదరాబాద్ ఇంజనీర్ల సంఘం 18 వ వార్షికోత్సవాన్ని ప్రారంభిస్తూ పై విధంగా అన్నారు.

డాక్టర్ చెన్నారెడ్డి దేశంలో, ప్రభుత్వ రంగంలోని, ప్రయివేటు రంగంలోని సాంకేతిక నిపుణులను తీసుకుని ఒక 'మండలి'గా రూపొందించి, వారి శక్తి సామర్థ్యాలను బాగా వినియోగించ నీలవుతుంది. ఈ 'మండలి' యొక్క సేవలను విదేశీ సహాయానికి కూడా వాడుకోవచ్చును అని మంత్రి అన్నారు.

మద్రాసు రాష్ట్రానికి విద్యుచ్ఛక్తిని అక్కడ (ఆటుకు పిన్లను చేయుటలేదని వైదేశి ప్రాజెక్టు సప్లయిరూకుండా అరెట్టుటకు చర్యలు తీసుకోలేం జరుగుతుందని డాక్టర్ చెన్నారెడ్డి చెప్పారు.

కేంద్రనిర్వహణ క్రింద పనిచేస్తున్న వైదేశి ప్రాజెక్టు విద్యుత్తుత్పత్తి యూనిటు ఒకటికి 5.9 పైసలుకాగా మద్రాసు ప్రభుత్వానికి 5.1 పైసలకు సప్లయిచేయబడు తున్నదని, దామోదర్ లోయ యిరుకు కాలదాల వలన యీ సంవత్సరం రు.6 కోట్లు నష్టం వచ్చిందని ఆయన తెలిపారు.

వైదేశి ఉత్పత్తి స్థోమతను 400 మెగావాట్లనుంచి 600 మెగావాట్లకు పెంచాలని సంకల్పించటం జరిగిందనీ, పశ్చిమ రాష్ట్రాలకూడ విద్యుత్ సప్లయిచేసే విధంగా కూడ పరిశీలించటం జరుగుతుందనీ ఆయన అన్నారు. ప్రభుత్వ రంగంలోని సంస్థలలో మితిమీరిన సప్లయిలు రావటంవలనే ఇంత సహించరాని పరిస్థితి ఏర్పడింది. కొన్నింటిలో పచ్చిమ్మట్టం వలన ప్రభుత్వరంగం సంస్థలలో ప్రజలకు నిత్యావసం పోతున్నది. చిన్న పూరు ఒక ఏడాదిలో రు. 11 కోట్లు నష్టం భరించవలసి వచ్చింది. సమర్థవంతమైన చేయకుండా ప్రభుత్వరంగమనగా అమలు పరంగా పూర్తిగా పనిచేయటం ఎలా వీలవుతుంది? ప్రైవేట్ రంగాన్ని సమర్థించే హక్కు ఎక్కువ వుంటుంది? అని ఆయన ప్రశ్నించారు.

సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు మాట్లాడుతూ, నిర్మాణాల వ్యయాన్ని పరిమితం గానూ భవిష్య నిర్మాణ వ్యయాన్ని పరిమితం మరియు పరంగా తగ్గించే పద్ధతులు ఆలోచించాలని ఇంజినీర్లను కోరారు.

సృష్టి సుందేంతవరకూ భవనాలు పుండా లనేట్టుగా నిర్మాణాలపై నిషేధం, ఉక్కు, సిమెంటుగా భవన, పునర్నిర్మాణం చేయ నాలు కొనుగోలుచేయడం నిర్మాణ భవనాలను ఉక్కు సిమెంటు వినియోగించటం అవసరమని, ఇంజినీర్లు ఈ విపరీత వ్యయాన్ని అరికట్టి వుండవలసిందనీ శ్రీ రాజు అన్నారు.

దేశాభివృద్ధిలో ఇంజినీర్లు, టెక్నీషియన్‌లు, చేయవలసిన పనివారిలో వుండనీ, అన్ని సమస్యల పరిష్కారంకోసం రాజకీయ రంగంలోని వ్యక్తులపై ఆధారపడే ధోరణి శోచనీయమని ఆయన పేర్కొన్నారు.

రెండు స్థానాల మధ్య ఉమ్మడి రూపం కలవ లేకపోవడమే క్షేత్రాభివృద్ధిలో ప్రాథమిక సూత్రం జీవితానికి వర్తించదనీ శ్రీ రాజు అన్నారు.

గిండీ యింజనీరింగ్ కాలేజీలో డిప్లమా కోర్సులో ఉత్తీర్ణులయిన శ్రీ రాజు మూడు తరాల్లో రాజకీయ జీవితం అంతరం యీ రీత్యానికి వివరాలు.

చైనా నిరసన

హాంగ్‌కాంగ్, సెప్టెంబరు 10: మంగోలియా అధికారులు చైనా—మంగోలియా సంబంధాలను విమర్శించేవిధంగా వ్యవహరించుకుని చైనా విద్య "లిఫ్ట్ వరకు" తెలిసిందని సమాచారం వార్తా సంస్థ వెల్లడించింది.

ఆయుర్వేద ఆసుపత్రులు

వరంగల్ సంఘం సూచన

("స్వతీయ విలేఖరి")

వరంగల్, సెప్టెంబరు 9: రాష్ట్రంలోని ప్రతి ఆయుర్వేద కళాశాలకు 50 పడకల ఆసుపత్రిని నెలకొల్పాలని దేశీయ వైద్య పట్టభద్రుల సంఘం ప్రభుత్వానికి సూచించింది.

ఈ సంఘం కార్యవర్గం లయిన్స్ క్లబ్ సమావేశం అయిలూ సందర్భంగా ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ప్రతిఆయుర్వేద కళాశాలకు అనుబంధంగా మొట్టమొదట 50 పడకలతో ఆసుపత్రిని ఏర్పాటు చేసి, ఉత్తరోత్తరా పడకల సంఖ్యను పెంచి, ఆయుర్వేదవైద్యంలో శిక్షణ పొందేవారికి తగిన సౌకర్యాలు కలుగ చేయాలని తీర్మానంలో కోరారు.

ఈ సందర్భంలో రాష్ట్రంలోనిఆయుర్వేద కళాశాల విద్యార్థులు, ముఖ్యంగా వరంగల్‌లోని లయంతిక్ట్ ఆయుర్వేద కళాశాల విద్యార్థులు సాగిస్తున్న ఆందోళనను ప్రభుత్వం గుర్తించాలని తీర్మానం కోరింది.

ఇప్పుడిది. ప్రభుత్వము వెంటనే ఈ ప్రాంతమునకు క్షామప్రాంతముగా ప్రకటించి, క్షామ నివారణ కార్యక్రమములు ప్రారంభించి, యిచ్చట రాష్ట్రమునకు వలసపోవుట తప్పించ కోరుచున్నాను. ముఖ్య కేంద్రములలో గంజి కేంద్రములను స్థాపించి, బీద ప్రజానీకమునకు తోడ్పడవలెనని కోరుచున్నాను. భూమి శిస్తు, బుణముల వసూళ్లను వాయిదా వేయవలెను. చౌక డిపోలందు సరకులు, బియ్యము సరిగమ్మిన ధరలకు అభించునట్లు ప్రభుత్వము చర్య తీసుకొనవలెను. ప్రభుత్వము క్షామ నివారణకు తీసుకోవలసిన చర్యలు వెంటనే తీసుకొని బీద ప్రజానీకమునకు తోడ్పడ గలదని విశ్వసించుచున్నాను."

బోధనా భాషా సమస్య:

ప్రాంతీయ భాషలను త్వరగా ప్రవేశపెట్టాలి

కాలక్రమానజరగకపోతే ప్రాంతీయ భాషలు నష్టపడతాయని సంబూర్ణానంద్ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10: ఇంగ్లీషు నుంచి ప్రాంతీయ భాషలకు జరిగే మార్పిడి త్వరితంగా జరగాలని తాము కోరుకుంటాము, అయితే హిందీ యేతర రాష్ట్రాలు కోరినంత కాలం కళాశాలల్లో విదేశాంతరబోధన భాషగాను, కేంద్రంలో అనుబంధ అధికార భాషగాను ఇంగ్లీషు ఉండాలని కేరళ ముఖ్యమంత్రి శ్రీ సంబూర్ణానంద్ నిన్న లోక్సభలో అన్నారు.

పట్టిక విశేషాల సమావేశంలో భాషా సమస్యపై తమ అభిప్రాయాలు తెలుపుతూ భాషాపరిధి క్రమక్రమంగా జరగాలని శ్రీ చాగ్లా చెప్పిన సిద్ధాంతం అన్నా, అట్లా జరిగే పక్షం జరిగేది హిందీయేతర భాషలేనని అయిన పేర్కొన్నారు.

హిందీ రాష్ట్రాలలో ఇంగ్లీషునుంచి హిందీకి మార్పిడి త్వరత్వరగా జరిగిపోతున్నదనీ, విశ్వవిద్యాలయాల స్థాయిలో హిందీని బోధనాభాషగా చేసేందుకు కేంద్రంలో కొట్టాలని అనాసక్తులు అభ్యర్థిస్తున్నారనీ అయిన అన్నారు.

ప్రాంతీయ భాషలకు జరిగే మార్పిడిపట్ల విద్యార్థులు, అధ్యాపకులు యితర విద్యావేత్తలు అయోమయానికి గురవుతున్నారని, ఈ పరిణామంలో యువత ప్రాంతీయ భాషలకూడా సమానమైన ప్రాధాన్యం యివ్వాలని అయిన అన్నారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నిన్న లోక్సభకు తెలిపినట్లు, ఆయన భాషాపరమైన అభిప్రాయాలు అనేకం చెప్పినట్లు తెలుస్తున్నది.

హిందీకి చెప్పిన సూచనలు యితర ప్రాంతీయ భాషలకు కూడా వర్తిస్తాయని హిందీని మరోరూపంలో రుద్దడమే కాగలదని అయిన పేర్కొన్నారు.

ప్రాంతీయ భాషలకు మార్పిడి జరగటానికి పట్టుగల పద్ధతిపై ఆయన అభిప్రాయపడు సుదీర్ఘ విశేషాలను ప్రతిపాదిస్తూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాగ్రత్తగా పన్నాలు చేస్తే అయిదేళ్లలో ప్రాంతీయ భాషల మార్పిడి యోగాన్ని ప్రారంభించ వచ్చునని అయిన జవాబిచ్చారు. ప్రారంభంలో చాలా పట్టణాల అవసరంలేదని, ఒకటి రెండు ప్రధానమైన పట్టణ కేంద్రాలు ప్రాంతీయ భాషల్లో ఉండే చాలునని అయిన పేర్కొన్నారు. పట్టణాలు ప్రాంతీయ భాషలు అయినప్పటికీ, ప్రత్యేక విషయాలు తెలుసుకునేందుకు అధ్యాపకులు ఇంగ్లీషు పుస్తకములు ఉపయోగించవచ్చునని అయిన వివరించారు.

పరిపాలనపై భాషగా ఇంగ్లీషును అల్పకాలం చేయడమనే, బోధనాభాషగా దాని నిలుపుదలకు సంబంధించిన అభిప్రాయాలు సమస్య తీవ్రమైన అయోమయత్వం వెలుగొస్తున్నదని అయిన పేర్కొన్నారు.

వివిధ విషయాలను తమ మాతృభాషలోనే బోధిస్తున్నప్పటికీ, ఇంగ్లీషుకూడా బాగా పఠిస్తుల గ్రహించేవారు, ఉర్దూ, కన్నడ, మరాఠీ వంటి వారు పున్నారని అయిన చెప్పారు.

విజ్ఞాన, వ్యవసాయశాస్త్రాలు మొదలైనవి చదువుకునే యువతీయ విద్యార్థి, అయా విషయాలపై ఎంతో విజ్ఞాన 'చదువలు' పున్నవారికి అంతర్జాతీయ భాషను కూడా నేర్చాలని అయిన అన్నారు.

ప్రాంతీయ భాషలకు జరిగే మార్పిడివల్ల విద్యార్థులు, అధ్యాపకులు యితర విద్యావేత్తలు అయోమయానికి గురవుతున్నారని అయిన అన్నారు. ప్రభుత్వ రంగంలోని సంస్థలలో విపరీతంగా సప్లయిలు రావటంవలనే యింత సహించరాని పరిస్థితి ఏర్పడింది. కొన్నింటిలో పచ్చిమ్మట్టం వలన ప్రభుత్వరంగం సంస్థలలో ప్రజలకు నిత్యావసం పోతున్నది. చిన్న పూరు ఒక ఏడాదిలో రు. 11 కోట్లు నష్టం భరించవలసి వచ్చింది. సమర్థవంతం పనిచేయకుండా ప్రభుత్వరంగమనగా అమలు పరంగా పూర్తిగా పనిచేయటం ఎలా వీలవుతుంది? ప్రైవేట్ రంగాన్ని సమర్థించే హక్కు ఎక్కువ వుంటుంది? అని ఆయన ప్రశ్నించారు.

సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు మాట్లాడుతూ, నిర్మాణాల వ్యయాన్ని పరిమితం గానూ భవిష్య నిర్మాణ వ్యయాన్ని పరిమితం మరియు పరంగా తగ్గించే పద్ధతులు ఆలోచించాలని ఇంజినీర్లను కోరారు.

సమితి సర్వసభ్యసమావేశం

సెప్టెంబరు 18న ఆరంభం

జయరాజ్యసమితి, సెప్టెంబరు 10: ఎస్సీ పూసెయా సమస్యపై తిరిగి చర్చించే నిమిత్తం సమితి సాధారణసభ సెప్టెంబరు 18వ తేదీ ఉదయం గం 10—30 (భారతకాలమానం ప్రకారం రాత్రి 8 గంటలకు) తిరిగి సమావేశం అవుతుందని సమితి ప్రధాన కార్యదర్శి ఊథాంట్ నిన్న ప్రకటించారు.

ఆయుర్వేద ఆసుపత్రులు

వరంగల్ సంఘం సూచన

("స్వతీయ విలేఖరి")

వరంగల్, సెప్టెంబరు 9: రాష్ట్రంలోని ప్రతి ఆయుర్వేద కళాశాలకు 50 పడకల ఆసుపత్రిని నెలకొల్పాలని దేశీయ వైద్య పట్టభద్రుల సంఘం ప్రభుత్వానికి సూచించింది.

ఈ సంఘం కార్యవర్గం లయిన్స్ క్లబ్ సమావేశం అయిలూ సందర్భంగా ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ప్రతిఆయుర్వేద కళాశాలకు అనుబంధంగా మొట్టమొదట 50 పడకలతో ఆసుపత్రిని ఏర్పాటు చేసి, ఉత్తరోత్తరా పడకల సంఖ్యను పెంచి, ఆయుర్వేదవైద్యంలో శిక్షణ పొందేవారికి తగిన సౌకర్యాలు కలుగ చేయాలని తీర్మానంలో కోరారు.

ఈ సందర్భంలో రాష్ట్రంలోనిఆయుర్వేద కళాశాల విద్యార్థులు, ముఖ్యంగావరంగల్‌లోని లయంతిక్ట్ ఆయుర్వేద కళాశాల విద్యార్థులు సాగిస్తున్న ఆందోళనను ప్రభుత్వం గుర్తించాలని తీర్మానం కోరింది.

ఇంగ్లీషు స్థానంలో హిందీ ప్రవేశానికి కాలపరిమితి

నిర్ణయించడం అనుచితమని కేంద్ర మంత్రి శ్రీ గుజ్రాల్ ప్రకటన

యమునానగర్, సెప్టెంబరు 10:

హిందీభాష తగినంతగా అభివృద్ధి చెందేవరకు, హిందీ రాష్ట్రేతరులు దీన్ని ఆమోదించేవరకు, ఇంగ్లీషు స్థానంలో హిందీని ప్రవేశపెట్టడానికి కాలపరిమితి నిర్ణయించడం సముచితంకాదని కేంద్ర కమ్యూనికేషన్లశాఖ సహాయమంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ చెప్పారు.

ఇన్ని ఇర్కుటి ఒక కళాశాల సభలో ప్రసంగిస్తూ సంకుచిత దోరణులను విడనాడి భాషల అభివృద్ధికి కృషి చేయవలసిందిగా హిందీ, ప్రాంతీయ భాషావాదులను శ్రీ గుజ్రాల్ విజ్ఞప్తి చేశారు.

నిర్ణీత కాల వ్యవధిలో జాతీయ భాషగా హిందీని ప్రవేశ పెట్టడానికి ముందు ప్రభుత్వ పట్టుకట్టలో హిందీ గ్రంథాలను ప్రచురించేయడం చిత్తశుద్ధితో కృషి చేయాలని అటువంటి గ్రంథాలను ఒక్కరాత్రిలో రచించడం సాధ్యంకాదని ఆయన చెప్పారు.

భాషావిధాన్ని సరిగ్గా అర్థంచేసుకోవడానికి నెహ్రూ సూచించిన త్రిభాషాసూత్రం అత్యంత ప్రయోజనకరమైనదని, ఇది దేశప్రయోజనాలకు అనుగుణమైనదని కూడా శ్రీ గుజ్రాల్ పేర్కొన్నారు.

డి. ఆర్ చవాన్ ప్రకటన

అలహాబాద్, సెప్టెంబరు 10: హైకోర్టులకు, సుప్రీంకోర్టులకు సంధాభాష అవసరమని 'ఆ సంధాభాష హిందీయే' వుండాలని కేంద్రన్యాయశాఖ సహాయమంత్రి శ్రీ డి.ఆర్. చవాన్ నిన్న బామ్‌రౌలి విమానాశ్రయం వద్ద పత్రికలవారితో మాట్లాడుతూ చెప్పారు.

ఇటీవల ఢిల్లీలో జరిగిన రాష్ట్రాల న్యాయశాఖ మంత్రుల సమావేశంలో, న్యాయశాస్త్ర విద్యలో ఇంగ్లీషుకు బదులు హిందీ ప్రవేశ పెట్టాలని హైకోర్టులు, సుప్రీం కోర్టులలో కూడా హిందీని ప్రవేశపెట్టాలని ఏకాభిప్రాయానికి రావడం జరిగిందని, ఒక్క మద్రాసు మినహా మిగతా అన్ని రాష్ట్రాల మంత్రులు దీన్ని అమోదించారని, అంతే చేత ఈరోజు కాకపోయినా రేపైనా హిందీ అంగీకరించక వలసిందేనని ఆయన చెప్పారు.

—:o:—

ఢిల్లీ విద్యార్థి ఆత్మాహుతి నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10: ఎం. ఎ.లో తృతీయ శ్రేణిని పునరుద్ధరించాలని, లేనిచో సెప్టెంబర్ 20వ తేదీన తాను ఆత్మాహుతి చేసుకోగలనని ఢిల్లీ విశ్వవిద్యాలయానికి చెందిన వ్యాయశాస్త్ర విద్యార్థి ఒకరు నేటిరాత్రి విశ్వవిద్యాలయం అధికారులకు అల్టిమేటంఇచ్చారు.

విద్యార్థి సంఘం తీసిని గురించి చర్చించి, విరక్తిగ్రేవంగా బలవదవేటట్టు తెలుస్తున్నది. శ్రీ పిలిచలనేసింగ్‌తో షేషనే ఈ విద్యార్థి జీవిత త్యాగానికి తాను పూర్తిగా బాధ్యత వహించవలసి వుంటుందని విశ్వవిద్యాలయ అధికారులు గుర్తుంచుకోవాలని విద్యార్థి సంఘం హెచ్చరించింది. సెప్టెంబర్ 20న అర్థిమటం గడువు ముగిసిన వెంటనే విశ్వవిద్యాలయం, దాని అనుబంధ కళాశాలల్లో సమ్మె జరుగుతుంది. ఈలోగా శ్రీ జోగ్ పరిశీలించి విద్యార్థులు జరిపిన తర్వాత ఒకరు 20వతేదీదాకా 24 గంటల నిరాహారదీక్ష జరుపుతారు.

అయితే అధికారులు మాత్రం విద్యార్థుల ఆందోళనను లెక్కచేయడం లేదనిపిస్తుంది శ్రీ జోగ్ పునరుద్ధరించరాదని నిర్ణయించుకున్నారని తెలుస్తున్నది.

భవిష్యత్తులో

బియ్యం మిల్లులపై ప్రభుత్వ లెవీ

తూర్పు, పశ్చిమ గోదావరి మిల్లర్ల సంఘం విజ్ఞప్తి

రాజమండ్రి, సెప్టెంబరు 10 : బియ్యపు మిల్లులపై ప్రభుత్వానికి చెల్లించవలసిన లెవీ 50 శాతంగా నిర్ణయించాలనీ, మిగతా 50 శాతం, ఆంధ్రప్రదేశ్‌లో రవాణాపై ఆంక్షలు గాని, ధరలపై కంట్రోలు గాని లేకుండా విక్రయించటానికి బియ్యపు మిల్లు లకు వదిలి వేయాలనీ, తూర్పు గోదావరి బియ్యపు మిల్లర్ల సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

సంఘం అధ్యక్షుడు శ్రీ వై. నారాయణ మూర్తి, కొంతమంది సభ్యులు, నిన్న యిక్కడ ధర్మాదాయ శాఖమంత్రి శ్రీ కుంచిరాజు రామలింగరాజును (మంత్రివర్గం ఆహార ఉపసంఘం సభ్యులు) కలుసుకుని, మొత్తం రాష్ట్రం అంతటినీ ఒకే ఆహార మండలంగా ఏర్పాటు చేయాలనీ, రాష్ట్రంలోపల ఆహార విధానాలు ఉండకుండా చేయాలనీ విజ్ఞప్తి చేశారు.

గత శనివారం అవిగిడ్డలో టివిఎస్ సహకార సేద్య బ్రహత్తర ప్రణాళికకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేశారు

ప్రాంతీయ భాషలకు విద్యాబోధ: సేన్‌హామీ

(1 వ పేజీ తరువాయి)

లుగా నిర్ణయించుకుంటున్నారని, 17 విశ్వ విద్యాలయాలలో పొట్టు గ్రాడ్యుయేట్ దశలో కూడా ప్రాంతీయ భాషలను బోధనా భాషలుగా అనుమతించడం జరుగుతున్నదని ఆయన వివరించారు.

తాను కొత్త విధానం ఏదీ ప్రవేశపెట్టలేదనీ, అమలులో ఉన్నవేనని, ఈ మార్పును సత్వరంగా తీసుకొని వచ్చే కార్యక్రమం మాత్రమే తలపెట్టడం జరిగిందని ఆయన అన్నారు.

దీనికి కాలపరిమితి విషయంలో వచ్చిన వివాదాన్ని గురించి డాక్టర్ సేన్ ప్రస్తావిస్తూ సాధ్యమయినంతత్వరలో, ఎట్టి పరిస్థితులలోనైనా ఫిబ్రవరిలోగా, ఈ మార్పు తేవాలన్న విద్యా సంఘం అభిప్రాయంతో ఏకీభవించారు. అయితే ఇంతటి తరాన ఈ కాలపరిమితి విధించలేదని, దేశమంతటా విశ్వవిద్యాలయాల అధ్యాపకులలో సంప్రదించి మీదట విద్యా సంఘం చేసిన సిఫార్సులలో ఈ కాలపరిమితి నిర్ణయించడం జరిగిందనీ ఆయన అన్నారు.

ఈ సమస్యకై కొద్ది రోజులుగా వచ్చిన వివాదం తనకు విచారం కలిగించిందనీ, ముఖ్యంగా కొన్ని వర్గాలు తన వైఖరి పట్ల ఆక్షేపణ పడటాన్ని తాను భావిస్తున్నానని ఆయన చెప్పారు.

అవసరమైన సౌకర్యాన్ని తర్జుమాచేసేంత వరకు, ఈ మార్పు విషయంలో వేచి ఉండాలన్న వాదాన్ని గురించి ఆయన ప్రస్తావిస్తూ, ఇది గుడ్డు ముందా ? పిల్లముందా? అని పిల్లలో దిగి ఈతనేర్చుకోవాలా ? ఈత నేర్చుకొని పిల్లలోకి దిగాలా ? అన్న వాదాన్ని పోలి వున్నదన్నారు.

ఉత్పత్తి, వినియోగం ప్రక్కప్రక్కనే జరగాలని ఆయన అంటూ, అవసరం లేక ఉత్పత్తి జరగక పోవడమనే సమస్యలయందు చిక్కుకునే ప్రమాదంపట్ల విద్యా సంఘం హెచ్చరిక చేసిందని అన్నారు.

ప్రాంతీయ భాషలలో ఎంత సౌకర్యతాన్ని రూపొందించినా, ప్రపంచంలో పెరుగుతున్న విజ్ఞానాన్ని విద్యార్థులు అవగాహన చేసుకొనడానికి సరిపోదని, విశ్వవిద్యాలయాలకు నిర్ణయించబడిన, లేక సిఫార్సు చేయబడిన పుస్తకాలు ప్రాంతీయ భాషలలోను, ఇంగ్లీషు, హిందీలోనూ, అవసరమైన చోట్ల ఇతర గ్రంథాలయ భాషలలోను కూడా ఉండాలని ఆయన సూచించారు.

విద్యార్థులు ఇంగ్లీషు, ఇతర గ్రంథాలయ భాషలలో తగిన పరిజ్ఞానం కలిగి ఉండడంలో, ఈ గ్రంథాలను అనుబంధంగా చదివి ప్రమాణాలు పరిరక్షించడంలో తోడ్పడుతుందని ఆయన అన్నారు.

ప్రాంతీయ భాషలను బోధనా భాషలుగా చేయడం వల్ల ప్రజలలో సృజనాత్మక శక్తి గుర్తింపబడి, మేధావులకు, ఇతర ప్రజలకు మధ్య అంతరం తగ్గించడంలో ఏ విధంగా తోడ్పడుతుందో శ్రీ సేన్ వివరించారు. టాగోర్, గాంధి, రాజాజీ వంటి నాయకులు, రాధాకృష్ణన్ సంఘం, భవదమైత్రి సంఘం వంటివి కూడా దీనిని బలపరచినవని, తనకు ముందు ఈ పదవిని నిర్వహించిన వారిలో ఒకరైన డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి ఇదివ్రభుత్వ విధానంగా పార్లమెంటులో ప్రకటించి ఉన్నారని ఆయన అన్నారు.

ప్రాంతీయ భాషలకు మార్పు చేయడంలో తన అభిప్రాయాలను గురించి విద్యా మంత్రి వివరించారు. ఒక విశ్వవిద్యాలయానికి, మరొక విశ్వవిద్యాలయానికి, ఒకే విశ్వవిద్యాలయంలో ఒక సంస్థకు మరొక సంస్థకు కూడా ఈ విషయంలో తేడాలు కలవని, కాని ప్రతి దశలోను ప్రమాణాలను పెంపొందించడానికి తోడ్పడేటట్టు చూడడమే పిటిలక్ష్యమని ఆయన అన్నారు.

కేంద్ర విశ్వవిద్యాలయాలు లేక మెట్రోపాలిటన్ నగరాలలోని విశ్వవిద్యాలయాల విషయంలో ప్రత్యేక పరిశీలన అవసరమని, యోగ్యతలు, ప్రాధాన్యతల ప్రాతిపదికపై తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవలసి ఉన్నదని ఆయన చెప్పారు.

రాజ్యాంగం 30వ అధికరణంలో సూచించిన విధాన అల్ప సంఖ్యాక వర్గాల శ్రేయస్సు పరిరక్షణను తాను చర్యలు తీసుకోవలసి ఉన్నదనీ, ఈ వెసులు బాట్లపైనే మొత్తం పథకం విజయం ఆధారపడి ఉందని ఆయన తెలిపారు.

ప్రతి విశ్వవిద్యాలయానికీ, లేక కొన్ని విశ్వవిద్యాలయాలకు కలిసి ఆయన సాధ్యమైనంతత్వరలో కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయాల విశాల సంఘం, విశ్వవిద్యాలయాల గ్రాంట్సు కమీషన్ రూపొందించాలన్న విశ్వవిద్యాలయాల విశాల సంఘం సిఫార్సులను ప్రభుత్వం ఆమోదించిందని ఆయన వివరించారు.

ఈ మార్పును సత్వరంగా తీసుకొని రావలసిన అవసరాలను గురించి, ప్రాంతీయ భాషలలో పాటు, ఇంగ్లీషు అధ్యయనాన్ని కూడా పటిష్ఠం చేయవలసిన అవసరాలను గురించి కూడా డాక్టర్ సేన్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమం అమలులో ఉన్న జాగ్రత్త తీసుకోవలసిన అవసరాలను గురించి, విద్యా మంత్రి ప్రస్తావిస్తూ, అదే సమయంలో జాగ్రత్త అంటే అర్థం వాయిదా చేయడం కాని, చర్య తీసుకోవడ పోవడం కాని కారాదన్న విద్యా సంఘం హెచ్చరికను గుర్తు చేశారు. కృత నిశ్చయంతో, బాగుగా రుజువు నిశ్చయమైన చర్యలో కూడిన విధానాన్ని అమలు జరిపిస్తున్నాడే కాని అర్థంతరం కాలమని ఆయిన అన్నారు.

బోధనా భాషగా ప్రాంతీయ భాషలను ప్రవేశపెట్టే సమయంలో ఇంగ్లీషు అధ్యయనాన్ని తగ్గించడం లేక తొలగించే దోరణి పట్ల ఆయన వివరం వ్యక్తం చేస్తూ, ఇది సమస్యను 18వ శతాబ్దానికి తీసుకొని వెళ్లగలదన్నారు.

"అంగ్రేజీ హటావో" (ఇంగ్లీషును త్రోసి పుచ్చండి) అన్న నినాదం అభివృద్ధి నిరోధకరాగా ఆయన పేర్కొంటూ, ఈ విషయంలో జాతీయ సమైక్యతా సంఘం చేసిన సిఫార్సులను పునరుద్ఘాటించారు. ప్రాంతీయ భాషలన్నీ బోధనా భాషలుగా అమలు జరిపినప్పటికీ ఇంగ్లీషును నిర్బంధాంశంగా బోధించాలని జాతీయ సమైక్యతా మండలి స్పష్టంగా సిఫార్సు చేసిందని ఆయన చెప్పారు.

అన్ని సందర్భాలలోను ఇంగ్లీషు అనుసంధాన భాషగా, క్రమేణా హిందీ ఈ స్థానాన్ని ఆక్రమించ గలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్త పరచారు. విద్యార్థులు విశ్వ విద్యాలయ దశలో ఇంగ్లీషుతో పాటు హిందీలో కూడా మంచి పరిజ్ఞానాన్ని కలిగి ఉండాలని ఇది ప్రభుత్వంచే ఆమోదింపబడిన విధానమని శ్రీ సేన్ చెప్పారు.

అన్ని భారతీయ భాషలలోను అవసరమైన సౌకర్యతాన్ని సృజింపడానికై ఒక కార్యక్రమాన్ని రూపొందించాలని ఆయన పేర్కొంటూ, ఈ విషయంలో "రాష్ట్రాల అభిప్రాయాన్ని కొనుక్కొనేందుకుగాను" అనువాద కార్యక్రమాలకు 18 కోట్ల రూపాయలు వ్యయమవుతుందని కేంద్రం తెలిపిందన్న విషయాన్ని ఖండించారు.

ఈ సందర్భంలో ఇంగ్లీషు, హిందీలను బోధనా భాషలుగా అమలు జరిపాలని, వీటిలోకి ప్రవేశం కల్పించడంలో ఇతర భాషా ప్రాంతాల విద్యార్థులు దెబ్బతినకుండా జాగ్రత్త తీసుకోవాలని ఆయన అన్నారు.

ప్రాంతీయ భాషలను బోధనా భాషలుగా చేసిన తర్వాత అధ్యాపకులు, విద్యార్థులను ఒక చోట నుంచి మరొక చోటుకి మార్చడంలో కల ఇబ్బందులను గురించి ఆయన ప్రస్తావిస్తూ పైనా పేర్కొన్న ప్రత్యేక సంస్థల ద్వారా దీనిని పరిరక్షించడం జరుగుతుందన్నారు.

ప్రాంతీయ భాషలను బోధనా భాషలుగా అమలు జరిపే సంస్థలలో కూడా విద్యార్థులు, ఉపాధ్యాయుల మార్పిడి పాలసీ చర్యల ద్వారా సాధ్యమని ఆయన సూచించారు.

మొదటిది ప్రతిపాధ్యాయుడు తన మాతృ భాషలోనూ ఇంగ్లీషు లేక హిందీలో బోధించే సామర్థ్యం కలిగి ఉండాలి. రెండవది ప్రతి విద్యార్థి తన మాతృ భాష లేక ప్రాంతీయ భాషను బోధనా భాషగా ఉపయోగిస్తూ, ఇంగ్లీషు, హిందీలలో పుస్తకాల చదవగలగడం, ఉపన్యాసాలు అర్థం చేసుకోగలగాలి. మూడవది ఉపాధ్యాయులు, విద్యార్థుల మార్పిడిని ప్రోత్సహించడానికి కేంద్ర స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలి. వాస్తవానికి మార్పులే కాక, ఇతర ప్రాంతీయ భాషలను విద్యార్థులు నేర్చుకొనడానికి వీలుగా ఆధునిక బోధన పద్ధతులను వినియోగిస్తూ సృజనాత్మక కోర్సులు నిర్వహించాలి.

దేశ సమైక్యతకు పాటుపడుతున్న భిన్న ప్రాంతాలు భాషా ప్రతిపాదికన ఆయా రాష్ట్రాలు ఏర్పడ్డాయి. ఈ ప్రతిపాదికనే రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ జరిగి ఉండకపోతే ఇవి అంగీకరించి ఉండేవారేమో కాదని, ఆ పరిస్థితులలో తాను ఏకీభవించడం లేదని అన్నారు.

జాతీయ సమైక్యత రెండు విధాలని, ఒకటి, ఒకే భాష ప్రాంతంలో మాట్లాడుతూ సామాన్య ప్రజలు సర్వ విధాలా, రెండవది వివిధ భాషా ప్రాంతాలలో సమాన సర్వ సమైక్యత అని ఆయన అన్నారు. ప్రాంతీయ భాషలను బోధనా భాషలుగా చేయడం వల్ల మొదటి సమైక్యత సాధింపబడగలదని, రెండవ దాంతో ఉపకరం కాగలదని, రెండవ పద్ధతిలో సంస్థాగత సంగ్రహణ ద్వారాను, తద్వారా ఇంగ్లీషు ద్వారాను సమైక్యత సాధనకు సంప్రదాయం ఏనాటో జరుగుతూ ఉన్నదని ఆయన అన్నారు. ఇంగ్లీషు, హిందీలను అనుసంధాన భాషలుగా కొనసాగించి, ఈ సమైక్యత తెలుపబడుతుందా నూడ గలదని, హిందీ భాషేతర ప్రాంతాల ప్రజల సహకారంతో ఒకనాటికి హిందీ ప్రాంతీయమైన కాగలదని తాను విశ్వసిస్తున్నానని ఆయన అన్నారు.

భారతదేశంతో సిక్కిం దృఢతర సంబంధాలు

పాల్డెన్ తొండప్ నంగ్యాల్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11 :

భారత్‌తో సిక్కిం సంబంధాలు చాలా దృఢమైనవని, కాలం గడిచేకొద్దీ ఈ సంబంధాలు మరింత దృఢతరం కాగలవని; సిక్కిం మహారాజా పాల్డెన్ తొండప్ నంగ్యాల్ నేడిక్కడ అన్నారు.

భారత్ 15 రోజులపాటు అధికారం పూర్తి బాధ్యతలిచ్చిన అనంతరం గాంగ్‌టాక్ తిరిగి వెళుతూ, పాలం విమానాశ్రయంలో పత్రికా విలేకరులతో ఆయన పై విధంగా చెప్పారు.

ఆయన భార్య, సిక్కిం మహారాణి హోదాలో కొన్ని రోజులపాటు ఇక్కడే వుంటారు. రాజధానిలో ఒక ప్రైవేటు హోటల్లో ఆమె బస చేస్తున్నారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, నీతి పరుల మంత్రి డి.కె. ఎస్. రాజు, విదేశ వ్యవహారాల శాఖ ఉపమంత్రి శ్రీ రామేశ్వర్ దయాల్ సింగ్ సూచారశాఖ ఉపమంత్రి శ్రీమతి నందినీ సతపథి, మంత్రివర్గ కార్యదర్శి శ్రీ ఎస్. జోషి, రక్షణశాఖ కార్యదర్శి శ్రీ వి. శంకర్, విదేశవ్యవహారాలశాఖ కార్యదర్శి శ్రీ టి. ఎన్. కౌల్, పెక్కుమంది అధికారులు, అధికారప్రముఖులు సిక్కిం మహారాజుకు విందు సాయంలో వీడ్కోలు చెప్పారు.

రాష్ట్రపతి తరపున ఆయన సైనిక కార్యదర్శి బహుకరించారు.

పెకింగ్ పైజిపాసకుట్ర: చైనా ఆరోపణ

ఇసాకుసాటో తైవాన్ పర్యటనపై విమర్శ

పెంకాంగ్, సెప్టెంబరు 10 :

జపాన్ ప్రధాని ఇసాకుసాటో తైవాన్ పర్యటన చైనాకు వ్యతిరేకంగా జరిగే పెద్ద కుట్రలో అంతర్భాగమని చైనా నేడు ఆరోపించింది.

అమెరికా సామ్రాజ్యవాదుల ఆదేశంపై ఈ పర్యటన జరిగినట్టు పెకింగ్ అధికార వార్తాసంస్థ తెలియ జేసింది.

కొమింటాంగ్ చైనా నాయకుడు చాంగ్ కై షేక్. అయిన ప్రభుత్వంలో రాజకీయంగా, ఆర్థికంగా, సైనికంగా కుమ్మక్కు అవడమే సాటో తైవాన్ పర్యటన లక్ష్యమని సనై వార్తా సంస్థ పేర్కొన్నది.

అమెరికా సామ్రాజ్యవాదులు, రుష్యన్ సిద్ధాంత విరోధులు చైనా వ్యతిరేక చర్యలకు తోడ్పడే విధంగా ఈశాన్య ఆసియా సైనిక కూటం ఏర్పాటుకు కూడా ఈ పర్యటన తోడ్పడ గలదని ఆ సంస్థ తెలిపింది.

ఇసాకుసాటో, చాంగ్‌కై షేక్‌లు తమ చర్యల సందర్భంలో చైనీస్ ప్రజలకు వ్యతిరేకంగా కుట్రలు పన్నినట్టు కూడా తెలిపింది. అదే సమయంలో ఒసాకా రాజధానిలో చైనీయులను హింసించేందుకు సాయుధ పోలీసులను, మూకలను దుస్తులలో ఉన్నవారిని సంపడం ద్వారా సాటో ప్రభుత్వం చైనా వ్యతిరేక సంఘటన జరపడాన్ని కూడా ఉదహరించింది. అయితే సాటో ప్రభుత్వం చైనా వ్యతిరేక చర్యలను కృత నిశ్చయంతో ఎదుర్కొనడానికి చైనీస్ ప్రజలు కృత నిశ్చయులై ఉన్నారని పేర్కొన్నది.

తైవాన్‌లోను, ఆగ్నేయాసియాలోను సాటో చర్యలు జపాన్ గుత్త పెట్టుబడులను విస్తరించడానికి తీసుకున్న ప్రధాన చర్యలుగా కూడా అభివర్ణించింది. అమెరికా సామ్రాజ్యవాదుల ప్రోద్బలంతో జపాన్‌లో పైవైకపాలన పునరుద్ధరింపబడిందని పేర్కొన్నది.

జపాన్ జాతి గొప్పదని, ఈ చర్యను జపాన్ ప్రజలు ఎన్నటికీ సహించరాదని సనై చైనా వార్తా సంస్థ తెలిపింది. జపాన్ ప్రజలు చైనాతో మైత్రిని కోరుతున్నారని, రెండు చైనాలను సృష్టించాలన్న అమెరికా, జపాన్ వాదాలను కూడా వీరు వ్యతిరేకిస్తున్నారని తెలిపింది. తైవాన్ చైనాలో అంతర్భాగమేనని, ఈ రెండింటినీ వేరు చేయాలని ప్రయత్నించే వారు విఫలంకాక తప్పదని కూడా తెలిపింది.

పెకింగ్ నుంచి ముగ్గురు జపాన్ పత్రికా విలేకరులను చైనా బహిష్కరించడానికి ఇసాకుసాటో తైవాన్ పర్యటన కారణమై ఉండవచ్చునని జపాన్ పరిశీలకులు భావిస్తున్నారు.

సాటో తైవాన్ పర్యటనకు నిరసనగా ఈ చర్య జరిగినట్టు చైనా— జపాన్ వాణిజ్య వ్యవహారాల అనుసంధాన మండలి అధ్యక్షుడు కజీవా ఒకాజకి చెప్పారు. అది ప్రధాన చర్యగా మాత్రమే తాను భావిస్తున్నానని, ఇంకా చర్యలు తీసుకోవడవచ్చునని ఆయన అన్నారు.

సాటో తైవాన్ పర్యటనకు ప్రతీకారంగా, ఈ చర్య తీసుకున్నట్టు స్పష్టమవుతున్నదని జపాన్ జాతీయ వార్తా సంస్థ తెలిపింది. భవిష్యత్పరిణామాలవల్ల ఉభయ దేశాల మధ్య వ్యక్తిగత, వాణిజ్య సంబంధాలు దెబ్బతినగలవని కూడా తెలిపింది.

ప్రభుత్వ విద్యావిధానం: ప్రధానమంత్రి సూచన

(1 వ పేజీ తరువాయి)

దేశమంతటా ఆలోచించి చర్చజరుగుతున్న సమయంలో విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షుల సమావేశానికి ఎంతో ప్రాముఖ్యం గలదని ఆమె అన్నారు. అలాంటి చర్చ హర్షణీయము, హర్షణీయమూ అని భావించే వారిలో తాను ఒకరినని ఆమె చెప్పారు. మనదేశంలో ఇలాంటి సమస్యలు చాలా ప్రమాదకరమైనవని, ప్రమత్తంగా సాగుతున్న చర్చపోతుందన్నారు.

విద్యార్థులు విశ్వ విద్యాలయ దశలో ఇంగ్లీషుతో పాటు హిందీలో కూడా మంచి పరిజ్ఞానాన్ని కలిగి ఉండాలని ఇది ప్రభుత్వంచే ఆమోదింపబడిన విధానమని శ్రీ సేన్ చెప్పారు.

అన్ని భారతీయ భాషలలోను అవసరమైన సౌకర్యతాన్ని సృజింపడానికై ఒక కార్యక్రమాన్ని రూపొందించాలని ఆయన పేర్కొంటూ, ఈ విషయంలో "రాష్ట్రాల అభిప్రాయాన్ని కొనుక్కొనేందుకుగాను" అనువాద కార్యక్రమాలకు 18 కోట్ల రూపాయలు వ్యయమవుతుందని కేంద్రం తెలిపిందన్న విషయాన్ని ఖండించారు.

ఈ విధానం మంజూరు కావడానికి చాలా కాలానికి ముందే ప్రాంతీయ భాషల అమలుకు రాష్ట్రాలు నిర్ణయం తీసుకున్నవని చెప్పారు.

ప్రాంతీయ భాషా పరిజ్ఞానం అభివృద్ధి చెందినదనీ, జాతీయ సమైక్యతను పెంపొందించే ఉన్నత అధ్యయన సంస్థలు నెలకొల్పేందుకు తీవ్ర కృషి జరగాలని ఆయన కోరారు.

ఈ సంస్థలు ఇంగ్లీషు, హిందీలను బోధనా భాషలుగా అమలు జరపాలని, వీటిలోకి ప్రవేశం కల్పించడంలో ఇతర భాషా ప్రాంతాల విద్యార్థులు దెబ్బతినకుండా జాగ్రత్త తీసుకోవాలని ఆయన అన్నారు.

ప్రాంతీయ భాషలను బోధనా భాషలుగా చేసిన తర్వాత అధ్యాపకులు, విద్యార్థులను ఒక చోట నుంచి మరొక చోటుకి మార్చడంలో కల ఇబ్బందులను గురించి ఆయన ప్రస్తావిస్తూ పైనా పేర్కొన్న ప్రత్యేక సంస్థల ద్వారా దీనిని పరిరక్షించడం జరుగుతుందన్నారు.

ప్రాంతీయ భాషలను బోధనా భాషలుగా అమలు జరిపే సంస్థలలో కూడా విద్యార్థులు, ఉపాధ్యాయుల మార్పిడి పాలసీ చర్యల ద్వారా సాధ్యమని ఆయన సూచించారు.

మొదటిది ప్రతిపాధ్యాయుడు తన మాతృ భాషలోనూ ఇంగ్లీషు లేక హిందీలో బోధించే సామర్థ్యం కలిగి ఉండాలి. రెండవది ప్రతి విద్యార్థి తన మాతృ భాష లేక ప్రాంతీయ భాషను బోధనా భాషగా ఉపయోగిస్తూ, ఇంగ్లీషు, హిందీలలో పుస్తకాల చదవగలగడం, ఉపన్యాసాలు అర్థం చేసుకోగలగాలి. మూడవది ఉపాధ్యాయులు, విద్యార్థుల మార్పిడిని ప్రోత్సహించడానికి కేంద్ర స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలి. వాస్తవానికి మార్పులే కాక, ఇతర ప్రాంతీయ భాషలను విద్యార్థులు నేర్చుకొనడానికి వీలుగా ఆధునిక బోధన పద్ధతులను వినియోగిస్తూ సృజనాత్మక కోర్సులు నిర్వహించాలి.

దేశ సమైక్యతకు పాటుపడుతున్న భిన్న ప్రాంతాలు భాషా ప్రతిపాదికన ఆయా రాష్ట్రాలు ఏర్పడ్డాయి. ఈ ప్రతిపాదికనే రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ జరిగి ఉండకపోతే ఇవి అంగీకరించి ఉండేవారేమో కాదని, ఆ పరిస్థితులలో తాను ఏకీభవించడం లేదని అన్నారు.

జాతీయ సమైక్యత రెండు విధాలని, ఒకటి, ఒకే భాష ప్రాంతంలో మాట్లాడుతూ సామాన్య ప్రజలు సర్వ విధాలా, రెండవది వివిధ భాషా ప్రాంతాలలో సమాన సర్వ సమైక్యత అని ఆయన అన్నారు. ప్రాంతీయ భాషలను బోధనా భాషలుగా చేయడం వల్ల మొదటి సమైక్యత సాధింపబడగలదని, రెండవ దాంతో ఉపకరం కాగలదని, రెండవ పద్ధతిలో సంస్థాగత సంగ్రహణ ద్వారాను, తద్వారా ఇంగ్లీషు ద్వారాను సమైక్యత సాధనకు సంప్రదాయం ఏనాటో జరుగుతూ ఉన్నదని ఆయన అన్నారు. ఇంగ్లీషు, హిందీలను అనుసంధాన భాషలుగా కొనసాగించి, ఈ సమైక్యత తెలుపబడుతుందా నూడ గలదని, హిందీ భాషేతర ప్రాంతాల ప్రజల సహకారంతో ఒకనాటికి హిందీ ప్రాంతీయమైన కాగలదని తాను విశ్వసిస్తున్నానని ఆయన అన్నారు.

లాల్ బహదూర్ స్మారక చిహ్నాలు

రూ. టి నిధి సేకరణకు నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11 : స్వర్గీయ లాల్‌బహదూర్‌శాస్త్రిపై తగిన స్మారక చిహ్నాలను ఏర్పాటు చేయడం కోసం విరివిగా విరాళాలను యివ్వవలసిందిగా శాస్త్రి స్మారక సమితి ధర్మకర్తల సంఘం దేశ ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

రాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుస్సేన్ అధ్యక్షుడుగా, ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి ఉపాధ్యక్షురాలిగా, పార్లమెంట్‌సభ్యులు శ్రీ టి. ఎన్. సింగ్ కార్యదర్శిగా ధర్మకర్తల సంఘాన్ని యిటీవలనే పునర్నిర్మించారు. శాస్త్రి స్మారకనిధికి కోటి రూపాయిలను సేకరించాలని సంఘం నిర్ణయించింది.

"శాంతి చర్చల పట్ల హనోయ్ వైఖరి ఆశాజనకం కాదు"

డీన్ రస్క్, వాన్‌థియుల ప్రకటన

న్యూయార్క్, సెప్టెంబర్ 10 :

ఉత్తర వియత్నాంపై స్వల్ప కాలంపాటు బాంబుల దాడిని విరమించినంతో శాంతి చర్చలకు హనోయ్ సిద్ధపడుతుందని తాము భావించడంలేదని అమెరికా విదేశాంగమంత్రి డీన్ రస్క్, దక్షిణ వియత్నాం అధ్యక్షుడుగా ఎన్నికైన గుయన్ వాన్ థియులు నేడు పేర్కొన్నారు.

కొత్తగా ఎన్నికైన దక్షిణ వియత్నాం నాయకులు ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, హనోయ్‌కోరిన పక్షంలో, ఉత్తర వియత్నాంపై విమానదాడిని వారం రోజులపాటు నిలిపివేయడం సబబేనని అమెరికా ప్రభుత్వాన్ని కోరడానికి తన సంసిద్ధతను వ్యక్తం చేశారు.

అనంతరం అమెరికా విదేశాంగ మంత్రి రస్క్ టెలివిజన్‌లో మాట్లాడుతూ ఈ కాల్పుల విరమణను అర్థవంతంగా హనోయ్ భావిస్తుందనుకోవడం లేదన్నారు.

అమెరికా విమానదాడి విరమణను పొడిగించినప్పటికీ, దీనికి బదులుగా తదుపరుణమైన చర్య తీసుకోవగలదని హనోయ్ ఎప్పుడూ చెప్పలేదని, ఏమైనా దక్షిణ వియత్నాం కొత్త ప్రభుత్వం హనోయ్‌తో సంప్రతించగలదని తాను ఆశిస్తున్నానని రస్క్ అన్నారు.

ఉత్తరవియత్నాం ప్రధాని ఫామ్‌వాన్‌డాంగ్ ప్రకటన

వాషింగ్టన్, సెప్టెంబర్ 10: ఉత్తర వియత్నాం ప్రధాని ఫామ్‌వాన్ డాంగ్ ఒక అమెరికన్ పత్రికావిలేఖరి డేవిడ్ స్టోవాన్‌బ్రస్ ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ శాంతి చర్చలు ప్రారంభం కావడానికి ముందు నిర్విబంధంగా ఉత్తర వియత్నాంపై బాంబుల ప్రదర్శనాన్ని అమెరికా విరమించాలనిఅన్నారు.

హనోయ్‌పై బాంబుల దాడి విరమణకు బదులుగా, దక్షిణ వియత్నాంలోకి ఉత్తరవియత్నామీల అక్రమ ప్రవేశం నిలిపివేయడం వంటి చర్యలు అమలు జరగాలని అమెరికా అట్టుబడుతున్నది.

అయితే యుటువంటి "పరస్పరాలు బేరాలు కుదరవని" వాన్‌డాంగ్ చెప్పారు.

సమితి మధ్యవర్తిత్వానికి హనోయ్ నిరాకరణ

హాంగ్‌కాంగ్, సెప్టెంబర్ 10 : వియత్నాం సంఘర్షణలో ఐక్యరాజ్య సమితి మధ్యవర్తిత్వానికి ఉత్తర వియత్నాం నేడు పునః నిరాకరించింది.

వియత్నాం విషయంలో జోక్యం చేసుకొనే హక్కు ఐక్యరాజ్యసమితికి ఎంత మాత్రంలేదనీ వియత్నాం ప్రజలు పలుమార్లు స్పష్టం చేశారని హనోయ్ అధికారవార్తా ప్రతినాన్‌డాన్ పేర్కొన్నది. ఆగ్నేయాసియాలో శాంతి పాదుకు ప్రపంచ సంస్థ చేసే ఎటువంటి కృషి అయినాగా తమకు పూర్తిదాయకమని సమితిలో అమెరికా శాశ్వత ప్రతినిధి శ్రీ ఆర్థర్‌గోల్డ్‌బర్గ్, విదేశాంగ మంత్రి డీన్‌రస్క్ ఇటీవల ఇచ్చిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ ఆ పత్రిక పై విధంగా తెలిపింది.

ఉత్తర వియత్నాం, వియట్‌కాంగ్ ప్రతినిధులు అమెరికా బమ్బుకొడడం ఒక్కటే విరమణలో యుద్ధవిరమణకు హామీ ఇవ్వడంలో యుద్ధవిరమణకు ఆ పత్రిక పుకుర్చాలించింది.

హంఫ్రీ ప్రకటన

డెన్వర్, సెప్టెంబర్ 10: "మేము శాంతి అన్వేషణకు సిద్ధంగా వున్నాము. అయితే వియత్నాం నుంచి ఉపసంహరించుకొనడానికి, వెనుకంజ వేయడానికి మేము సిద్ధంగాలేము" అని అమెరికా ఉపాధ్యక్షుడు హ్యూబర్ట్‌హంఫ్రీ నిన్నరాత్రి ఇక్కడ పేర్కొన్నారు. ఆయన డెమొక్రాటిక్‌పార్టీ కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ "వియత్నాం యుద్ధానికి పంపే పక్షంలో మన పిల్లలను విద్యార్థులను చేయడం ఎందుకు?" అని ఒక రుపాన ప్రశ్నించింది.

హంఫ్రీ దీనికి సమాధానమిస్తూ "మనం ఉత్తమ మైనదని భావించే దానిని చేయాలి. వియత్నాంలో శ్రేణిపట్టాన్ని గురించి అమెరికా అధ్యక్షుడు, ఉపాధ్యక్షులకంటే ఎక్కువ వివరాలు తెలుసుకోవలసిందిగా పరిస్థితులు మనకు తీరు వ్యతిరేకిస్తున్నారని తెలిపింది. స్టోవాన్ చైనాతో అంతర్భాగమేనని, ఈ రెండింటినీ వేరు చేయాలని ప్రయత్నించే వారు విఫలంకాక తప్పదని కూడా తెలిపింది.

మెకాంగ్ నుంచి ముగ్గురు జపాన్ పత్రికా విలేకరులను చైనా బహిష్కరించడానికి ఇసాకుసాటో తైవాన్ పర్యటన కారణమై ఉండవచ్చునని జపాన్ పరిశీలకులు భావిస్తున్నారు.

సాటో తైవాన్ పర్యటనకు నిరసనగా ఈ చర్య జరిగినట్టు చైనా— జపాన్ వాణిజ్య వ్యవహారాల అనుసంధాన మండలి అధ్యక్షుడు కజీవా ఒకాజకి చెప్పారు. అది ప్రధాన చర్యగా మాత్రమే తాను భావిస్తున్నానని, ఇంకా చర్యలు తీసుకోవడవచ్చునని ఆయన అన్నారు.

సాటో తైవాన్ పర్యటనకు ప్రతీకారంగా, ఈ చర్య తీసుకున్నట్టు స్పష్టమవుతున్నదని జపాన్ జాతీయ వార్తా సంస్థ

జిబ్రాల్టర్‌లో రిఫరెండం

బ్రిటన్‌కు అనుకూలంగా వోటింగ్

జిబ్రాల్టర్, సెప్టెంబరు 10 : బ్రిటన్‌తో తమ సంబంధాలను పరిరక్షించుకోవాలన్నదానికి అనుకూలంగా జిబ్రాల్టర్ ప్రజలు నేడు అత్యధిక మెజారిటితో వోటు చేశారు. వారు బ్రిటిష్ స్వాధీనంగానే ఉండి నిశ్చయించుకొని, దీనిని పొందాలన్న స్పానిష్ ప్రయత్నాన్ని విఫలం చేశారు. 12138 — 44 కోట్ల తేడాతో నేటి రిఫరెండం ఫలితం ప్రకటింపబడగానే ఇక్కడ నగర కూడలిలో చేరిన వేలాది మంది హర్షధ్వానాలు చేశారు.

SUDARSAN TRADING COMPANY LTD.
Regd. Office CALICUT-2
STC

సుదర్శన్ ట్రేడింగ్ కంపెనీ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు : కాలికట్-2,

నెం. 23/464 ఏలూరు రోడ్, బకింగ్‌హాంపేట పోస్టు,

విజయవాడ - 2.

—:o:—

కొత్తగా ప్రారంభించిన

రు. 25,000

చీటి మొదటి వేలము పాట

తేదీ 14-9-67 మధ్యాహ్నము 3 గంటలకు జరుపబడును

గ్రూపు	చందా	వేలు	సభ్యులు	అమ్మకం	వేలం తేది
R	రు. 500/-	50	50	రు. 25,000	14-9-67

ఇతర వివరములకు మా ఏజెంట్లను,